ANDHRA JYOTI, Vijayawada Regd. No. 373 ★★★ Telephone : 2343

చందాధరలు

	పోస్టుకూలి లేకుండా	పోస్టుకూలి
	రు. న్రా.	రు. న్రా.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

మేనేజింగ్ మేనేజర్ :
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ANDHRA PRADESH NEWSPAPER STALL
Abid Road, Hyderabad-A.P.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

120244

ప్రాసెస్ బ్లాక్కులు
ఆఫ్‌సెట్ లైన్ బ్లాకులు నూలంలో చేసిఇవ్వగలము
ఆంధ్రజ్యోతి
పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 3 :: సంచిక 206 | విజయవాడ, జనవరి 28, 1963 సోమవారం | 8 పేజీలు :: 13 నయాపైసలు

దేశగౌరవ రక్షణకు భారతప్రజ శపథం

ఆడంబరాలు లేకుండా ఆసేతు హిమాచలం రిపబ్లిక్ దినోత్సవం

ఢిల్లీ పెరేడ్‌లో నెహ్రూ నాయకత్వాన లక్షమంది పౌరులతో అపూర్వమైన వాతు ప్రదర్శనం

గ్రామీణ స్వచ్ఛంద సేవాదళాల పథకానికి ప్రధాని నెహ్రూచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జనవరి 27—

దేశ గౌరవ, సమగ్రత, స్వేచ్ఛా, సార్వభౌమాధికారాల పరిరక్షణకు ప్రతిజ్ఞా స్వీకారంతో ఆ సేతు హిమాచలం నిన్న భారత ప్రజాకోటి పదునాలుగవ రిపబ్లిక్ దినోత్సవాన్ని జరుపుకున్నది.

భారత రాజధాని నగరంలో ఏర్పాటైన సాయుధబలాల పెరేడ్‌లో ప్రెసిడెంట్ రాధాకృష్ణన్ సైనిక వందనం స్వీకరించారు.

పిమ్మట వెంటనే జరిగిన అద్వితీయమైన "మార్చ్‌పాస్ట్"లో అన్ని జీవిత రంగాలకు చెందిన దాదాపు లక్షమంది ఢిల్లీ పౌరులు పాల్గొన్నారు.

పౌరుల ఊరేగింపులో ప్రధాని నెహ్రూ నాయకత్వాన పార్లమెంట్ సభ్యుల దళం పాల్గొనడం ముఖ్య విశేషం. అభ్యుదయ పథాన సమైక్యంగా పురోగమించడానికి దేశం కృతనిశ్చయమైనదనడానికి పౌరుల పెరేడ్ చిహ్నం.

రిపబ్లిక్ దినోత్సవంనాడు ప్రధాని నెహ్రూ అఖిల భారత గ్రామీణ స్వచ్ఛంద సేవాదళాల పథకానికి ప్రారంభోత్సవం జరపడం గమనార్హం.

దేశంలో గల వివిధ రాష్ట్రాల రాజధాని నగరాలలోను, ఇతర ప్రధాన కేంద్రాలలోను ఈ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో దేశ గౌరవాన్ని, సమైక్యాన్ని, స్వాతంత్ర్యాన్ని సర్వసత్తాక ప్రతిపత్తిని పరిరక్షించుకొనాలని ప్రజలందరూ ప్రతిజ్ఞ బూనారు.

ఈ ఉత్సవాలను ఇంతకు పూర్వంవలె గాక నేడు సంభవించిన చైనా దురాక్రమణ దుష్ఫల్యా ఏర్పడిన ఆత్యయిక పరిస్థితివల్ల మామూలుగా వుండే ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయలేదు.

పతాక వందనోత్సవంలో పాల్గొన్న లక్షమంది ప్రజలు అభ్యుదయ మార్గంలో దేశమంతా సమైక్యంతో పురోగమించగలదనే దృఢనిశ్చయాన్ని చాటి చెప్పినట్టుగా ద్యోతకమైంది.

మన దేశంలో అధికార పర్యటన జరపడానికి వచ్చిన కంబోడియా రాకుమారుడు నరోదమ్ సిహనౌక్ కూడా ఈ రిపబ్లిక్ దినోత్సవాలలో ప్రభుత్వ అతిథిగా పాల్గొన్నారు.

అఖిల భారత గ్రామీణ స్వచ్ఛంద సేవా దళపథకానికి ప్రధాని నెహ్రూ విన్న ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో రేడియోద్వారా సందేశమిస్తూ, ఈ స్వచ్ఛంద సేవాదళాల ప్రారంభం మూడు రకాలయిన కార్యక్రమాలను నిర్వహించ వలసివున్నదని చెప్పారు

ఉత్పత్తులను పెంపొందించడము. విద్యా వ్యాప్తికై కృషిచేయడము, దేశరక్షణ స్థైర్యమును పటిష్ఠం చేయడము ఈ మూడు కార్యక్రమాలని ఆయన వివరించారు.

దేశంలోగల 550 వేల గ్రామాలలోను వున్న దేహదార్ఢ్యంకల ప్రతిపౌరుడు తన గ్రామాన్ని, దేశాన్ని అభివృద్ధి చేయడానికై ఈ గ్రామీణ స్వచ్ఛంద సేవా దళాలలో పాల్గొనాలని శ్రీ నెహ్రూ విజ్ఞప్తి చేశారు.

నిన్న ఉదయం ఇక్కడ ఏర్పాటు చేయబడిన సైనిక దళాల వందనాన్ని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ స్వీకరించారు. ఈ సైనిక వందనోత్సవాన్ని తిలకించడానికి సుమారు పదిలక్షల మందికి పైగా హాజరైనారు

నాలుగు గంటలపాటు జరిగిన ఈ ఉత్సవాన్ని, కంబోడియా రాకుమారుడు నరోదమ్ సిహనౌక్, ఆయన సతీమణి, విదేశ రాయబార వర్గాలు, ఇతర ప్రముఖులు తిలకించారు.

ఈ సందర్భంలో ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్న వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను, జానపద నృత్యాలను విమాన విన్యాసాలను విక్షించారు శ్రీ రాధాకృష్ణన్ రాష్ట్రపతి హోదాలోను భారత సైన్యానికి సుప్రీం కమాండర్ హోదాలోను మొదటి సారిగా నిన్న వందన స్వీకరంచేశారు.

పతక వందనోత్సవంలో ప్రధాని నెహ్రూ, ఆయన మంత్రివర్గ సహచరులు స్పీకర్ సర్దార్ హుకమ్‌సింగ్ ప్రభృతులు పౌరుల ఊరేగింపుముందు నడవడం, దానిని తిలకించడానికి వచ్చిన అశేష ప్రజానీకానికి అమితానందోత్సాహాలను కలుగజేసింది

పౌర ప్రదర్శనలో జాతీయ క్రమశిక్షణ పథకం క్రింద తగు శిక్షణ పొందిన సుమారు అయిదు వేల మంది బాలురు యూనిఫారం ధరించుతులతో పాల్గొనడం ప్రదర్శనకు శోభ చేకూర్చింది. ఈ బాలురు ప్రదర్శనలో పాల్గొని, త్రివర్ణపతాకను వేబూని జాతీయ గీతాలను పాడుతూ ముందుకు సాగుతున్నప్పుడు ఉత్సవాన్ని తిలకించడానికి వచ్చిన ప్రజలు చిరునగవుతో బాలలను అభినందించారు.

ఈ పౌరప్రదర్శనలో పారిశ్రామిక సంస్థలకు చెందినవారు కళాశాలల విద్యార్థినులు, ప్రభుత్వోద్యోగులు సుమారు రెండు వేల మంది మహిళలు కూడా పాల్గొన్నారు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్ అశ్వారోహణంపై వందన స్వీకారోత్సవ సభ్యులకి రాగానే ప్రధాని నెహ్రూ ఆయనతో కరచాలనం చేసి అభ్యర్థించారు. పతాక వందన స్వీకారోత్సవంలో 31 ఫిరంగులు ప్రేల్చబడినవి.

ఈ ఉత్సవాల సందర్భంలో ప్రధాని నెహ్రూ గ్రామీణ స్వచ్ఛంద సేవా దళ పథకానికి ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో రేడియోలో ప్రసంగిస్తూ దేశ రక్షణ అంటే కేవలం సైనికుల కార్యక్రమమే కాదు. ఉత్పత్తుల ఇనుమడింపజేయడానికై కృషి సల్పడం కూడా ముఖ్యమే అన్నారు. వ్యవసాయ రంగంలో అధికోత్పత్తి సాధనకై మైదానాలు జరిగేషన్, పంట కాలువలు, సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులకంటే అధునాతన పద్ధతులను అనుసరించాలని చెప్పారు. వ్యవసాయోత్పత్తులను ఇనుమడింప జేయడంవల్ల గ్రామీణ ప్రజల జీవన ప్రమాణం పెరగడమే గాక సంపాయతులు ఆర్థిక స్థోమత కూడా పెంపొందగలదన్నారు.

శ్రీ నెహ్రూ విద్యాసమస్యను ప్రస్తావించి గ్రామీణప్రజలకు విద్యాబుద్ధులు గరపడంలో గ్రామీణ స్వచ్ఛంద సేవాదళాలు తీవ్ర కృషి చేయాలని, నేటి ఆత్యయిక పరిస్థితి సైనిక సమైక్య సమస్యాన్ని ప్రజలకు తెలియజేయాలని కోరారు.

ఈ సేవాదళాలు గ్రామంలో శాంతి భద్రతలను కాపాడడానికై తీవ్రకృషి చేయవలసివున్నదని ఆయన హెచ్చరించారు

గ్రామాన్ని అంతటిని ఒకే పెద్ద కుటుంబమని భావించాలని. ప్రతివారు పరస్పరం అన్ని విషయాలలోను సహకరించుకొనాలని ఆయన ఉద్బోధించారు

ఏ దురాక్రమణ దాడునైనా ప్రతిఘటించి దేశ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించ గలమని గ్రామ ప్రజలు శపథం పూనాలని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

కాశ్మీర్‌లో

దేశాభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రజలను సమీకరించాలని, జమ్మూకాశ్మీర్‌లోని 900 పంచాయతులలో గల సుమారు 50 వేలమంది ప్రజలు విన్న జరుపుకున్న భారత రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో ప్రసంగించారు.

రాష్ట్రంలోని గ్రామీణ స్వచ్ఛంద సేవా దళాలను లక్ష 80 వేల వరకు పెంపొందించడం, ఉత్పత్తులను ఇనుమడింపజేయడం, ప్రజల నైతిక శక్తిని పెంపొందించడం, దేశరక్షణ బలాన్ని పటిష్ఠం చేయడం కాశ్మీర్ ప్రజల కార్యక్రమం.

"నేషనల్ కాన్ఫరెన్సు" కార్యకర్తలు నిన్న శ్రీనగర్‌లో పెద్ద ఊరేగింపు జరిపి, చైనా దురాక్రమణలో వున్న ప్రతి అంగుళం భూభాగాన్ని తిరిగి స్వాధీనపరచుకొనడంలో తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించగలమని ప్రతిజ్ఞ బూనారు.

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో సదర్ ఇ-రియాసత్, కరణ్‌సింగ్ జాతీయ రక్షణ నిధికి లక్ష రూపాయల విరాళ మిచ్చారు

గోవాలో

గోవా అంతటా రిపబ్లిక్ దినోత్సవం వైభవోపేతంగా జరిగింది.

పణజీలో జరిగిన రిపబ్లిక్ దినోత్సవ సభలో లిఫ్టినెంట్ గవర్నర్ శ్రీ టి. శివశంకర్ ప్రసంగిస్తూ, గోవా ప్రజలలో సమైక్యం పెంపొందడం అవసరమని, ఇక్కడ తలయెత్తిన భాషా విభేదాలు సమసిపోవడంకై నాయకులు కృషి చేయకపోయిన పక్షంలో, గోవాకు హానికరమని

[మిగతా 8 వ పేజీలో]



ప్రస్తుత క్లిష్టతరుణంలో కూరగాయలు పండించడం ప్రతి దేశభక్తుని కర్తవ్యం

రాష్ట్రప్రభుత్వం కొత్త బడ్జెట్‌కు తుదిరూపం

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నిర్ణయం

వ్యవసాయ విశ్వవిద్యాలయం బిల్లును అసెంబ్లీ ఆమోదించగలదని ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 27—

ఆంధ్ర ప్రదేశ్ మంత్రి వర్గం నేడిక్కడ సమావేశమై 1963-64 బడ్జెట్‌కు తుదిరూపమిచ్చింది.

ఈ బడ్జెట్‌ను ఫిబ్రవరి 20 వ తేదీన శాసనసభలో ప్రవేశపెడతారు, దీనిపై చర్చ మార్చి నెలాఖరువరకు జరుగుతుంది.

ఇదిలా వుండగా గత సమావేశంలో సెలెక్ట్ కమిటికి నివేదించబడిన వ్యవసాయ విశ్వవిద్యాలయం బిల్లును వచ్చే సమావేశంలో ఆమోదించడం జరుగుతుందని అధికార ప్రతినిధి చెప్పారు. ధనం వున్నా లేకపోయినా దీనిని నిలపడం జరగదని ఆయన అన్నారు.

జాతీయాభివృద్ధి మండలితోను, ప్లానింగ్ కమిషన్ సభ్యులతోను మద్య నిషేధాన్ని గురించి జరిగిన చర్చల వివరాలను ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మంత్రి వర్గ సభ్యులకు తెలియజేశారట.

మద్య నిషేధాన్ని మరింత సమర్థవంతంగా అమలు జరిపే విషయాన్ని గురించి ఈ భాధ్యత పోలీసు శాఖకుకూడా అప్పగించాలా లేదా అన్న విషయాన్ని గురించి సమావేశంలో పరిశీలన జరిపారు.

పరిశ్రమలలో వినియోగించే అల్కాహాలు మీద పన్నువేసే విషయాన్ని గురించి కూడా మంత్రివర్గం చర్చించింది. ఈ విషయంలో తగు సూచనలు చేయడానికి ఒక కమిటీని నియమించాలని మంత్రివర్గం నిర్ణయించింది.

భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ నెలకొల్పడం గురించి ఎట్టి చర్చ జరగలేదని తెలుస్తున్నది.

న్యాసాలాండ్ వాణిజ్య మంత్రి శ్రీ జె. డి. సోంది జనవరి 24 వ తేదీన బొంబాయి నుంచి న్యూఢిల్లీ చేరుకొన్నారు.

మెక్‌మాహన్ రేఖ

కొన్ని దక్షిణ ప్రాంతాలను ఇంకా చైనా ఖాళీ చేయలేదట

తేజ్‌పూర్, జనవరి 27— మెక్‌మాహన్ రేఖ దక్షిణ ప్రాంతాలను చైనీయులు ఇంకా ఖాళీ చేయలేదని. జాగ్లా, థోలా, లాంగ్జూలు ఇప్పటికీ వారి ఆధీనంలోనే వున్నవని అధికార వర్గాలు మొన్న తెలియజేశాయి.

కాగా, కామెంగ్ డివిజన్‌లోని మోంపాలు పౌర పరిపాలనాధికారులతో ఉత్సాహంతో సహకరిస్తున్నారని, చైనా దురాక్రమణ రోజులలో పొందిన యాతనలను వారు మరిచిపోతున్నారని అధికారులు ప్రకటించారు.

రాజుమహేంద్రతో సి. బి. గుప్తా భేటీ

లక్నో, జనవరి 27 — ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా నిన్న ఉదయం ఇక్కడ నేపాల్ రాజు మహేంద్రను కలుసుకొన్నారు.

ఉత్తరప్రదేశ్ నేపాల్‌కు సరిహద్దులో వున్న రాష్ట్రమయినందువల్ల ఉభయులకు సంబంధించిన విషయాలను గురించి చర్చించామని శ్రీ గుప్తా విలేకరులతో చెప్పారు.

కలకత్తా, జనవరి 27—పెకింగ్‌లో ఇండియా రాయబారి డాక్టర్ పి. కె. బెనర్జీ నిన్న ఇక్కడినుంచి విమానంలో బయలుదేరి సింగపూరు వెళ్ళారు. ఆయన అక్కడి నుంచి పెకింగ్ వెడతారు.

ప్రపంచ రాజధానీ నగరాలలో భారత రిపబ్లిక్ దినోత్సవం

వివిధ రాజ్యాధినేతలనుంచి రాధాకృష్ణన్‌కు అభినందన సందేశాలు

ఇండియా విధానాలకు రష్యా, యుగోస్లావియా పత్రికల ప్రశంసలు

న్యూఢిల్లీ, జనవరి 27—

ప్రపంచంలోని వివిధ రాజధాని నగరాలలో, 14 వ భారత రిపబ్లిక్ దినోత్సవాలు వైభవోపేతంగా జరిగినవి.

ఈ సందర్భంలో వివిధ రాజ్యాధినేతలు తమ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్రపతికి, ప్రధానికి సందేశాలు పంపారు.

భారత రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో సోవియెట్ ప్రధాని క్రుశ్చెవ్ ప్రధాని నెహ్రూకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ క్రింది సందేశం పంపారు :

"ఇండియా, రష్యాదేశాల ప్రజల శ్రేయస్సుకు కృషిచేసే ఏమిత్రం ఉభయ దేశాల సౌర్య సన్నిహిత సహకారం. మైత్రి నెలకొన్నాయి. ఈ మైత్రి ప్రపంచ శాంతికి, అంతర్జాతీయ వివాదాలకు శాంతియుత మార్గాల ద్వారా సంతృప్తికరంగా పరిష్కరించు కొనడానికి అవకాశం కల్పిస్తుంది.

ఇండియా అలీన విధానానికి ప్రావడా ప్రశంస

ప్రపంచంలో తమకు గౌరవనీయమైన స్థానం సంపాదించిన అలీన విధానాన్ని అనుసరించాలని భారత ప్రజలు లోగడ కంటె ఇప్పుడు మరింత కృతనిశ్చయులైనారని సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రావడా మొన్న ఒక వ్యాసంలో పేర్కొన్నది.

భారత రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో ప్రచురించిన ఈ వ్యాసాన్ని ప్రావడా ఢిల్లీ విలేకరి పంపారు.

ఇజ్వెస్తియాలో ప్రత్యేక వ్యాసం

భారత రిపబ్లిక్ 13 వ వార్షికోత్సవం సందర్భంలో ఇజ్వెస్తియా ప్రచురించిన వ్యాసంలో ఇలా పేర్కొన్నది :

"స్వాతంత్ర్యపథం మెట పురోగమించడం భారత ప్రజలకు సులభసాధ్యంకాదు వారు అనేక కష్టాలను ఎదుర్కొనవలసి వుంటుంది.

"తమ కష్టాలను అధిగమించి ఇండియా గణనీయమైన పురోభివృద్ధి సాధించింది "

"శాంతియుత సహజీవనం ప్రాతిపదికగా ఉభయ దేశాల మధ్య ఏర్పడిన స్నేహ సంబంధాలు ఉభయదేశాల ప్రజలశ్రేయస్సుకే కాక అంతర్జాతీయ సమస్యలను శాంతియుత మార్గాల ద్వారా జయప్రదంగా పరిష్కరించుకొనడానికి తోడ్పడుతుంది."

జనరల్ నెవిన్ శుభాకాంక్షలు

బర్మా విప్లవ సమితి చైర్మన్ జనరల్ నెవిన్ ఈ క్రింది సందేశం పంపారు :

"భారత రిపబ్లిక్ 13 వ వార్షికోత్సవం సందర్భంలోను ప్రజలకు, ప్రభుత్వానికి మీకు మీ ప్రజల తరపున, ప్రభుత్వం తరపున, మా తరపున అభినందనలు తెలియజేస్తున్నాము "

ఇరాక్ ప్రెసిడెంట్ సందేశం

ఇరాక్ ప్రెసిడెంటు మహమ్మద్ నజీబ్ అల్-రుబాయీ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు ఈ కింద సందేశం పంపారు.

"మీరు భారత రిపబ్లిక్ 13 వ వార్షికోత్సవం జరుపుకొంటున్న ఈ సుభ సమయంలో నా తరపున నా సహచరుల తరపున, నా ప్రభుత్వం తరపున సుభాకాంక్షలు తెలియజేయడానికి నేను చాలా సంతోషిస్తున్నాను. మీ దేశం సర్వసౌభాగ్యాలతో పురోభివృద్ధి చెందాలని మేము ఆకాంక్షిస్తున్నాము."

వియత్నాం ప్రెసిడెంట్ సందేశం

వియత్నాం రిపబ్లిక్ ప్రెసిడెంట్ దిన్ దియామ్ ఈ క్రింది సందేశం పంపారు :

"రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో మీరు మీ ప్రజలు పురోభివృద్ధి చెందాలని, సౌభాగ్యంతో విలసిల్లాలని మా ప్రజల తరపున, మా తరపున కోరుకున్నాను.

అంతర్జాతీయ సహకారానికి ఇండియా కృషి: యుగోస్లావియా ప్రశంస

ప్రపంచ శాంతికి, అంతర్జాతీయ సహకారానికి ఇండియా గొప్ప సేవచేసిందని యుగోస్లావ్ వార్తాసంస్థ 'టాంగ్‌జంగ్' ఢిల్లీ విలేకరి పేర్కొన్నారు.

దేశంలో చేపట్టబడిన ఆర్థిక వ్యవస్థను అధిగమించడంలో అది విజయం సాధించిందని ఆయన అన్నారు.

సుస్థిర ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేయడం ద్వారా అది మరింత స్వతంత్రంగా మనగలదనడంలో ఎట్టి సందేహం లేదని ఆయన వ్యాఖ్యానించారు.

ఈ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో డాక్టర్ రాధాకృష్ణన్‌కు ఈ క్రింది దేశాల నాయకులు శుభాకాక్ష సందేశాలు పంపారు.

లావోస్, కంబోడియా, ఐర్లాండ్, ఇండొనేసియా, స్విట్జర్లాండ్, గ్రీసు, రుమేనియా, మొనాకో, చెకోస్లోవాకియా, బల్గేరియా, థాయిలాండ్, హంగరీ, యుగోస్లావియా, సోవియెట్ యూనియన్, నైజీరియా అఫ్ఘనిస్తాన్, వియత్నాం రిపబ్లిక్.

కొలంబోలో భారత రిపబ్లిక్ దినోత్సవం

భారత రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో పతాక వందనంలో పాల్గొనడానికి అనేక మంది భారతీయులు నిన్న ఉదయం కొలంబోలోని భారతీయ దౌత్య కార్యాలయానికి వచ్చారు.

విదేశాలలోని భారతీయులకు రాష్ట్రపతి రాధాకృష్ణన్ పంపిన సందేశాన్ని భారత హైకమిషనర్ శ్రీ బి. కె. కపూర్ చదివారు. తర్వాత భారతీయులు భారత జాతీయగీతం 'జన గణ మన' ఆలాపించారు.

ఇండియా రక్షణనిధికి భారతదేశ నివాసి శ్రీ దయాళ్ అందజేశారు.

లోకంతీరు

"ఒక మాటు వేట కెళ్ళాను. రెండు పులులు! ఒకటే దెబ్బ! ఒకటే షాట్! అంతే. రెండూ చచ్చి చప్పగా నేల మీద బజ్జున్నాయి."

బుధవారం నేకరించిన రు 170|-75 ల చెక్కును డెమోక్రటిక్ వర్కర్స్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎ. అజీజ్ భారత కమీషనర్‌కు సమర్పించారు

ప్రధాని నెహ్రూకు సింహళం ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒక సందేశం పంపారు.

భారత రిపబ్లిక్ దినోత్సవాలను పురస్కరించుకొని 'సిలోన్ డెయిలీస్యూస్' పత్రిక ఆరుపేజీల అనుబంధాన్ని ప్రచురించింది.

రంగూన్‌లో

రంగూన్‌లో భారత రాయబారి నివాస గృహంలోనుంచి జరిగిన పతాకావిష్కరణలో అనేకమంది భారతీయులు పాల్గొన్నారు. విదేశాలలోని భారతీయులకు డాక్టర్ రాధాకృష్ణన్ పంపిన సందేశాన్ని భారత రాయబారి శ్రీ ఆర్. ఎస్. మణి చదివారు.

భారత రిపబ్లిక్ 13 వ వార్షికోత్సవ సందర్భంలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ సందేశాన్ని, జనరల్ నెవిన్ శుభాకాంక్షలను అనేక ప్రతికలు ప్రముఖంగా ప్రచురించాయి.

డాక్టర్ రాధాకృష్ణన్‌కు అయూబ్‌ఖాన్ సందేశం

భారత రిపబ్లిక్ 14 వ దినోత్సవం సందర్భంలో పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒక సందేశం పంపారు

భుట్మాండూలో భారత రిపబ్లిక్ దినోత్సవం

భుట్మాండూలో జరిగిన భారత రిపబ్లిక్ దినోత్సవంలో భారత రాయబారి శ్రీ హరేశ్వర్ దయాళ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఇటీవల చైనాలో జరిగిన పోరాటంలో అసువులు బాసిన ముగ్గురు గూర్ఖా సైనికుల బంధువులకు నాలుగువేల రూపాయల విలువగల బహుమతులను భారత ప్రభుత్వం తరపున శ్రీ దయాళ్ అందజేశారు.

1963 జనవరి 28 సోమవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
మాఘ శుద్ధ తదియ
తదియ : సా॥ 12-56
శతభిషం : సా॥ 12-25
వర్జ్యం: రా॥ 6-21 నుంచి 7-50 వరకు
* * *
1963 జనవరి 29 మంగళవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
మాఘ శుద్ధ చవితి
చవితి. సా॥ 10-31
పూర్వాభాద్ర : సా॥ 10-40
వర్జ్యం: రా॥ 7 34 నుంచి 9-3 వరకు

మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో రిపబ్లిక్ మహోత్సవం

స్వాతంత్ర్య పరిరక్షణలో ప్రజాస్వామ్య సామర్థ్యాన్ని నిరూపించాలని హైదరాబాద్ పెరేడ్‌లో గవర్నర్ ఉద్బోధ

శ్రామిక రక్షణ కేంద్రాలకు, జిల్లాల కేంద్రాలలో ప్రభుత్వోద్యోగుల కోపరేటివ్ స్టోర్సులకు ప్రారంభోత్సవం

హైదరాబాద్, జనవరి 27—

జాతీయ పతాకావిష్కరణలతో దేశ సమగ్రత, స్వాతంత్ర్య పరిరక్షణ శపథాలతో గ్రామీణ వలంటీర్ దళాల ఏర్పాటుతో నిన్న ఆంధ్రప్రదేశ్ అంతటా ప్రజలు అత్యంత ఉత్సాహంతో రిపబ్లిక్ దినోత్సవం జరుపుకున్నారు.

రాజధానిలోను జిల్లాముఖ్యపట్టణాలలోను, విజయవాడలోను ప్రభుత్వోద్యోగులకు సహకార సంఘాలు నిన్నటినుంచి ఏర్పాటయినవి.

లేబర్ బ్యాంకు పథకాలకు కూడా నిన్ననే ప్రారంభోత్సవం జరిగింది.

రాష్ట్ర రాజధానిలో సైనికుల కవాతు ప్రదర్శనం అత్యంత ఆకర్షణీయంగా జరిగింది.

రాజధానిలో జరిగిన పెరేడ్‌లో గవర్నర్ శ్రీ శ్రీనగేష్ గౌరవ వందనం స్వీకరిస్తూ చైనా దురాక్రమణ స్వాతంత్ర్యం నిద్దించిన తరువాత కలిగిన అత్యంత విషాదకర సంఘటన అని అన్నారు.

మన సమగ్రతకు, పురోభివృద్ధికి అనుకోని విధంగా కలిగిన ఈ ప్రమాదం మనకు సవాలే కాకుండా, ఒక విధంగా మంచి అవకాశమనికూడా ఆయన చెప్పారు.

అనంతరం ఆయన ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంనుంచి ఒక సందేశ మిస్తూ తమ విధిని ఇదివరకటికంటె అత్యధిక శ్రద్ధతో నిర్వర్తించవలసి, మన స్వాతంత్ర్య పరిరక్షణకు పలిపే పోరాటంలో మరణించిన వీర సైనికులు, యుద్ధంలో తమ ప్రాణాలను పణంగా పెట్టడానికి సిద్ధంగావున్న మన సైనిక దళాల సంక్షేమాన్ని గురించి ఆలోచించడం ప్రతి వారి ప్రథమ కర్తవ్యం కావాలని శ్రీ శ్రీనగేష్ ఉద్బోధించారు.

ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితిని గుర్తించి పవిత్ర భారత భూమి నుంచి దురాక్రమణదారుని గెంటివేసే కృషిలో పూర్తిగా సహకరించవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

దురాక్రమణదారులను తరిమి కొట్టే లక్ష్యంతో యుద్ధంలో చేరవలసిందిగా దృఢకాయులందరికి ఆయన విజ్ఞప్తి చేశారు.

వినియోగదారుల సహకార సంఘానికి ప్రారంభోత్సవం

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న ఇక్కడ ప్రభుత్వోద్యోగుల సౌకర్యార్థం వినియోగదారుల సహకార సంఘానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ వినియోగదారుల సహకార సంఘాలు, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాల సహకారంతో నిర్వహింపబడతాయి.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఈ సందర్భంలో మాట్లాడుతూ, రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా ప్రారంభింపబడిన ఈ పథకం విజయవంతం కాగలదన్న ఆశాభావం వెలిబుచ్చారు.

ఇదేవిధంగా అన్ని జిల్లా ముఖ్యపట్టణాలలోను, విజయవాడలోను కూడా ప్రభుత్వోద్యోగుల సౌకర్యార్థం వినియోగదారుల సహకార సంఘాలు ప్రారంభింపబడినవి.

మూడు లక్షల మందికి పైగా ప్రభుత్వోద్యోగులకు ఉపకరించడానికై ఈ వినియోగదారుల సహకారసంఘాల స్థాపన పథకాన్ని త్వరలో తాలూకా ప్రధాన కేంద్రాలకు కూడా విస్తరింప చేస్తారు.

ఈ పథకాన్ని రూపొందించిన ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈసందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ సభలో మాట్లాడుతూ, అత్యవసర వస్తువుల ధరల పెరుగుదల సమస్య ప్రభుత్వాన్ని చాలకాలంగా బాధిస్తున్నదని అన్నారు. నిర్ణీత వేతనం వచ్చే ప్రభుత్వోద్యోగులు దీనివల్ల ఎక్కువ బాధపడుతున్నారని. ఉద్యోగుల వేతనాలు కొద్దిగా పెంచితే, ఆ మేరకు వర్తకులు కూడా ధరలు పెంచుతున్నందువల్ల దానివల్ల లాభం లేకపోయిందని ఆయన చెప్పారు.

అందువల్ల ఈ సమస్యా పరిష్కారానికై ఉద్యోగులకు వినియోగదారుల సహకార సంఘాలు నెలకొల్పాలని ప్రభుత్వం నిశ్చయించిందని, ప్రయోగాత్మక చర్యగా, ఈ సహకార సంఘాలను ప్రతి జిల్లా ముఖ్యపట్టణాలలోను, రాజధానిలోను, విజయవాడలోను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

కవి సమ్మేళనం

రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా నిన్న రాత్రి ఇక్కడ కవి సమ్మేళనం జరిగింది హైదరాబాద్ మాజీ మేయర్ శ్రీ లోహన్ అలీఖాన్ ఈ కవి సమ్మేళనానికి అధ్యక్షత వహించారు.

తెలుగు, కన్నడం, మరాఠీ, హిందీ, ఉర్దూ, పంజాబీ, సింధి భాషలలో ప్రసిద్ధ కవులు ఈసమ్మేళనంలో జాతీయ సమైక్యత దేశరక్షణపై పద్యాలు చదివారు.

జంటనగరాలలో "ట్రాఫిక్ బ్లాక్స్"ను జండాలు రంగుదీపాలతో ఆకర్షణీయంగా అలంకరించారు.

కార్పొరేషన్ కార్యాలయంలోను, రాజధానిలోని వివిధ సంస్థలలోను నిన్న ఉదయం జండా ప్రతిష్ఠాపన జరిగింది.

రాష్ట్రంలోని వివిధ జిల్లాల ప్రధాన కేంద్రాలలో జరిగిన పెరేడ్స్‌లో జిల్లా కలెక్టర్లు గౌరవ వందనం స్వీకరించారు.

నెల్లూరులో

నెల్లూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్ పతాకావిష్కరణ చేసి పోలీస్ పెరేడ్‌లో గౌరవ వందనం స్వీకరించారు.

నెల్లూరు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి. వి. జి కృష్ణమాచార్యులు అతిథులకు స్వాగతం చెప్పారు.

శ్రీ రాజగోపాల్ ఈ సందర్భంలో మాట్లాడుతూ, దురాక్రమణదారుల తరిమివేతకు ప్రజలు దృఢ ప్రతిజ్ఞ పూనాలని అన్నారు.

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా నెల్లూరు తాలూకాపీసు ఆవరణలో జాయింట్ కలెక్టర్ శ్రీ ఎస్. ఆర్. శంకరన్. ఆర్.డి.ఓ శ్రీ ఆర్ జగదీశన్, జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ పి మల్లికార్జునం, తహసీల్దారు శ్రీ కృష్ణమూర్తి పర్యవేక్షణలో నిన్న 1500 మంది వీరులకు అన్నదానం చేయబడింది.

నెల్లూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వి ఆర్. హైస్కూలు ఇతర సంస్థలలో కూడా రిపబ్లిక్ దినోత్సవం వైభవంగా జరిగింది.

వరంగల్‌లో

వరంగల్ జిల్లాలో రిపబ్లిక్ దినోత్సవం నాటికి రక్షణనిధి సమిత్రం 15,50 000 రూపాయల నగదు, రెండు వేల గ్రాముల బంగారం వసూలైనట్టు అధికార ప్రకటనలో తెలియజేయబడింది.

ఖమ్మంజిల్లాలో జనవరి 26వ తేదీ వరకు ఎనిమిది లక్షల రూపాయిల నగదు, 2700 గ్రాముల బంగార వసూలైనట్టు ఖమ్మం జిల్లా కలెక్టర్ నుంచి వచ్చిన తంతివార్తవల్ల తెలుస్తున్నది.

శ్రీకాకుళంలో రిపబ్లిక్ దినోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, జనవరి 27 — స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్సులో నిన్న జరిగిన రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో జిల్లా కలెక్టర్ శ్రీ నయ్యిద్ నూర్-ఉల్-హసన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసులు, హోంగార్డులు, ఎన్. సి సి ఎ. సి. సి దళాల సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈఉత్సవాన్ని తిలకించడానికి సుమారు పదివేల మంది ప్రజలు వచ్చారు.

స్థానిక హైస్కూలు ఆవరణలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యాన 400 మంది వీరులకు అన్నదానం ఏర్పాటు చేయబడింది.

స్థానిక మునిసిపల్ కార్యాలయంలో చైర్మన్ శ్రీ ఎమ్. రామారావు. పట్టణ కాం.గెస్ కార్యాలయంలో శ్రీ లక్ష్మణదాసు, హిందీ మహావిద్యాలయంలో శ్రీ అంధవరపు తవిటయ్య. జిల్లాపరిషత్తు కార్యాలయంలో శ్రీ వానిరెడ్డి కృష్ణమూర్తి. న్యాయవాదుల సంఘం కార్యాలయంలో శ్రీ బి. వి. రమణయ్య శెట్టి, ప్రభృతు లజాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

పాలిటెక్నిక్ కాలేజి, ప్రభుత్వ కళాశాల, జిల్లా కేంద్ర గ్రంథాలయంలోను, అమృతాంజన కో-ఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీలోను కూడా పతాకా విష్కరణ మహోత్సవాలు జరిగినవి.

వినియోగదారుల సహకార సంఘం

ఇక్కడ నూతనంగా నెలకొల్పిన ప్రభుత్వోద్యోగుల వినియోగదార్ల సహకార సంఘానికి కలెక్టర్‌కు పర్సనల్ అసిస్టెంట్ శ్రీ సి. కోటయ్య చౌదరి ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవ సభకు వల్లిక్ ప్రానిక్యూటర్ శ్రీ చల్లా నరసింహం అధ్యక్షత వహించారు.

సహకార సంఘపు అధ్యక్షుడు శ్రీ వై. సీతారామస్వామి సంఘం కార్యక్రమాన్ని వివరించారు. ఎన్, జి. ఓలకు ఆహార ధాన్యాలు, వస్త్రాలు, మందులను సప్లయి చేసే కార్యక్రమాన్ని ఆయన వివరించారు.

కో-ఆపరేటివ్ సొసైటి డిప్యూటి రిజిస్ట్రార్ శ్రీ ఎన్, టి. కె. సత్యనారాయణ, శ్రీ కోటయ్యరెడ్డి ప్రభృతులు కూడా సభలో ప్రసంగించారు, సభానంతరం తేనీటి విందు జరిగింది.

జిల్లాకో రు 16 లక్షల నిధి సేకరణ

జిల్లా కలెక్టర్ శ్రీ జాఫీ ఆర్. డి, ఒ శ్రీ జి. వెంకటేశ్వరరావు, తోడ్పాటుతో జనవరి 18 నుంచి 24 వ తేదీవరకు మొత్తం 16 లక్షల రూపాయలను జాతీయ రక్షణ నిధికి విరాళంకా సేకరించారు. 837 గ్రాముల బంగారాన్ని, 71005 రూపాయల విలువగల రక్షణ పత్రాలను విక్రయించారు.

విజయవాడలో

రిపబ్లిక్ దినోత్సవ సందర్భమున మొగల్రాజపురం స్పెషల్ మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాల ఆవరణలో జరిగిన సభలో పతాకావిష్కరణ చేస్తూ మునిసిపల్ కౌన్సిలర్ చంద్రశేఖరరావు, నల్లూరు జగన్మోహనరావు, యడ్లపల్లి వెంకటేశ్వరరావు, కంతర్ల ఆంజనేయులు, నర్రా వెంకటేశ్వరరావు.

నంద్యాలలో

స్థానిక పురపాలక సంఘ కార్యాలయములో భారత రిపబ్లిక్ దినోత్సవం వైభవముగా జరిగింది.

ఈ ఉత్సవములో విద్యార్థులు, పురజనులు చాలామంది పాల్గొన్నారు, పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ ఆత్మకూరు నాగభూషణం కెట్టి జాతీయ జండాను ఎగురవేశారు. అనంతరం పలువురు సభలో రిపబ్లిక్ దినోత్సవాన్ని గురించి ప్రసంగించారు.

పట్టణంలో పలుచోట్ల ఈ ఉత్సవాన్ని జరిపారు. ఎస్. ఐ, పుల్లన్న అధ్యక్షతన అగ్నిమాపక దళం కార్యాలయంలోను, ఎ. ఆర్. గణపతయ్య అధ్యక్షతన హెడ్ పోస్టాఫీసులోను, శ్రీ రామతం ద్రుడు అధ్యక్షతన ప్రభుత్వ ఆస్పత్రిలోను జాతీయ జండాలను ఎగురవేశారు.

బందరులో బాలల దినోత్సవం

బందరు, జనవరి 27—స్థానిక పురపాలక సంఘ ఇంగ్లీషుపాలెం ఎలిమెంటరీ పాఠశాల బాల బాలికల దినోత్సవం మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు అధ్యక్షతను జరిగింది.

పురపాలక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ ఆకుమూరి వెంకటరామారావు జాతీయపతాకమును ఎగురవేశారు.

సభాధ్యక్షులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు ప్రసంగిస్తూ బాల బాలికలు వివిధ విద్యలపై అమిత ఆసక్తిచూపి సాంకేతిక విద్యను విరివిగా అలవరచుకొని జాతి భారతావనిని తీర్చి దిద్దుకోవాలని ఉద్బోధించారు.

బాలబాలికలు చిరుత వయస్సులోనే తమ మనసులను సాహిత్య లలితకళలపై మరల్చుకోవాలని శ్రీ విడియాల్లో చంద్రశేఖరరావు తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

శ్రీ నల్లూరి మోజస్ మోహన్ వందన సమర్పణ గావించారు. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

పదునాలుగవ భారత రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా బందరులో అనేకచోట్ల ప్రజలు అమితోత్సవంగా ఉత్సవాలను జరుపుకొని చైనా దురాక్రమణ ప్రతిఘటనకు ఉత్తేజ ఉల్లాసాలను ప్రకటించారు. జిల్లా కలెక్టరు కార్యాలయ భవనప్రాంగణంలో జిల్లా కలెక్టరు శ్రీ ఎస్ ఎ. కరీం అధ్యక్షతనజరిగిన సభ జరిగింది.

శ్రీ కరీం ప్రసంగిస్తూ జాతీయ రక్షణ నిధికి ప్రజలు విరివిగా విరాళాలు అందజేసి కృష్ణా జిల్లా పవిత్ర ఆదర్శమును సార్థకం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆత్యయిక పరిస్థితి అంతమయ్యే వరకు ప్రజలపైనున్న గురుతర బాధ్యతలను వివరిస్తూ బందరు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ సన్నాల వేణుగోపాలరావు, గర్నమెంటు ప్లీడరు శ్రీ తురగా వెంకటరావుగార్లు ప్రసంగించారు. ప్రభుత్వ ప్రజా సంబంధాల అధికారి ఆధ్వర్యమున చైనా దురాక్రమణకు సంబంధించిన చలన చిత్ర ప్రదర్శనము శ్రీ బుర్రాశివరామకృష్ణశర్మగారిచే హరికథాగానం ప్రదర్శనలు జరగాయి.

మైసూరులో వ్యవసాయోత్పత్తులను పెంచడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని పురం), తూము వెంకటేశ్వరావు, కమ్ముల ప్రభుత్వం ప్రారంభించినట్టు ముఖ్యమంత్రి సుబ్బయ్య. శ్రీమతి పెన్మెత్స సూరి శ్రీ నిజలింగప్ప చెప్పారని బెంగుళూరు శాంతమ్మ మొదలగువారు సభకు హాజరయ్యారు.

బిడ్డకోసం తల్లిని హత్యచేసిన ఉదంతం

రాయపూర్‌లో నలుగురి అరెస్టు

రాయపూర్, జనవరి 27— ఒక మూగ స్త్రీని హత్య చేశారనే ఆరోపణపై మొన్న ఇక్కడ పోలీసులు ఒక స్త్రీతో సహా నలుగురిని అరెస్టు చేశారు. ఆ మూగస్త్రీ శవం సంచిలోపెట్టి ఒక చెరువులో పడవేయగా దానిని పోలీసులు కనుగొన్నారు.

అరెస్టు అయిన స్త్రీ పేరు యశోదాబాయి. ఆమెకు పిల్లలు లేరు. మూగ స్త్రీ ఒక బిడ్డను కన్నది. యశోదాబాయి ఆమెతో స్నేహంచేసి ఆ బిడ్డను తన దగ్గర ఉంచుకొని, ఆమె తన చెల్లెలని పరిచయం చేస్తుందేదని పోలీసుల ద్వారా తెలిసింది.

యశోదాబాయి, ఆమె భర్త, మరి ఇద్దరు కలసి మూగ స్త్రీని చంపారని పోలీసుల కథనం.

పోలీసులు యశోదాబాయి ఇంట్లో రక్తసిక్తమైన రెండు కత్తులు స్వాధీనం చేసుకొన్నారు.

ఆ బిడ్డను అనుపత్రి అధికారులకు అప్పగించారు. దర్యాప్తు జరుగుతున్నది.

దనుష్కోడి, తలైమన్నార్‌ల మధ్య ఫెర్రీ సర్వీసు నిర్వహణపై సింహళం రైల్వే అధికారులతో చర్చలు జరిపే నిమిత్తం సదరన్ రైల్వే అధికారులు జనవరి 23 వ తేదీన కొలంబో చేరుకున్నారు.

మానవునిలో ఉన్నత అభిరుచుల పెంపుదల

పత్రికల పాత్రపై "జ్యోతి" ఆవిష్కరణోత్సవంలో ప్రముఖుల వివరణ

విజయవాడ, జనవరి 27 — మానవునిలో ఉత్తమ అభిరుచులను పెంపొందించి, వారిని ఉన్నత పథాలకు తీసుకు పోవడంలో పత్రికల పాత్ర అపారమని ప్రసిద్ధ నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు పేర్కొన ఇక్కడ "జ్యోతి" మాసపత్రికను ఆవిష్కరిస్తూ అన్నారు.

రైసు మిల్లర్సు అసోసియేషన్ భవనంలో జరిగిన ఈ సభకు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

పత్రిక సంపాదక వర్గం తరపున శ్రీ వి ఏ. కె. రంగారావు స్వాగతం చెబుతూ పాఠకులకు వినోదాన్ని అందివ్వాలనే తలంపుతో కొత్త పక్కీలో పత్రికను నడపాలని "జ్యోతి"ని ప్రారంభించామని చెప్పారు.

సభాధ్యక్షులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ "ఆంధ్రజ్యోతి" తరపున ఈ మాస పత్రిక ప్రచురింపబడుతున్నదేమోనని కొందరు భావిస్తున్నారని, అది సరికాదని ఈ మాసపత్రిక నిర్వాహకులు తమ మిత్రులు కావడం మినహాయిస్తే దానితో తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

పత్రికా నిర్వహణకు రచనా వ్యాసంగంతో పాటు వ్యాపారదక్షత కూడా అవసరమని ఆయన చెప్పారు. ఏ పత్రికకైనా తక్కువ ముద్రణ సౌకర్యం అత్యవసరమని ఆయన అన్నారు.

పత్రికను ఆవిష్కరించిన అనంతరం శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ప్రసంగిస్తూ మరొక కొత్త మాసపత్రిక వెలువడుతున్నందుకు తాను చాలా ఆనందిస్తున్నానని చెప్పారు

మనకు మంచి మాసపత్రికలు ఎక్కువగా లేవని, అలోటును "జ్యోతి" తీర్చగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తీకరించారు.

ఉన్నత విద్యాభ్యాసం లేకపోయినా, ఆత్మసంస్కారం ద్వారా మానవుడు ఉన్నత పథాలను మెట్టడానికి అవకాశం కలదని, అందుకు పత్రికలు దోహదం చేయాలని ఆయన చెప్పారు.

సినిమా సిటీనటుల నటనలోని లోపాలను నిశితంగా విమర్శించి, వారికి నిర్మాణాత్మకమైన సూచనలు చేయాలని ఆయన సంపాదక వర్గానికి విజ్ఞప్తి చేశారు.

ప్రసిద్ధ కవి శ్రీ దాశరథి ప్రసంగిస్తూ పత్రికను ఆశీర్వదించారు.

శ్రీ రావి కొండలరావు అభివందనాలతో సభ సమాప్తమైంది.

పత్రిక మేనేజింగ్ ఎడిటర్ శ్రీ వి. వి. రాఘవయ్య, సంపాదకవర్గ సభ్యులు శ్రీయుతులు నండూరి రామమోహనరావు, ముళ్ళపూడి వెంకటరమణ, బాపు గారలు అతిథులకు స్వాగతం చెప్పారు.

విజయవాడలో నిరాడంబరంగా రిపబ్లిక్ దినోత్సవం

— మాంటిస్సోరి స్కూల్‌లో వేడుకలు

విజయవాడ, జనవరి 27—

రిపబ్లిక్ దినోత్సవం నిన్న ఇక్కడ నిరాడంబరంగా జరిగింది.

పున్నమ్మతోటలోని మాంటిస్సోరి శిశు విద్యాలయంలో జరిగిన ఉత్సవానికి బాలబాలికలు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరైనారు.

విద్యాశాఖ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ వి. ఆదినారాయణ జాతీయ పతాకను ఆవిష్కరించారు.

పిమ్మట జరిగిన సభకు ఆయనే అధ్యక్షత వహించారు.

ప్రిన్సిపాల్ శ్రీ వి. కోటేశ్వరమ్మ స్వాగతప్రసంగం సమర్పించారు.

సభాధ్యక్షులు ప్రసంగిస్తూ విద్యార్థుల శారీరక, మానసిక శక్తుల వికాసానికి కృషి చేయడం మాంటిస్సోరి విద్యా విధానంలోని విశిష్టత అని చెప్పారు.

బాలికలకు నిర్బంధోచిత ప్రాథమిక విద్యా బోధన మన రిపబ్లిక్ లక్ష్యమని, ఈ లక్ష్య సాధనలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు ప్రభుత్వంతో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వివిధ రకాల పోటీలలో గెలుపొందిన వారికి పశ్చిమ కృష్ణా జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి ఎస్. సీతారావమ్మ బహుమతులు పంచిపెట్టారు.

పిమ్మట విద్యార్థులు వినోద ప్రదర్శనాలు జరిపారు. వీరు ప్రదర్శించిన "కట్టబ్రహ్మన" నాటిక ప్రేక్షకులను విశేషంగా ఆదరించింది. "కట్టబ్రహ్మన"గా నటించిన వదవ తరగతి విద్యార్థి గాంధీ ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించారు.

"నవ చైనా" అనే నృత్య విశేషాన్ని ఇందిర, వసంతవల్లి, అనే బాలికలు చక్కగా ప్రదర్శించారు. పుండరీకాక్షుడు అనే బాలుడు ప్రదర్శించిన "శివతాండవం" నృత్యం కూడా బాగున్నది.

భగత్‌సింగ్ చౌక్‌లో

విజయవాడలోని భగత్‌సింగ్ చౌక్‌లో రిపబ్లిక్ దినోత్సవం అత్యంత వైభవంగా జరిగింది ఇక్కడ ఉదయం శాసనసభ్యుడు డాక్టర్ టి. వి. ఎస్. కలపతిరావు పతాక ప్రతిష్ఠాపన చేశారు. మునిసిపల్ వైస్ చెయిర్మన్ శ్రీ దళవాయి సుబ్బారామయ్య పిల్లలకు పలకలు, పుస్తకాలు, పండ్లు, మిఠాయి పంచిపెట్టారు.

ఆ తరువాత విజయవాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మరుపిళ్ళచిట్టి సమక్షంలో మూడువేల మంది వీరులకు అన్నదానం చేయబడింది. భగత్‌సింగ్ సేవాదళం అధ్యక్షుడు శ్రీ సూకల రామారావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఇంకా ఈ క్రింది ప్రదేశాలలో డాక్టర్ టి. వి. ఎస్. కలపతిరావు పతాక ప్రతిష్ఠాపన చేశారు.

జిన్నా లైబ్రరీ, అరండేలుపేట; కాశేశ్వరరావు చౌక్, విశ్వమానవ శాంతి చౌక్, కాశేశ్వరరావు బ్రిడ్జి, కల్లపల్లి బంగళా వద్ద చౌకు.

విజయవాడ నాల్గవ మండల యువజన కాంగ్రెస్ కార్యాలయంవద్ద నిన్న ఉదయం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సర్దార్ మరుపిళ్ళచిట్టి జాతీయ జండా ఎగురవేశారు. నాల్గవ మండల యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పైడిపాటి సింహాచలంగారుచిట్టిగారికి పూలమాలవేసి పిల్లలకు మిఠాయి, బిళ్ళలు పంచిపెట్టారు. సాయంత్రం 8 గంటలకు పిల్లల జాతీయ గీతంతో బహిరంగ సభ జరిగినది. ఆ సభకు ఏడవ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శిరిపురపు కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీ మరుపిళ్ళ చిట్టి చైనా దురాక్రమణను ఖండిస్తూ, ప్రజల రక్షణ నిధికి ధనాన్ని, బంగారాన్ని విరివిగా విరాళం యిచ్చి తోడ్పడవలెనని విజ్ఞప్తి చేశారు.

సభలో రక్షణ నిధికి పైడిపాటి కన్నమ్మగారు 100 రూపాయలు విరాళం మరుపిళ్ళ చిట్టికి సమర్పించారు. పుష్పల నాగభూషణం వందన సమర్పణతో సభ ముగిసినది.

ఇచ్ఛాపురం తాలూకా గ్రామోద్యోగుల సంఘం

ఇచ్ఛాపురం, జనవరి 26— శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం తాలూకా గ్రామోద్యోగుల సంఘం సమావేశం ఇటీవల జరిగి ది.

శ్రీ బెడి కూర్మన్న, సూరాపజ్జల రామలింగేశ్వరరావు గారల మృతికి సంతాపం ప్రకటిస్తూ తీర్మానించారు.

ఈ క్రింది వారితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు ఎస్ బి వై. శర్మ (అధ్యక్షుడు) బి. వి అప్పుడు (ఉపాధ్యక్షుడు) (కార్యదర్శి) బి. వెంకటప్పుడు, పి. అప్పోజి జిల్లా సభ్యులు)

రామచంద్రపురం భారీ విద్యుత్పరికరాలఫ్యాక్టరీ

నిర్మాణాన్ని నిలుపుదల చేశారనడం నిజం కాదని మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

సాంకేతికమైన చిక్కులు తొలగిన తర్వాత పని ప్రారంభమవుతుందని వివరణ

న్యూఢిల్లీ, జనవరి 27—

హైదరాబాద్ సమీపంలోని రామచంద్రపురం వద్ద చెకోస్లోవేకియా సహాయంతో నెలకొల్పవలసిన భారీ విద్యుత్ పరికరాల కర్మాగారానికి స్వస్తి చెప్పారనడం నిజం కాదని మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ చెప్పారు

ఆత్యయిక పరిస్థితి దృష్ట్యా ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి స్వస్తి చెప్పినట్టు పత్రికలలో వచ్చిన వార్తలను గురించి ఆయన వ్యాఖ్యానిస్తూ ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఏటివేగవంతం, అందులో దీనికి ఆత్యయిక పరిస్థితి కారణమని చెప్పడం సత్యవిదూర మని అన్నారు.

విద్యుత్శక్తికి సంబంధించిన పథకాలను తప్పకుండా అమలుజరపవలసి వుంటుందని, అంతే కాకుండా వీటిని శీఘ్రతరం చేయవలసి వుందని, ఈ సందర్భంలో విద్యుత్శక్తి ఉత్పత్తి పరికరాల ఉత్పత్తిని పెంపొందింపజేయవలసి వుందని ఆయన చెప్పారు

రామచంద్రపురం కర్మాగారాన్ని గురించి ఆయన మాట్లాడుతూ దాని విషయంలో సాంకేతికంగా కొన్ని చిక్కులు ఏర్పడినవని, వీటిని ప్రస్తుతం పరిశీలిస్తున్నామని ఇవి తొలగిపోయిన తర్వాత ఎటువంటి కొంతి నీతారాయయ్య (కార్యదర్శి) బి. వెంకటప్పడు, పి. అప్పోజి జిల్లా సభ్యులు) ఆలస్యం లేకుండా ఫ్యాక్టరీ నిర్మాణం కొనసాగగలదని వెల్లడించారు.

ఇనుపరేకుల పరిశ్రమాభివృద్ధి

రోజూ కొన్ని వేల పౌనుల చేపలు ఎగుమతి అవుతున్నట్టు ఫిషరీస్ అధికారి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) బందరు, జనవరి 25—

బందరు నుంచి సుమారు 14 వేల పౌనుల చేపలు ఇతర పట్టణాలకు ఎగుమతి అవుతున్నాయి. ఎగుమతుల పెరుగుదలతో పాటు ధరలు కూడా పెరిగాయి.

గుంటూరు, కృష్ణా జిల్లాలకు సంబంధించిన ఫీల్డ్ ఇన్ వెస్ట్‌గేటర్, సెంట్రల్ మెరైన్స్, ఫిషరీస్ శ్రీ వై అప్పన్నశాస్త్రి "ఆంధ్రజ్యోతి" విలేకరి కిచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు.

బందరు రేవులో చేపలవేట చురుకుగా సాగుతున్నదని, సముద్రం ప్రశాంతంగా వుండడంవల్ల చేపలవేటకు అవకాశం ఎక్కువ ఏర్పడిందని, ఈ ప్రశాంతత నవంబరునుంచి ఫిబ్రవరి మాసంవరకే వుంటుందని ఆయన చెప్పారు. ఈ మాసాలలో చేపలవేట బాగా జరుగుతుంది.

కాకినాడనుంచి సుమారు 200 మంది వేటగాళ్ళు బందరు రేవుకు వచ్చి చేపలను పడుతున్నారు. వీరు ఎక్కువ ధైర్యాన్ని ప్రదర్శించి, ఒడ్డునుంచి పది మైళ్ళ దూరం వరకు నీటిలో నావలమీద వెడుతున్నారు.

ప్రతిరోజు సుమారు 14 వేల పౌనుల చేపలు బందరునుంచి హైదరాబాదు, విజయవాడ, గుంటూరులకు ఎగుమతి అవుతుంది ఉప్పులో నిలవ వుంచిన చేప సుమారు 20 వేల పౌనులు యిక్కడినుంచి యితర నగరాలకు ఎగుమతి అవుతుందట.

ఈ ప్రాంతంలో చేపల వేటకు ఉపకరించే 140 నావలు వున్నాయి ఒక్కొక్క నావలో 160 పౌనుల చేపలను మోసుకు వస్తుంది. సుమారు 600 మంది వేటకు వెళ్తారు.

మంగినపూడిలో 40, చినకరి అగ్రహారంలో 35, కేంబల్ పేటలో 20, గిలకలదిండిలో 5, పోలాటి తిప్పలో 40 నావలు పనిచేస్తున్నాయని ఆయన తెలియజేశారు.

ముఖ్యంగా బందరు రేవు నుంచి పాల సొర, కొమ్ము సొర, యాలం చేప, గుడ్డు, ఆకురాయి చేప, పొలస, తందువాయి చేప, గొరక, జల్ల పన్న ఆకురాయి చేప, బొచ్చ చేప, వాలగ చేప, గాజు రొయ్యలు ప్రతిరోజు ఎగుమతి అవుతున్నాయట. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, మొదలగు ప్రదేశాల నుంచి ఏజెంట్లు వచ్చి ఈ చేపలను కొనుగోలు చేసి, ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారని. ఎగుమతి ఎక్కువ కావడంవల్ల ఉప్పులో నిలవ చేసిన చేపల సంఖ్య తగ్గుతున్నాయని. మిక్కుటంగా లభించే బందరులో చేపల ధరలు పెరిగాయని ఆయన వెల్లడించారు.

శ్రీ మరాలవ్వారి రంగయ్య స్మారక చిహ్నం

నెలకొల్పాలని ఏలూరు సభలో తీర్మానం

ఏలూరు, జనవరి 27 — ప్రముఖ కాంగ్రెస్ వాది, సంఘ సంస్కర్త, నిస్వార్థ ప్రజాసేవకులు డాక్టర్ మూల్పూరి రంగయ్

టోగో ప్రెసిడెంట్ హత్య: ఆఫ్రికాలో సంక్షోభం

శ్రీ అన్నాప్రగడ లక్ష్మీనారాయణ

మన కనేక విధముల సన్నిహితమైన ఆఫ్రికా దేశాలలోని పరిణామాలను గురించి మనకు చాలా తక్కువగా తెలుసు. మన దేశ ప్రజలకు ఆయా దేశాలపై గల అభిప్రాయాలను ఆధారముగా చేసుకొని సాధారణంగా మన ప్రభుత్వం కూడా తన విదేశాంగ విధానాన్ని రూపొందించుకుంటుంది. ముందు ముందు ప్రపంచ రాజకీయాలలో ప్రముఖ పాత్ర వహించబోయే అధికరాజ్యాలలోని రాజకీయ, సాంఘిక పరిణామాలను గురించి యితోధికంగా తెలుసుకోవడం మనకెంతో అవసరం. ఎత్తిమ్మా ఫ్రికా తీరమందలి టోగో రిపబ్లిక్ ప్రెసిడెంటు సిల్వానస్ ఒలింపియో ఈ నెల 12 వ తేదీ రాత్రి రాజధాని పట్టణమైన లోంనగర వీధులలో దారుణంగా హత్య చేయబడ్డాడు. ఆయన తిరుగుబాటుదారుల నుంచి తప్పించుకొని అమెరికా దౌత్యకార్యాలయంలో శరణు దాచుకోడానికి ప్రయత్నిస్తూండగా ప్రతికక్షులు ఆయనను కాల్చివేశారు. మాజీ సైనికాధికారులు కొందరు ఈ సైనిక తిరుగుబాటుకు అధ్వర్యం వహించినట్లు తెలియవచ్చింది. వారిలో చాలామంది స్వతంత్ర టోగో సైన్యంలో ఒలీసం చేయబడని ఫ్రెంచి సైన్యంలోని మాజీ టోగో సైనికాధికారులే. కొందరు ప్రతికక్షులు కూడా ప్రశ్నన్నంగా టోగో సైన్యంలో చేరి ఒలింపియోకు వ్యతిరేకంగా ఈ తిరుగుబాటు లేవదీశారు.

కొత్తగా స్వాతంత్ర్యం సంపాదించిన ఆఫ్రికా రాజ్యాలలో అనుభవజ్ఞులైన ప్రజానాయకులు బహు కొద్దిమంది. ఆ కొద్దిమంది నాయకులలో సమర్థులు కొందరు ఈ రకంగా హత్యలకు గురియై పోతూంటే ఆఫ్రికా దేశాలలో నాయకత్వమే పూర్తిగా దెబ్బతిని రాజకీయ స్థిరత్వమే లేకుండా పోయే ప్రమాదమున్నది. కాంగోలో లుమంబా, టోగోలో ఒలింపియో ఈ రకంగా హత్య గావింపబడడం ఆఫ్రికా రాజకీయ వికాసానికి, బహుముఖాభివృద్ధికి తీరనిలేటు. ఈ దేశాలు శాశ్వతమైన అనైక్యతకు లోనై అగ్రరాజ్యాల చేతులలో కీలుబొమ్మలై పోయే అపాయం లేకపోలేదు. టోగో రిపబ్లిక్ అటు ఘనా, యిటు దహోమీ దేశాల మధ్య నున్నది టోగో రిపబ్లిక్ క్రొత్తగా స్వాతంత్ర్యం పొందిన ఆఫ్రికా దేశాలన్నింటిలోను చిన్నది. విస్తీర్ణం 21,893 చదరపు మైళ్ళు. మొత్తం జనాభా 20 లక్షలు. వారిలో దాదాపు రెండు వేల వరకు పాశ్చాత్యులే. మిగిలిన జనాభాలో బహు సంఖ్యాకులు 'ఈ వీ' అను ముఖ్యమైన తెగకు చెందినవారు. 19 వ శతాబ్దంలో గోల్డుకోస్టు (ఇప్పటి ఘనా) దేశంలో "అషాంటీ 'అక్వామూ' అను రెండు తెగల మధ్య జరిగిన అనేక సంఘర్షణల మూలకంగా టోగోలాండును జర్మనీ తన రక్షణ ప్రాంతంగా ప్రకటించింది. మొదటి ప్రపంచ యుద్ధానంతరం నానారాజ్య సమితి ఆదేశసారం ఎక్కువ ప్రాంతంపై ఫ్రాన్సుకు, మిగిలిన భాగంపై బ్రిటన్‌కు తాత్కాలిక పాలనాధికారం యివ్వబడినది. 1957 లో జరిగిన ప్లెబిసైటు మూలంగా బ్రిటను పరిపాలన క్రిందనున్న ప్రాంతం ఘనా దేశంలో విలీనమై పోయింది. మిగిలిన ప్రాంతం ఐకరాజ్య సమితి ధర్మకర్తృత్వం క్రింద ఫ్రెంచి పరిపాలనలో వుంటూ వచ్చింది. ఈ ప్రాంతమే 1960 ఏప్రిల్ 27 వ తేదీన స్వాతంత్ర్యాన్ని పొంది టోగో రిపబ్లిక్‌గా రూపొందింది. ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వంకూడా సంపాదించింది. టోగో రిపబ్లిక్ ఆర్థికాభివృద్ధికి జర్మనీ, ఫ్రాన్సు, బ్రిటన్ దేశాలు ఎంతగానో ఆర్థిక సాంకేతిక సహాయం చేశాయి.

ఘనాలో ఒలివికరణకై బ్రిటిష్ టోగోల్యాండ్‌లో జరిగిన ప్లెబిసైట్‌లో అనేక మైన అన్యాయాలు, అక్రమాలు జరిగాయని టోగో ప్రభుత్వం ఆరోపించింది. బ్రిటిష్ టోగోల్యాండ్ ఘనాలో లీనంకావడంవల్ల ఒకే తెగకు చెందిన "ఈవీ"జాతి ప్రజలు కొందరు ఘనా దేశంలోను, మరికొందరు టోగో రిపబ్లిక్‌లోను భాగమైపోయి వారిలో రాజకీయమైన అనైక్యతకు దారితీసిందని టోగో ప్రభుత్వం అభిప్రాయం. "ఈవీ" తెగ ప్రజలందరికి ఐక్యపరిపాలన క్రిందకు రావలెనని టోగో రిపబ్లిక్ ఆందోళన సాగిస్తూ వచ్చింది.

ఈ ఆందోళనకు వ్యతిరేకంగా ఘనా ప్రభుత్వం, టోగో రిపబ్లిక్ తమ దేశములో విలీనం కావలసిందిగా సలహా ఇస్తూ వచ్చింది. మొదటి ప్రెసిడెంట్ ఎన్‌క్రుమా టోగోలాండు ఘనాలో లీనమై పోవాలని కోరుతున్నారు. కాని 1960 లో టోగోలాండు స్వతంత్ర దేశంగా రూపొందగానే ఈ వాదనను విరాకరించి, టోగో తాను సర్వతంత్రస్వతంత్ర రాజ్యంగా ఉండాలని నిశ్చయించుకొన్నది. గడచిన రెండు సంవత్సరాల నుంచి ఈ భేదాభిప్రాయాలు రెండుదేశాలకు మధ్య తీవ్రమైన మనస్పర్థలు కలిగించాయి. ఘనా నుంచి వచ్చిన రాజకీయ నిర్వాసితులకు చాలా మందికి టోగో ప్రభుత్వం ఆశ్రయం కల్పించింది. ఆశ్రయిగానే టోగో ప్రభుత్వ వ్యతిరేకులెందరికో ఘనా ప్రభుత్వం ఆశ్రయ మిచ్చింది. దీ వల్ల రెండు దేశాల మధ్య వైషమ్యాలు బాగా పెరిగి పోయాయి. ఘనా ప్రెసిడెంటు ఎన్‌క్రూమాపై ఉత్తర ఘనాలోను అక్రా స్టేడియంలోను జరిగిన రెండు హత్యాప్రయత్నాలలోను టోగో ప్రభుత్వ పాత్ర ఉన్నదని ఘనాకు అనుమానం.

ఒలింపియోపై టోగడ జరిగిన రెండు హత్యాప్రయత్నాలలోను ఘనా పాత్ర కొంత వున్నదని ఒలింపియో ప్రభుత్వం కూడా దారి తీయవచ్చు. అట్టి పరిస్థితులలో ఒలింపియోకు బావమరిది. ఈయన టోగో 'మన్‌రోవియా' మండలి సభ్యురాలుగాబట్టి నైజీరియాకూడా టోగోకు సహాయంగా యుద్ధంలోకి దిగాల్సివుంటుంది. అటు కాన బ్లాంకా కూటమి దేశాలు ఘనాకు అండగా యుద్ధంలోకి దిగాల్సివుంటుంది. ప్రెసిడెంటు ఒలింపియో హత్య దక్షిణాఫ్రికాలోని నైజీరియా, నియరా లియోన్, గినీ, లైబీరియా, దహోమీ దేశాలలో గొప్ప సంచలనం కలిగించింది. గినీ ప్రభుత్వం మూడు రోజులు దేశమంతటా విషాద కాలంగా ప్రకటించింది. దహోమీ ప్రభుత్వం ఈ విషయంలో ఘనాతో చేతులు కలిపిందని మొదట అనుమానాన్ని కలిగించినా, వెంటనే తేరుకొని సమస్య, నియంత్రత్వ విధానాలు, మూక ఈ హత్యాకాండను, రక్తపాతాన్ని తీవ్రంగా ఉమ్మడి అరెస్టులు, ఈ తిరుగుబాటుకు విమర్శించింది. పైగా ఒలింపియో మృత కారణమని విప్లవకారులు వివరించారు.

దేహాన్ని తన దేశంలో వున్న ఒలింపియో జన్మస్థానంలో ఖననం చేయడానికి కూడా దహోమీ ప్రభుత్వం అనుమతించింది.

తిరుగుబాటుదారుల ప్రభుత్వంలో ప్రధాన మంత్రిగా పదవీ స్వీకారం చేసిన నికోలస్ గ్రూనిట్‌జ్కీ యిప్పుడు హత్యకు గురియైన ప్రెసిడెంటు ఒలింపియో మంత్రివర్గంలోని ముగ్గురు తప్ప మిగతా వారందరు నిర్బంధంలో వున్నట్టున్నారు. పాత మంత్రివర్గంలోని ఏడుగురు మంత్రులలో, పనటిన్, నోకటుఖలి అను యిద్దరు మంత్రులను మాత్రం క్రొత్త ప్రధాని నికోలస్ గ్రూనిట్‌జ్కీ తన మంత్రివర్గంలో చేర్చుకున్నారు. టోగో సోషలిస్టు అసెంబ్లీ అధ్యక్షుడు దహోమీకి పారిపోయినట్టు వార్తలు వచ్చాయి. గినీ ప్రెసిడెంటు టోగో గినీల మధ్య సంమీకరణ వాన్ని ప్రకటిస్తూ, ఈ దారుణ కార్య జరిపిన వారు ఆఫ్రికా రాజ్యాల ఐక్యతకే పరమ శత్రువులని చెప్పారు. ఇతర రాజ్యాలు జోక్యం కలిగించుకోలేదు కనుక, ఫ్రాన్సు ప్రస్తుత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏమీ కార్య తీసుకోవలసిలేదని ప్రకటించింది. టోగోకు, ఫ్రాన్సుకు మధ్య ఒక సైనిక ఒడంబడిక వున్నది. కాని ఫ్రెంచి సైన్యాలేవీ టోగోలో వుండవు. విదేశాలచే దురాక్రమణకు గురియైనప్పుడు, టోగో ప్రభుత్వం కోరికపైనాని, ఫ్రాన్సు సైనికశైక్షణ దళాలే వుండి మనకనేక విధాల ఆపలుగా నున్న ఆఫ్రికా ప్రజలకు యిక ముందైనా రాజకీయ సుస్థిరత్వం, శాంతి పూర్తిగా మూసివేయబడ్డాయి. కొంతకాలం భద్రతలు లభిస్తాయని ఆశిద్దాము.

రాజధానిలో మేజర్ కె. ఎన్. రావు

హైదరాబాద్ లేఖ

రాష్ట్ర వైద్యశాఖాధిపతి మేజరు కె. ఎన్ రావు గారు గత వారం పదవీ విరమణ చేసి ఢిల్లీవెళ్ళారు. అఖిలభారతస్థాయిలో "అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్" నూతన పదవీ స్వీకారం వచ్చే వారం చెయ్యబోతున్నారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యులు మొన్న మంగళవారం నాడు, రాజధానిలో ఒక సభ ఏర్పాటుచేసి మేజరు రావుగారికి "వీడ్కోలు పత్రం" సమర్పించారు. వైద్యానికి రావుగారు, రాష్ట్రంలో చేసిన సేవలను అందులో ఉగ్గడించారు.

ఆంధ్ర రాష్ట్రం 1953 అక్టోబర్‌లో ఏర్పడినప్పుడు, ఆంధ్రులకు అయిదు వందల మంది ప్రభుత్వ డాక్టర్లు మాత్రమే వుండేవారు అప్పుడు వైద్య శాఖాధిపత్యం స్వీకరించిన మేజర్‌రావు దాదాపు ఎనిమిది సంవత్సరాలకాలంలో వీరి సంఖ్యను మూడు వేలకు పెంచారు

శిక్షణ సౌకర్యాలలోను, పరిపాలనా యంత్రాంగంలో కూడా, వైద్యశాఖను బహుముఖాలలో విస్తృతి చేశారు మేజర్ రావు ఎనిమిది వైద్య కిశాలలలో ప్రతిమేటా 850 మంది విద్యార్థులు ప్రవేశించడానికి సౌకర్యాలు కల్పింపబడ్డాయి "పోస్టు గ్రాడ్యుయేట్ స్టడీస్" లో మిగిలిన రాష్ట్రాలకంటె మన రాష్ట్రం పరిణామంగా పురోగమిస్తున్నది.

గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక వైద్య సౌకర్యాలు కల్పించి, భవిష్యత్తులో వైద్య సౌకర్యాలు విస్తృతి చెందడానికి మేజరు రావు పునాదిరాయి వేశారు.

రాష్ట్ర వైద్యశాఖను శక్తివంతం చేసి, మారుమూల గ్రామప్రాంతాలకు కూడా, ఆధునాతన చికిత్స అందడానికి వీలుగా, ఒక బృహత్ప్రణాళికను తయారు చేసి, రావుగారు ప్రభుత్వానికి సమర్పిస్తున్నారు అఖిల భారత స్థాయిలో పై అంతస్తులో వున్నవారి సహాయం ఎల్లప్పుడురాష్ట్రానికి లభిస్తూనే వుంటుందని హామీ ఇచ్చారు

* * *

మేజర్ కామరాజు నరసింహారావుగారి స్వస్థలం బాపట్ల ఇదే నెలలో 1907 సంవత్సరంలో ఆయన జన్మించారు

1928 లో మదరాసు మెడికల్ కాలేజీలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై ఆ సంవత్సరపు అత్యుత్తమ విద్యార్థిగా "జాన్‌స్టన్ మెడల్"ను పొందారు.

గత ప్రపంచ సంగ్రామంలో సింగపూర్ యుద్ధ రంగంలో ఆయన పని చేశారు. అప్పుడే ఆయనను యుద్ధబైదీగా జపాను వారు పట్టుకొనడం జరిగింది.

క్షయవ్యాధి నివారణ, చికిత్సలలో పరిశోధనలు చేసి విశ్వవిఖ్యాతి గాంచిన నైపుణ్యాన్ని మేజర్ రావు సంపాదించుకున్నారు. అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలో ఈ విషయాలలో ఆయన ప్రముఖపాత్ర వహిస్తున్నారు

అనేకమార్లు విదేశాలలో పర్యటన చేశారు "సాంఘిక వ్యవస్థలో వైద్య యంత్రాంగం" అనే విషయంమీద ప్రత్యేకమైన పరిశీలన తమ పర్యటనల ద్వారా జపాన్ యాచ్చారత దేశానికి ఈ విషయంపై ఒక అమూల్య గ్రంథాన్ని రావుగారు అందించారు

* * *

మేజర్ రావు ప్రథమంగా కాకలుతీరిన మహా యోధుడు తన ఈ ప్రావీణ్యతకి, పరిపాలనాదక్షతలోని మెలకువలను మేళవించి, ఆంధ్రుల వైద్య శాఖను పటిష్ట సౌధాలతో ఆయన నిర్మాణం చేశారు అభివృద్ధి కోసం ఒక బృహత్తర ప్రణాళికను తయారు చేసి ఆచరణకు అప్పచెబుతున్నారు

దీర్ఘకాలంగా తనకు సహకరులుగా పనిచేసిన డాక్టర్ తాహిరాలు రాష్ట్ర బాధ్యతలు అప్పచెప్పి రావుగారు ఢిల్లీ వెళ్ళారు

తెలుగులో వైజ్ఞానిక ఉపన్యాసాలు

రాజధానిలో తెలుగు భాషా సమితి ఆధ్వర్యంలో వైజ్ఞానిక విషయాలను గురించి ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానం ఆలంకరించిన ఆంధ్రజాతీయ సెమినార్. భారత దేశంతో ప్రారంభమై ఆసియా, ఆఫ్రికా దేశాలు స్వాతంత్ర్యం సంపాదించుకొనుట ఆరంభించినప్పటి నుంచి గత 15 సంవత్సరాలలో క్వేకర్లసంస్థ దక్షిణాసియాలో మూడు సెమినార్లు-సింగపూర్, టోకియో, కొలంబోలలో-నిర్వహించింది. ఇప్పుడు మద్రాసులో జరిగింది నాల్గవది.

నన్ను ఈ సెమినార్‌లో పాల్గొనమని కోరుతూ "క్వేకర్ సెంటర్" నుంచి ఆహ్వానం వచ్చినప్పుడు నేను ఆశ్చర్యపోయాను. ఎందుకంటే క్వేకర్లు క్రైస్తవులలో బాగా మత విశ్వాసం గలవారు. నేను నాస్తికుడిని. ఈ విషయం నేను వారికి ముందుగానే వ్రాశాను. నాస్తికత్వం గురించి కూడా నే నక్కడ చెప్పవచ్చునుటూ నన్ను రమ్మన్నారు. ఇది నాకు సంతోషం కలిగించింది.

సెమినారు తాంబరం క్రిస్టియన్ కాలేజి లోని "వెలెయూర్ హాల్" (హాస్టల్)లో ఏర్పాటు చేయబడింది. బస, భోజనం, సమావేశాలు, వినోద కార్యక్రమాలు-అన్నీ అక్కడే. ఆస్ట్రేలియా, ఫిలిప్పైన్సు, జపాన్, సింగపూర్, మలయా, థాయిలాండ్, సిలన్, పాకిస్తాన్, ఇరాన్, రష్యా, పోలండ్, టాంగాన్యికా, ఉత్తర రొడీషియా, అమెరికా ఇండియా దేశాలనుంచి 52 మంది పాల్గొన్నారు. వీరంతా 20-30 సంవత్సరాల మధ్య వయస్సుగలవారు అందులోను 20-25 సంవత్సరాల మధ్య వయస్సు గలవారే ఎక్కువ. ఈ 52 మందిలో 19 మంది యువతులు. మొత్తం వచ్చినవారిలో సగంమంది విశ్వవిద్యాలయాలలో విద్యార్థులుగ ఉన్నారు

ఈ సెమినారులో చర్చించుటకు ముఖ్య విషయంగా "హింసాయుత చర్యలకు దిగకుండా నేటి ప్రపంచంలోని సంకట స్థితిని పరిష్కరించగలమా?" అనే సమస్యను పెట్టారు. దీనిని ప్రధానంగా పెట్టుకుని మిగిలిన విషయాలన్నీ దీనికి అన్వయించి చర్చించారు.

సెమినారులో అమెరికన్ శాంతి వాది, ప్రపంచ శాంతిసేన అధ్యక్షులలో ఒకరు అయిన శ్రీ ఎ. జె. మస్టీ ప్రారంభోపన్యాసం చేశారు. శాంతియుతంగా సమస్యలు పరిష్కరించు విధానాల కొరకు ప్రపంచం అంతా భారతదేశం వైపు చూస్తోందని, గాంధీజీనాయకత్వంవల్ల భారతదేశం ప్రత్యేక ప్రతిష్ఠను సంపాదించుకుందని, నేటి విజ్ఞాన యుగంలో హింస అనాగరికమైందని, అహింసాయుత విధానాలలోనే ప్రపంచ భవిష్యత్తు ఉందని శ్రీ మస్టీ అన్నారు. సెమినారులో రోజూ ఒక వక్తవచ్చి ఒక ప్రత్యేక విషయంపై ఉపన్యాసమిచ్చేవారు తత్పశ్చాత్ సభికులు ఆ వక్తతో ప్రశ్నలు వేసి చర్చించేవారు. తత్పశ్చాత్ సభికులు నాలుగు గ్రూపులుగా విడిపోయి ప్రతిరోజూ అనాది వక్త తమకు నచ్చిన అంశాలపై కూలంకషంగా చర్చించి తమ తమ అభిప్రాయాలు తెలిపేవారు ఈ విధంగా ప్రతి విషయం మీద ఒకరి నొకరు అర్థం చేసుకొనుటకు అవకాశం ఏర్పడేది. మాకు ఉపన్యాసకులుగా వచ్చినవారు శ్రీయుతులు రాజాజీ, ప్రపంచ జనాభా శాస్త్ర విపుణుడు డాక్టర్ చంద్రశేఖర్, మద్రాసు విశ్వవిద్యాలయ ఆర్థిక శాస్త్ర ఆచార్యులు ప్రొఫెసర్ షణ్ముగసుందరం, ఢిల్లీలో అరబ్ లీగ్ ప్రతినిధి డాక్టర్ మహ్మద్, శ్రీలంక సమసమాజ పార్టీ నాయకుడు, ఆదేశ పార్లమెంటు సభ్యుడు అయిన కోల్విన్-ఆర్-సిల్వా, మద్రాసు విశ్వవిద్యాలయ తత్వశాస్త్ర ఆచార్యులు ప్రొఫెసర్ మహాదేవన్, "హిందూ" పత్రిక సహాయ సంపాదకుడు వి కె. నరసింహన్, క్వేకర్ సంస్థ దక్షిణ ఆసియా శాఖ డైరెక్టరు రస్సెల్ జాన్సన్, మద్రాసు క్రిస్టియన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దేవనేశన్, శ్రీమతి మార్జరీ సైక్సు.

సెమినారు 14 రోజులూ ప్రతి విషయాన్ని సెమినారులో పాల్గొనే వారే నిర్ణయించేవారు దీనికిగాను కార్యక్రమ నిర్ణయసమితి, పబ్లిసిటీ సమితి, రిక్రియేషన్ సమితి అని మూడు కమిటీలు, కొంత మంది సభ్యులతో ఒక స్టీరింగు కొన్నిలు ఏర్పడ్డాయి. సెమినారులో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఈ కమిటీలలో ఏదో ఒక దానిలో తప్పనిసరిగా సభ్యుడై వుండేవారు. రోజూ ఒక అరగంటసేపు అందరూ సమావేశమై క్రింటటి దినం జరిగిన ప్రతి విషయాన్ని సమీక్షించేవారు. భవిష్యత్తుకు అనుభవం మీద మార్పులుంటే సూచించేవారు. ఇది చాలా మంచి పద్ధతి.

ఒక ప్రక్క సీరియస్‌గా తీవ్రమైన చర్చలలో మెదడు పేడెక్కితే మరో ప్రక్క రోజూ కొంత సమయం కులాసాగా గడపుటకు ఆటలు, వినోద కార్యక్రమాలు వుండేవి ఆటల్లో వాలీబాల్, బేస్‌బాల్, టేబుల్ టెన్నిస్ ఆడేవాళ్ళం ఆటలు ఆడకం అందరూ రాబోయిన "టీమ్ స్పిరిట్" కొరకు అందరం పాల్గొని నేర్చుకునే వాళ్ళం. శాంతి-స్నేహాలను, వివిధ దేశాల మధ్య సమానత్వాన్ని తెలిపే కొన్ని చిన్న చిన్న సినిమాలను ప్రదర్శించేవారు. వివిధ దేశాల ప్రజలు తమ తమ దేశాల పాటలు పాడి నృత్యాలు ప్రదర్శించేవారు రెండుసార్లు తమ తమ దేశాల జాతీయగీతాలు పాడారు. ఇక్కడ చాలా విచారకర విషయం ఏమంటే కొన్ని దేశాల ప్రతినిధులకు తమ తమ జాతీయ గీతాలు రావు. ఇవి చెప్పుకొనుటకు వారు చాలా సిగ్గుపడ్డారు. ఎవరైనా మరోదేశ వెళ్ళారంటే వారి జాతీయగీతం పాడమని సహజంగా అడుగుతారు. అందుచేత ప్రతి

[మిగతా రేవ పేజీలో]

"వసుధైక కుటుంబకమ్"

—మదరాసులో రెండు వారాల గోష్ఠి

ఈ మధ్య శాంతివికేషన్‌లో మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ, "మనకు చైనా ప్రభుత్వం అనుసరిస్తున్న చెడు విధానాలతోనే కాని, చైనా ప్రజలతో వైరం లేదు" అని చాల చక్కగా చెప్పారు. మనం స్వాతంత్ర్యోద్యమం సాగిస్తున్నప్పుడు "బ్రిటిష్ సామ్రాజ్యవాదంతో మనం పోరాడుతున్నాం గాని, బ్రిటిష్ ప్రజలతో స్నేహ, సౌభ్రాత్రాలనే కాంక్షిస్తున్నాము" అని గాంధీజీ పదే పదే చెప్పేవారు. దేశాలమధ్య సంబంధాలు చక్కగాలేని సమయంలోనే ఈవిధంగా ప్రపంచప్రజల ఐక్యతను చాటుతున్నప్పుడు ప్రపంచ ప్రజలు సన్నిహితంగా రావలసిన

"లవణం"

అవసరం ఎంత ఉందో వేరే చెప్పనవసరం లేదు.

ఎంత శత్రువులైనా ప్రక్క ప్రక్కనే ఉంటే పలకరించుకోక తప్పదు. ఎంత వైరుధ్యులైనా కలిసిమెలిసి ఉంటే ఒకరిలోని మంచితనం మరొకరు గుర్తించకపోరు. అసలు మనుషులు కులం, మతం, భాష, ప్రాంతం, దేశం, పార్టీ, సిద్ధాంతంపేర గిరిగీసుకుని అడ్డుగోడలు కట్టుకుని కూర్చుంటున్నారు కనుకనే ప్రపంచంలో ప్రతిష్టంభన, ఉద్రిక్తత ఎక్కువగా ఉన్నాయి ఈ అడ్డుగోడలను పగలగొట్టి మనుషులు పరస్పరం కలవడం ప్రారంభిస్తే 'ఏకప్రపంచం' అనే వినాదాన్ని ఆచరణలోకి తేగలుగుతాము. "వసుధైక కుటుంబకమ్" అనే ఆదర్శానికి సన్నిహితంగా చేరగలుగుతాము అసహ్యతలు, అనుమానాలు తొలగించుకుని అనురాగం పెంపొందించుకోగలుగుతాము. ఒకర్ని ఒకరు అర్థం చేసుకుంటే, ఒకరి కష్టసుఖాలు మరొకరు తెలుసుకుంటే పరస్పరం సానుభూతిని, సహకారాన్ని పెంపొందించుకుంటాము. అప్పుడు హింస నుంచి అహింసకు, అసత్యంనుంచి సత్యానికి అజ్ఞానంనుంచి విజ్ఞానానికి, ద్వేషంనుంచి ప్రేమకు, చీకటినుంచి వెలుగుకు ప్రయాణిస్తాము. సాహిత్య సంస్కృతుల్లో, జ్ఞాన విజ్ఞానాల్లో, ఆచార వ్యవహారాలలో ఇచ్చిపుచ్చుకుంటాము.

మానవులను ఉత్తమ మానవులుగా తయారుచేయుటకుగాను వైద్యరంగల వారిని ఒక చోట చేర్చి సహజీవనానికి, సహచింతనానికి అవకాశం కలుగజేయుటలో ప్రభుత్వాలేకాక ఎన్నో సంస్థలు, ఎందరో వ్యక్తులు కూడా తోడ్పడుతున్నారు. ఇట్టి ప్రయత్నాలలోనే ఒకటి ఈ మధ్య డిసెంబరు 19 నుంచి జనవరి ఒకటి వరకూ మదరాసులో ఏర్పరచిన అంతర్జాతీయ సెమినార్. భారతదేశంతో ప్రారంభమై ఆసియా, ఆఫ్రికా దేశాలు స్వాతంత్ర్యం సంపాదించుకొనుట ఆరంభించినప్పటి నుంచి గత 15 సంవత్సరాలలో క్వేకర్లసంస్థ దక్షిణాసియాలో మూడు సెమినార్లు-సింగపూర్, టోకియో, కొలంబోలలో-నిర్వహించింది. ఇప్పుడు మద్రాసులో జరిగింది నాల్గవది.

నన్ను ఈ సెమినార్‌లో పాల్గొనమని కోరుతూ "క్వేకర్ సెంటర్" నుంచి ఆహ్వానం వచ్చినప్పుడు నేను ఆశ్చర్యపోయాను. ఎందుకంటే క్వేకర్లు క్రైస్తవులలో బాగా మత విశ్వాసం గలవారు. నేను నాస్తికుడిని. ఈ విషయం నేను వారికి ముందుగానే వ్రాశాను. నాస్తికత్వం గురించి కూడా నే నక్కడ చెప్పవచ్చునుటూ నన్ను రమ్మన్నారు. ఇది నాకు సంతోషం కలిగించింది.

సెమినారు తాంబరం క్రిస్టియన్ కాలేజి లోని "వెలెయూర్ హాల్" (హాస్టల్)లో ఏర్పాటు చేయబడింది. బస, భోజనం, సమావేశాలు, వినోద కార్యక్రమాలు-అన్నీ అక్కడే. ఆస్ట్రేలియా, ఫిలిప్పైన్సు, జపాన్, సింగపూర్, మలయా, థాయిలాండ్, సిలన్, పాకిస్తాన్, ఇరాన్, రష్యా, పోలండ్, టాంగాన్యికా, ఉత్తర రొడీషియా, అమెరికా ఇండియా దేశాలనుంచి 52 మంది పాల్గొన్నారు. వీరంతా 20-30 సంవత్సరాల మధ్య వయస్సుగలవారు అందులోను 20-25 సంవత్సరాల మధ్య వయస్సు గలవారే ఎక్కువ. ఈ 52 మందిలో 19 మంది యువతులు. మొత్తం వచ్చినవారిలో సగంమంది విశ్వవిద్యాలయాలలో విద్యార్థులుగ ఉన్నారు

ఈ సెమినారులో చర్చించుటకు ముఖ్య విషయంగా "హింసాయుత చర్యలకు దిగకుండా నేటి ప్రపంచంలోని సంకట స్థితిని పరిష్కరించగలమా?" అనే సమస్యను పెట్టారు. దీనిని ప్రధానంగా పెట్టుకుని మిగిలిన విషయాలన్నీ దీనికి అన్వయించి చర్చించారు.

సెమినారులో అమెరికన్ శాంతి వాది, ప్రపంచ శాంతిసేన అధ్యక్షులలో ఒకరు అయిన శ్రీ ఎ. జె. మస్టీ ప్రారంభోపన్యాసం చేశారు. శాంతియుతంగా సమస్యలు పరిష్కరించు విధానాల కొరకు ప్రపంచం అంతా భారతదేశం వైపు చూస్తోందని, గాంధీజీనాయకత్వంవల్ల భారతదేశం ప్రత్యేక ప్రతిష్ఠను సంపాదించుకుందని, నేటి విజ్ఞాన యుగంలో హింస అనాగరికమైందని, అహింసాయుత విధానాలలోనే ప్రపంచ భవిష్యత్తు ఉందని శ్రీ మస్టీ అన్నారు. సెమినారులో రోజూ ఒక వక్తవచ్చి ఒక ప్రత్యేక విషయంపై ఉపన్యాసమిచ్చేవారు తత్పశ్చాత్ సభికులు ఆ వక్తతో ప్రశ్నలు వేసి చర్చించేవారు. తత్పశ్చాత్ సభికులు నాలుగు గ్రూపులుగా విడిపోయి ప్రతిరోజూ అనాది వక్త తమకు సంపూర్ణ కూలంకషంగా చర్చించి తమ తమ అభిప్రాయాలు తెలిపేవారు ఈ విధంగా ప్రతి విషయం మీద ఒకరి నొకరు అర్థం చేసుకొనుటకు అవకాశం ఏర్పడేది. మాకు ఉపన్యాసకులుగా వచ్చినవారు శ్రీయుతులు రాజాజీ, ప్రపంచ జనాభా శాస్త్ర విపుణుడు డాక్టర్ చంద్రశేఖర్, మద్రాసు విశ్వవిద్యాలయ ఆర్థిక శాస్త్ర ఆచార్యులు ప్రొఫెసర్ షణ్ముగసుందరం, ఢిల్లీలో అరబ్ లీగ్ ప్రతినిధి డాక్టర్ మహ్మద్, శ్రీలంక సమసమాజ పార్టీ నాయకుడు, ఆదేశ పార్లమెంటు సభ్యుడు అయిన కోల్విన్-ఆర్-సిల్వా, మద్రాసు విశ్వవిద్యాలయ తత్వశాస్త్ర ఆచార్యులు ప్రొఫెసర్ మహాదేవన్, "హిందూ" పత్రిక సహాయ సంపాదకుడు వి కె. నరసింహన్, క్వేకర్ సంస్థ దక్షిణ ఆసియా శాఖ డైరెక్టరు రస్సెల్ జాన్సన్, మద్రాసు క్రిస్టియన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దేవనేశన్, శ్రీమతి మార్జరీ సైక్సు.

సెమినారు 14 రోజులూ ప్రతి విషయాన్ని సెమినారులో పాల్గొనే వారే నిర్ణయించేవారు దీనికిగాను కార్యక్రమ నిర్ణయసమితి, పబ్లిసిటీ సమితి, రిక్రియేషన్ సమితి అని మూడు కమిటీలు, కొంత మంది సభ్యులతో ఒక స్టీరింగు కొన్నిలు ఏర్పడ్డాయి. సెమినారులో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఈ కమిటీలలో ఏదో ఒక దానిలో తప్పనిసరిగా సభ్యుడై వుండేవారు. రోజూ ఒక అరగంటసేపు అందరూ సమావేశమై క్రింటటి దినం జరిగిన ప్రతి విషయాన్ని సమీక్షించేవారు. భవిష్యత్తుకు అనుభవం మీద మార్పులుంటే సూచించేవారు. ఇది చాలా మంచి పద్ధతి.

ఒక ప్రక్క సీరియస్‌గా తీవ్రమైన చర్చలలో మెదడు పేడెక్కితే మరో ప్రక్క రోజూ కొంత సమయం కులాసాగా గడపుటకు ఆటలు, వినోద కార్యక్రమాలు వుండేవి ఆటల్లో వాలీబాల్, బేస్‌బాల్, టేబుల్ టెన్నిస్ ఆడేవాళ్ళం ఆటలు ఆడకం అందరూ రాబోయిన "టీమ్ స్పిరిట్" కొరకు అందరం పాల్గొని నేర్చుకునే వాళ్ళం. శాంతి-స్నేహాలను, వివిధ దేశాల మధ్య సమానత్వాన్ని తెలిపే కొన్ని చిన్న చిన్న సినిమాలను ప్రదర్శించేవారు. వివిధ దేశాల ప్రజలు తమ తమ దేశాల పాటలు పాడి నృత్యాలు ప్రదర్శించేవారు రెండుసార్లు తమ తమ దేశాల జాతీయగీతాలు పాడారు. ఇక్కడ చాలా విచారకర విషయం ఏమంటే కొన్ని దేశాల ప్రతినిధులకు తమ తమ జాతీయ గీతాలు రావు. ఇవి చెప్పుకొనుటకు వారు చాలా సిగ్గుపడ్డారు. ఎవరైనా మరోదేశ వెళ్ళారంటే వారి జాతీయగీతం పాడమని సహజంగా అడుగుతారు. అందుచేత ప్రతి

కుష్ఠువుల డాక్టర్ గారి రాక!

మా డాక్టరుగారగు వైద్యశ్రీ
గ్రంధే రఘురాము గుప్తగారు
ఈ క్రింద వివరింపబడిన ప్రకారము పర్యటించెదరు

ప్రొద్దుటూరు, చిత్తూరు, తిరుపతి, నెల్లూరు, విజయవాడ. రాజమండ్రి, వాల్తేరు, బరంపురం, తుని, వరంగల్, హైదరాబాద్, నిజామాబాదు. అనంతపురం పట్టణములకు రాక !!!

1-2-63 శుక్రవారం
ఉ॥ 8 గం. నుండి పగలు 12 గం. వరకు
వరకు జాని లాడ్జ్, హోమన్ పేట, శివశంకర్ ఆయిల్‌మిల్స్ ఎదురుగ, ప్రొద్దుటూరు.

2-2-63 శనివారము
ఉ. 8 గం నుండి 12 గం. వరకు
రూమ్ నెం. 7, మోహన్‌లాడ్జి, (బస్ స్టాండులో) చిత్తూరు.

3-2-63 ఆదివారము
ఉ. 8 గం. నుండి సా. 4 గం. వరకు
డాక్టర్ ఆర్. గోప

గ్రంథావలోకనం

నేటి మన వీరోచిత సాహిత్యం

ఈ మధ్యనే, రాజమహేంద్రవరములో జరిగిన రచయితల సమావేశంలో ముచ్చటిస్తూ, మంత్రి శ్రీ బెజవాడ గోపాల రెడ్డి ఇలా అన్నారట

"సరిహద్దు సంఘర్షణను గురించి ఉర్దూ వంజాబీ మరాఠీ, హిందీ, బెంగాలీ రచయితలు ఉత్తేజకరమయిన సాహిత్య నిర్మాణం చేశారు కాని తెలుగు రచయితలు చేయలేదు," అని ఈ మాటలను సవాలుగా భావిస్తూ, ఏ విషయాన్ని గురించి బాగా పూర్తిగా ధర్మాహమాటంగా మాట్లాడలేరు అనే పేరు గణించిన ప్రఖ్యాత రచయిత మన కాళోజీ నారాయణరావు ఇలా అంటున్నారు

'తెలుగులో ఉత్తేజకరమైన రచనలు రాలేదా? లేక, వచ్చిన రచనలు మంత్రివర్యుల

ఆచంట జానకిరామ్

దృష్టికి రాలేదా? మొదటిమాట నిజమైతే, ఆంధ్ర రచయితలకు సిగ్గుచేటు రెండో మాట నిజమైతే మంత్రిగారిమాట మన రచయితలకు ఇన్సల్ట్!" అని.

ఉత్తేజ ప్రగల్భాలు పల్కడమే తమ స్వభావం కాదని చూపిస్తూ, కాళోజీ తమ ఉత్తేజకర రచనల పుస్తక రూపకంగా వెల్లడి చెయ్యడం వారి వాదనకు మరింత బలాన్నిస్తుంది "తుదివిజయం మనది నిజం" అనే కావ్య సంపుటిలో నా వంటి వా వి నైతం ఉత్తేజకరచే కావ్యప్రశస్తి ఉన్నది. "నా వంటి వాణిని" అని ఎందుకంటున్నాను అంటే నా అనుభవంలో, ప్రచార సాహిత్యంలో తరచుగా సాహిత్యపు పాలు లోపిస్తూ ఉండడం వల్ల, అటువంటి రచనల సమ్ము ఎక్కువగా కరల్చవు కాని, కాళోజీ వారి పంక్తులు

అది ఏమిటి, ఆ
నందీశ్వరు గంగదోలు నిండ
రక్తపు వారలు!

తదితేవరికి, నేమ ఏమో ఏమో ఐపోయాను జరిగిన సంఘటన ఇంత సమీపంగా రాలేదు, ఇదివరకు, నాకు అనడం ఏ మాత్రమూ అతిశయోక్తి కాదు ఇలాగే "భవాని కమకొలకుల నెత్తురు చుక్కలు" అనే మాటలున్నూ

ఏ మాత్రమూ ప్రయత్నం లేకుండా ఎంత సాఫీగా నడచిపోతుందో కాళోజీవారి కావ్యగానము

ఈనాడు
ఈనాడులో కృష్ణలు, సత్యలు
లేరను కుంటున్నాడు,
జాతిలో మసలం
పుట్టిందను కుంటున్నాడు
మన వర్తనవాని కా
త్రమ కలిగించింది.
వాని భ్రమను తొలగించాలి
ఆ భ్రమను తొలగించిన నాడే
మనకు దీపావళి
అందాకా మనకు ప్రతిరోజు
నరక చతుర్దశికి పూర్వదినం
కరోనోట, ఎంతో గంభీరంగా, మన జాతి నట్టుదలను ప్రకటిస్తాడు కవి

మాకు రణ విరమణ
నిన్ను పొలిమేర దాట
తన్నీ తరిమిన నాడే!
నలుబది నాలుగు కోట్ల
గొంతులు ఎలుగెత్తి నీవు
చేసిన రణ విరమణకు
ఇచ్చే సమాధానం ఇంతే
ముందు నడుపు దైటికి
మాక్‌మాహన్ గీత కావలిక
నడవవా! తన్ని దైటికి వస్తాం!
రోజూ మనం మాట్లాడుకునే భాషకు, ఈ చిన్ని చిన్ని మాటలలో, ఇంతటి ప్రభావమున్నదా, ఇలా ఇంతటి వీరరసమున్న తిల్లగలదా అనిపిస్తుంది కాళోజీవారి రచన చదువుతూంటే!

ఈ ఖండకావ్యము చివరి పంక్తులు
మానవజాతి శత్రువుల
జాబితాలో నీ పేరు
చేర్చబడక తప్పదు
నరహంతకుల నెడుర్కొని,
తుది విజయం సాధించి
మానవజాతి నిండుగౌరవం
మరోసారి నిలుపుకొనుట
మాకు తప్పదు

భావకవులు ఊరికే కలలు కంటూ ఉంటారనీ ప్రధానంగా కాల్పనిక జగత్తులోనే విహరిస్తూ, బాహ్య ప్రపంచాన్ని మరచిపోతారనీ ప్రసిద్ధి కాని నేటి వీరశివ పరిస్థితులు వారిని సైతము ఎలా మార్చివేయాలో వర్ణిస్తారు ఈ అభ్యుదయ రచయిత, ఇలా

అష్టపదుల జావళుల
ఆలాపన మాని నేడు
గళము కదర జాడు దుని
కళల బూని పాడుచుండ
కలము కుంచె కులము వారు
కామిని చేలాంచలముల
కదలించెడి దొంగచాటు
కలలే చిత్రిస్తారా?
వాల్జడలో నల్లతాచు
వాలకమును కను కనులకు
ప్రాకారము ప్రాకివచ్చు
పన్నాగము లగుపడవా?
శతకరుని నిన్నటు
చెరగించెడి మాంత్రికులు
శివుని కొపరు కంటిలోన
చిచ్చును రగిలింపలేరా!!

ఇటువంటి రచనలో అందాకి అందమూ ఉంది పొడుపుకి పొడుపుమూ ఉంది రెండుగా ఇది నిజంగా ఉత్తేజకరమైన రచన ఈనాడు వెలువడుతున్న అసంఖ్యాకములైన పద్య రచనలలో కనుపించని సాహిత్య సౌరభమూ ప్రబోధన శక్తి ఉన్నవి ఈ "తుది విజయం మనది, నిజం!" అనే గ్రంథములో మన ప్రభుత్వము ఈ గ్రంథాన్ని చేబట్టి కొన్ని లక్షల ప్రతులు ప్రచురించి తద్వారా ఊరూరు వాడవాడ యుద్ధ ప్రచారము చేయిస్తె చాలా బాగుంటుంది.

విముక్తి

"చైనా ఇండియా సరిహద్దు పోరాటం" ఇతివృత్తంగా నవల ఈ గ్రంథము రచయిత శ్రీ మాధురీ లక్ష్మణ్ ఇలా అంటారు "ఈ నవలకు పేరుకు ఒక కథా నాయకుడు ఉన్నా, మిగిలా వారు కూడా అతనికి మించిన త్యాగశీలురు ఈ భావోద్దీపన భారత దేశంలో విప్లవంలాగా ఇంకా పెల్లగిలి రావాలని, దేశం అజేయమై వెలగాలి శత్రువినాశం కావాలని నా ఆకాంక్ష అందుకే ఈ ప్రయత్నం." అని సంపాదకుల ఉద్దేశంలో "విరాళ, విప్పుహాలతో ఉన్న యువతరానికి ధైర్యం కలిగించి గుండె దిటవు పర్చు కొని దీక్షగా పని చేయించటానికి ఈ నవల ఉపయోగ పడుతుంది" ఈ నవలను నార్ల వెంకటేశ్వరరావు ఆవిష్కరించడము ఉత్తమమయిన ఈ ఉద్దేశాన్ని మరింత బలపరిచినది

'నన్ను పిలిచింది'

జాతీయ రక్షణ విధికి సమర్పించబడిన ఈ నవలనురచించినయువరచయిత శ్రీనిమకొండ నాగరాజు 'స్వాతంత్ర్య రక్షణ పోరాట సమరంలో నాకు బదులుగా ప్రాణ అర్పించారు వాళ్ళు" అంటూ ఈ ఉత్తేజకర రచనను నేటి మన యుద్ధవీరులకు అంకితముగా సమర్పించి ధన్యుడైనాడు శ్రీ నాగరాజు ఆసలే ఆ శేషపడు దైన రచయిత వీరు దేశానికి హరత్తుగా సంభవించిన ఉపద్రవం ఆయన్ని విపరీతంగా కదల్చివేసింది "ఏదో ఏదో చెయ్యాలి వెంటనే, ఏమిస్తమైన ఆలస్యం కక, మ చుకొండపైకి జేరి, శత్రువులను హతమార్చాలి" అనే ఉద్వేగభావము ఇతని ఆత్మనుండి ప్రసరిస్తూ ఇతను సృష్టించిన పాత్రలను పూర్తిగా కమ్మివేసింది వారిని మహత్తరమైన కృషికి పురికొల్పింది

'భారత విజయం'

నేటి ఎశేష పరిస్థితులను నాటకరూపంగా వస్తువుగా చేశారు ఈ గ్రంథములో శ్రీజనులను వేంకటేశ్వర్లు సమకాలీన వ్యక్తులు, వారూ మన రాష్ట్రపతి, మన ప్రధానమంత్రి అంటివారు, రంగస్థలము పైకివచ్చి, జాతికి గొప్ప ప్రబోధము కలిగించడమే ఇప్పుడు మనకున్న రంగస్థల నాటకాలతోనూ నటబృందముతోనూ కష్టసాధ్యమే ఐనా, అసాధ్యము మాత్రము కాదు ఎవరైనా ఉత్సాహవంతులు ఇటువంటి ఉత్తమ కార్యానికి పూనుకుంటే ఈ దృశ్య కావ్యము ఎంతైనా ఉపయోగపడగలదు.

వెన్నుపోటు

ఇదివరలో అంటే ఒక్క నెల రోజుల క్రితమే "ఆవేదన" అనే వీర రసప్రధాన కావ్యాన్ని రచించి, ఆ రచన అమ్మకము ద్వారా లభించిన నూటపదార్లను జాతీయ రక్షణ నిధికి సమర్పిస్తూ, పైటనే పరోక్ష రచనకు పూనుకున్న సల్లూరి వేంకట రత్నమాచార్యులు అభినందనీయులు ఈ రచన కూడా అంతటి ఆదరాన్ని పొందుకుందని మనము ఆశించవచ్చును.

యుగపురుషుడు వీరేశలింగం

సమకాలిక వీరోచిత సాహిత్యాన్ని పరిశీలిస్తూ, కందుకూరి వీరేశలింగ మహావీరుని గురించి ప్రస్తావించడము అప్రస్తుతముకాదు. ఆయనా మరో రంగంలో యోధానుయోధుడు. నాటి అజ్ఞానతిమిర సమూహాలతో విధి విరామం లేకుండా పోరుసల్పిన వీరేశలింగము ఆంధ్రజాతికి చిరస్మరణీయుడు వారిని గురించిన ఈ విశేష సంచిక చాలా చక్కగా అమరినది. మన సాహిత్య ప్రపంచంలో పేరు పొందిన వారు పలువురు వారి దివ్య స్మృతికి పూజా పుష్పములను సమర్పించారు, ఈ గ్రంథములో వార్ల వెంకటేశ్వరరావు తమ వ్యాసములో ఇలా వ్రాశారు:

'ఒక కొత్తత్రోవ, లోకాంతరవాసి మళ్ళీ వెనక్కి తిరగడమనేది వీరేశలింగ నిఘంటువులోలేదు ఆయనకు ముందుకు నడవడం మాత్రమే తెలుసు బయలుదేరినప్పుడే, తన ప్రయాణము బహుదూరమనీ, కష్టతరమనీ, ఎన్నో ప్రతిబంధకాల్ని ఎదుర్కోవలసి వస్తుందనీ ఆయనకు తెలుసు తన పోరాటం మనుషులతో కాదని, శరతరాలుగా ఆత్మ వంచనకు లోనై బూజుపట్టిన వారి హృదయాలతోనని తనకింక ఎన్నటికీ శాంతి, విశ్రాంతి అనేవి లభించవని కూడా ఎరుగును. ఇవన్నీ తెలిసినా ఆయన తన లక్ష్యాన్ని సడలించక, తన పోరాటాన్ని కొనసాగించి, అన్ని అడ్డంకుల్నీ అధిగమించాలనే వజ్రసంకల్పాన్ని పాదుకొల్పుకున్నాడు.

ఒకేసారి బహుముఖంగా పోరాటం సలుపుతూ నిర్దాక్షిణ్యంగా ముందుకు సాగిపోయాడు అని'

వీరేశలింగ మహావీరుని అభిరు నిమిషాలను వర్ణిస్తూ ఆయన శిష్యులు అవధాన లక్ష్మీపతి ఇలా వ్రాశారు: "అంతా నిశ్శబ్దం. ఎవరూ దగ్గరలేరు. నేనొక్కడనే దగ్గర ఉంటిని. అసంపూర్తిగా వ్రాసిన "స్వీయ చరిత్ర" మూడవ భాగము మా గురువుగారు నాకిచ్చిరి. కడసారి సందేశంగా నాకోచీటీ వ్రాసి ఇచ్చిరి ఆ చీటీలో మా గురువుగారిచ్చిన సందేశం ఈ క్రింది విధంగా ఉండెను

"నా జీవితంలో సాధించవలసిన కార్యములింకెన్నో యున్నవి అవి సాధించబడక పూర్వమే అనువుల పీడవలసి వస్తున్నది అయినా, నా అనుచరులు, మిత్రులు, సంస్కరణాభిలాషులు నా కు మిగిలిన బాధ్యతను నిర్వహిస్తారని అశిస్తున్నాను అజ్ఞానంలో, అమాయకత్వంలో జీవిత సంస్కారం లేని ప్రజాసామాన్యానికి, విద్య, విజ్ఞానం సమానత్వం, సంస్కారం కలిగించడానికి కృషి చేయాలని కోరుతున్నాను"

కందుకూరి వీరేశలింగం స్మారకోత్సవముల సంఘమువారు నియమించిన సంపాదక వర్గమువారు మంచి గ్రంథాన్ని మనకిచ్చి కృతకృత్యులైనారు

1 "తుది విజయం మనది నిజం" - కావ్యగానము కవి, కాళోజీ నారాయణరావు హన్మకొండ, వరంగల్, కవిగారి పేర, 8 నయాపైసల పోస్టేజి పంపి, పుస్తకాన్ని తెప్పించుకోవచ్చును.

2 విముక్తి - నవల, రచన 'మాధురీ' ప్రచురణ అకాడమి పబ్లికేషన్స్ విజయవాడ, వెల రు 2-00

3 'నన్ను పిలిచింది" - నవల, రచన వినుకొండ నాగరాజు ప్రచురణ పంచశీల పబ్లికేషన్స్ హైదరాబాద్, వెల రు 2-00

4 భారత విజయం- నాటిక, రచన బులను వెంకటేశ్వర్లు ప్రకాశకులు బి వి అండ్ సన్స్ రామారావుపేట, కాకినాడ, వెల రూ 2 00

5. వెన్నుపోటు — పద్యాలు, రచన నల్లూరి వేంకటరత్నమాచార్యులు ప్రకాశకులు సాహిత్య సేవా సదనము, కోనేటిపురము (గుంటూరు జిల్లా), వెల 0 25 నయాపైసలు

6. యుగపురుషుడు వీరేశలింగం—విశేష సంచిక శ్రీ కందుకూరి వీరేశలింగం స్మారకోత్సవముల సంఘము, హైదరాబాద్, వెల రూ 4-00

[8 వ కాలం తరువాయి]

గలవు స్వదేశి స్టాంపులు నా దగ్గర 30 డబుల్స్ ఉన్నవి విదేశీ స్టాంపులు పంపినవో వారికి స్వదేశి స్టాంపులు పంపుదును నేను స్టాంపులు సేకరించుచున్నాను. కనుక మీరు దయచేసి స్టాంపులు పంపవలెనని కోరుతున్నాను

పెంటపాటి శంకరరావు,
కేరాఫ్ పి రామకృష్ణయ్య అండ్ సన్స్,
పి డబ్ల్యు మార్కెట్ విజయనగరం

స్టాంపుల సేకరణ

స్టాంపులవల్ల ఉపయోగాలు

స్టాంపులను సేకరించడంవల్ల ఉపయోగమేమిటి? అప్పుడప్పుడూ కొంతమంది ఈ ప్రశ్నను వేస్తుంటారు. స్టాంపులను సేకరించడం ఒక హాబీ అనిమాత్రమే చాలామంది భావిస్తుంటారు. కాని నిజానికి వీటివల్ల ముఖ్యంగా విద్యార్థులకు చాల ఉపయోగం వుంది.

మొదటగా స్టాంపులవల్ల చరిత్రాంశాలను గురించి, ప్రముఖులైన వ్యక్తులను గురించి తెలుసుకొనడానికి వీలుపడుతుంది. పైన ప్రచురించిన వివేకానందుని స్టాంపును చూడండి. స్వామి వివేకానందుని జయంత్యుత్సవాలు మొన్న 17 వ తేదీన దేశమంతటా ప్రారంభమైనాయి. ఆ సందర్భంగా ఆయన చిత్రంతోవున్న స్టాంపును ప్రచురించారు, ఈ స్టాంపుమీద ఆయన పుట్టిన సంవత్సరం, జయంత్యుత్సవాలు ప్రారంభమైన సంవత్సరం వున్నాయి.

ఇదే స్టాంపును కొన్ని సంవత్సరాలు పోయిన తర్వాత ఒక విద్యార్థి సేకరించాడను కోండి; ఆ స్టాంపులోని విషయాలు అతనికి అర్థం కాకపోవచ్చు; అందువల్ల దానిని తీసుకొనివెళ్ళి పెద్దవాళ్ళకో లేక వంతులుగారికో చూపిస్తాడు. వారు దానిని అతనికి వివరించి చెప్పడానికి, వివేకానందుని గురించి వికదీకరించడానికి వీలవుతుంది దానివల్ల ఆ విద్యార్థికి వివేకానందునిగురించి ఎంతో తెలుసుకొనే అవకాశం కలుగుతుంగదా!

అలాగే ఇథియోపియా అనే స్వతంత్ర రాజ్యం ఒకటుందని విద్యార్థులలో చాలకొద్ది మందికే తెలుసు. హోమర్, హెరొడోటస్ వంటి వారి రచనలలోనేకాక, బుక్ ఆఫ్ జెనిసిస్‌లో కూడా ఈదేశం ప్రస్తావనవస్తుంది.

సొలమన్‌రాజు తీర్పుకు సంబంధించిన కథలు - ముఖ్యంగా రెండు గులబీల కథ మీలో చాలా మందికి తెలుసుంటుంది. ఆ కథలో వచ్చే షీబారాణి ఇథియోపియా దేశానికి చెందినదే!

ఇథియోపియా ఇటీవల ఏడు ప్రత్యేక స్టాంపులను ప్రచురించింది. ఈ స్టాంపులన్నింటిలో ఆ దేశం చరిత్ర, సంస్కృతి ప్రతిబింబిస్తోంది. ఉదాహరణకు ఒక స్టాంపును తీసుకొందాం. మొదటిస్టాంపు వదిసెంట్లు విలువగలది దానిపైన క్రీస్తు పూర్వం ఏడవ సంవత్సరంనుంచి క్రీస్తు తర్వాత 10వ సంవత్సరంవరకు ఇథియోపియాను పాలించిన బాజెన్‌రాజు బొమ్మ వుంది ఆయన పరిపాలనా కాలంలోనే బెతెల్‌హామ్‌లో జీసస్ పుట్టినట్టుకూడా స్టాంపులో చిత్రీకరించబడివుంది

ఆ నాటి కోటలు రాజ ప్రాసాదాలు కూడా ఎలా వుండేవో ఆ స్టాంపులో చిత్రీకరించారు

దీనివల్ల ఆ నాటి చరిత్రను స్టాంపుల సేకరణ కర్తలు తెలుసుకొనడానికి ఎంతో అవకాశం కలుగుతున్నది మా మూలు స్టాంపులు మినహా ప్రత్యేకంగా విడుదలచేసే ప్రతిస్టాంపులో మన కుపయోగపడే విషయాలుంటాయి

—వి.

స్టాంపులు ఎక్కువగాగల సోదర సోదరీ మణులు నాకు స్టాంపులు (స్వదేశీ విదేశీవి) పంపి నా స్టాంపులసేకరణకు ఇతోధిక సహాయం చేయగోరుతున్నాను తిరుగు కవర్లు పంపుటకు సిద్ధంగా వున్నాను నేను యిదివరలో కుమారి వై జె మోహిని (పునాదిపాడు), కుమారి ఎన్ మాయాదేవి (గుడిపాడు) ఆర్. రామమోహనరావు (హైదరాబాద్) గార్లకు తిరుగు కవర్లతో కవరు వ్రాసినాను, వారు త్వరలో స్టాంపులు పంపగలరని ఆశిస్తున్నాను

పసుమర్తి రాజేశ్వరరావు,
చి 1 14, వట్టాబిపురం పడుకాలనీ,
గుంటూరు-4

నాకు "ఆంధ్రజ్యోతి'లో స్టాంపుల సేకరణ చూచినప్పటినుంచి స్టాంపులు ప్రోగు చేయాలని ఉత్సాహంగా వున్నాది ఎవరివద్ద నాయందు దయవుంచి విదేశీ, స్వదేశీ స్టాంపులను పంపినవారికి నేను కవర్లు పంపించెదను.

మాదెం ఆప్పారావు,
పాయకరావుపేట, కిరాణామర్చెంట్,
విశాఖపట్నం జిల్లా.

కె. లత (తాడేంల్లిగూడెం) ఎ శోభారాణి (విజయవాడ) స్టాంపులు పంపుతామని మత్యపెట్టి కవరులు పొందారు. ఇప్పుడైనా వారు వెంటనే స్టాంపులు పంపుతారని భావిస్తున్నాను.

గొ. రాఘవేంద్రరావు,
కేరాఫ్ గొ. జోగారావుగారు,
దంటువారి వీధి, సూర్యారావుపేట,
కాకినాడ.

నేను కొన్ని స్టాంపులు సేకరించాను అందులో కొన్నిడబుల్స్ గలవు. వాటిని నేను ఎక్సేంజి చేయుదును. ఎవరైనా నాకు విదేశీ, స్వదేశీ స్టాంపులు పంపించినవారికి నేను నా దగ్గరగల ఇండియాస్టాంపులు పంపెదను.

కవిగొట్ల మాణిక్యాలరావు,
కేరాఫ్: వెల్లంకి అన్నపూర్ణమ్మగారు,
ఆంటికా ప్రొడక్ట్స్ ఎదురుగా,
చదలవాడ వారివీధి, పవరుపేట,
ఏలూరు.

నా దగ్గర ఇండియా స్టాంపులు కొన్ని వున్నవి, నాయందు దయయుంచి అమెరికా జర్మనీ, బర్మా, స్టాంపులు, పస్టుడే కవర్లు పంపిన వారికి నేను కొన్ని ఇండియా స్టాంపులు పంపగలను.

బి విష్ణుకుమారి,
కేరాఫ్ బి. శ్రీరాములు, ఫొటోగ్రాఫర్,
రాజమండ్రి, అల్‌కాట్‌లోట.

ఇప్పటికి స్వదేశీ స్టాంపులు 80 ప్రోగు చేసితిని. సోదర సోదరీమణులు నామీద దయవుంచి స్టాంపులనుపంపెదరని ఆశిస్తున్నాను.

ఎన్. రామచంద్రరాజు,
పోర్టు పారం, జడ్. పి హెచ్. స్కూలు,
కైకలూరు, కృష్ణా జిల్లా.

నా వద్ద 282 స్వదేశీ స్టాంపులు, 96 విదేశీ స్టాంపులు కలవు, ఎవరికైన కావలసినచో నిమావటులు పొటోలు, పస్టుడే కవర్లు, ముందుగా పంపినచో పోస్టు ఖర్చులు భరించి మీకు స్టాంపులకు పంపగలను.

నోముల వెంకటేశ్వరరావు,
ఎస్. ఎస్. ఎల్. సి.
జి.వి.జె బెడ్.పి హెచ్.ఎస్. స్కూలు,
జగ్గయ్యపేట, కృష్ణా జిల్లా.

నా వద్ద విదేశీ స్టాంపులు వున్నవి ఎవరైనా ఒరిజినల్ పొటోలు పంపినయెడల స్టాంపులు పంపగలను.

ఎస్ హరీష్‌బాబు,
కేరాఫ్ శ్రీ మురళీకృష్ణ స్టోర్స్,
పవర్‌పేట, స్టేషన్‌రోడ్, ఏలూరు.

నా వద్ద 65 విదేశీ స్టాంపులు, 20 స్వదేశీస్టాంపులు గలవు సోదర, సోదరీ మణులు మరికొన్ని స్టాంపులు ఈ దిగువ అడ్రసునకు పంపించి నన్ను ఉత్సాహపర్చెదరని ఆశిస్తున్నాను

జె. సత్యనారాయణ,
కేరాఫ్ జె మృత్యుంజయరావు,
కోలవెన్నువారి ఇల్లు తల్లపల్లివారి వీధి,
రాజమండ్రి.

నాకు ఎవరైనను ఫస్టుడే కవర్లు పంపినవారికి అనేక దేశాల స్టాంపులు, మంచి సీనరీలు పంపెదను, క్రొత్తగా స్టాంపులు సేకరణ ప్రారంభించిన సోదరీ, సోదరుల లెవరైనను కవరు పంపిన స్టాంపులు, సీనరీలు పంపగలను.

వి. విజయగోపాల్,
కేరాఫ్ వేదులా బ్రదర్స్,
వేదులవారిహౌస్, కొత్తపేట, తుని.

నేను క్రొత్తగా స్టాంపులు సేకరిస్తున్నాను. కావున సోదరీ సోదరు లెవరైనా స్టాంపులను పంపినచో వారికి నేను పొటోలను పంపించెదను.

పి. యస్. దీక్షితులు,
కేరాఫ్ బి. రామారావు, రాజవీధి,
పర్లాకిమిడి, గంజాం జిల్లా

సోదర సోదరీమణులు ఎవరైన నాకు విదేశీ స్టాంపులు పంపినచో వారికి గ్రీటింగ్స్, సీనరీలు, ఇండియా స్టాంపులు పంపుదును. నా దగ్గర సుమారు 100 విదేశీ స్టాంపులు

[మిగతా 3 వ కాలంలో]

రాశిచక్రం

గురు			తుల రాహు
శని రవి బుధ కేతు	రాశిచక్రం		
	శుక్ర		

27-1-63 మొదలు 2-2-63 వరకు

గ్రహస్థితి: కర్కాటకంలో కుజుడు; శుక్రుడు 30 వ తేదీ బుధవారం సాయంత్రం వరకు వృశ్చికంలో, తరువాత ధనుస్సులో; మకరంలో సూర్య, బుధ, శనులు; కుంభంలో గురువు; చంద్రుడు కుంభ, మీన, మేష, వృషభాలలో; రాహువు కర్కాటకంలో; కేతువు మకరంలో.

* * *

వేరుశనగ పప్పు, నూనె ధరలు 28, 29, 30 తేదీలలో పెరిగే సూచన లున్నవి.

పసుపు ధర 31, ఫిబ్రవరి 1,2 తేదీలలో లోగడకన్నా తృప్తికరంగా ఉంటుంది.

* * *

మేషం: (అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా)

ఇప్పటిదాకా ఒక నిర్ణయానికి రాకుండా పేచీలో ఉంటూ వచ్చిన వ్యాపార సంబంధమయిన ఆలోచనలకు ఈ వారం ఒక దారి ఏర్పడుతుంది. మొదట మీకు తోచినంత బడువు. క్రమ ఇప్పుడు కనబడవు మీ పట్టుదలకు తగిన ఆలోచన బలం సమకూర్చగల ఆప్తులు మీకు దొరుకుతారు. వారి సహాయంతో మీరు వ్యాపారాల మార్గంలో అభివృద్ధి సాధిస్తారు కొంత కాలంనుంచి సాగకుండా ఉంటున్న దూరపు ప్రయాణాలు అప్పుడు సాగుతవి. హోదా, దర్పం ఉన్న పెద్దమనుషుల అండదండలతో సంఘంలో గౌరవం, మర్యాద పొందుతారు. యంత్రాల మీద దుబారా ఖర్చులు కొన్ని పెట్టడం జరుగుతుంది. బంధు మిత్రుల సంతృప్తి సంతోషాల కోసం వెనక ముందులు చూడకుండా డబ్బు ఖర్చుపెట్టవలసివస్తుంది. శుభకార్యాలు ఒక నిర్ణయానికివచ్చి జరుగుతవి ఉద్యోగంలో బాధ్యత పెరుగుతుంది. 27, 28 తేదీలలో డబ్బు రాబడి, వ్యవహారాలలో అనుకూలత, పుణ్యకార్యాలు.

వృషభం: (కృత్తిక 2,3, పా రోహిణి, మృగ 1,2)

సర్దుబాటు అయిపోతవి అనుకొన్న వివాదాలు సర్దుబాటుగాక పరిస్థితులు విషమించి తీవ్రమయిన వ్యవహారాలుగా మారుతవి. మీరు సాధ్యమయినంతవరకు రాజీగా పరిష్కారం చేసుకొనడానికే ప్రయత్నించడం మంచిది. మీ ప్రతికక్షులు కొంత తగ్గి వచ్చినప్పుడు మీరు కూడా కొంత మెత్తబాటు కనబరిచి సర్దుబాటు చేసుకొనడం ముఖ్యం. ఈ వారం ప్రారంభంలో కుటుంబంలోని దగ్గర ఆప్తుల ఆరోగ్యపు చిక్కులమూలంగా, మనస్సు బరువు, డబ్బు ఖర్చులు ఎక్కువ అవుతవి. ఈ సంబంధంలో వారం రెండవసగంలో కొంత శాంతి కనబడుతుంది. ఇదే సమయంలో పిల్లల శుభకార్యాలకు సంబంధించిన ఆలోచనలు కార్యరూపం పొందడానికి అనుకూలమయిన ధోరణి కనబడుతుంది. ఉద్యోగంలో గౌరవం, ఆదాయం పెరుగుదల వస్తవి. లౌకిక వ్యవహారాలలో అధికారులు కొంత అనుకూలత కనబడుతుంది. స్థిరాస్తి పెంపు చేసుకొనగలుగుతారు. 30, 31 తేదీలలో పుణ్య వార్తలు, దూరపు ప్రయాణాలను గురించి అనుకూలత

మిథునం: (మృగ 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు 1,2, 3 పా.)

లౌకిక కార్యకలాపాలలో ఈ వారం చాలా విజయవంతంగా ఉంటుంది. ఈ సంబంధంలో కొందరు మీదారికి అడ్డుతగులుతూ ఉంటున్నా మీరు ఆ ఆటంకాలను తొలగించుకొంటూ ముందుకు సాగిపోగలుగుతారు లోగడ ఉంటూవచ్చిన విరోధాలు, వివాదాలు, మీ సహనశక్తి బలంతో క్రమంగా తగ్గిపోతవి పిల్లల క్షేమారోగ్యాల విషయమై గత వారం కన్నా ఈ వారం ఇంకా ఎక్కువ జాగ్రత్త తీసుకొనవలసి ఉంటుంది ఈ సంబంధమయిన అశాంతి కొంత బాధిస్తుంది దీని మూలంగా మీరు నిర్ణయించుకొని ఉన్న ముఖ్యమయిన దూరపు ప్రయాణాలను మానుకొనవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఖర్చులు అనవసరంగా కావలసిన వాటికన్నా ఎక్కువగా పెరుగుతవి, కాళ్ళలో, కీళ్ళలో వాత సంబంధమయిన బాధలు కనబడుతవి. పొలాలు పశుసంపద మొదలయిన ఆస్తి పెంపు చేసుకొనగలుగుతారు వృత్తి, ఉద్యోగాలలో గత వారంకన్నా ఈ వారం ప్రోత్సాహకరంగా ఉంటుంది ఫిబ్రవరి 1, 2 తేదీలలో విందులు, క్రీడలు, ఆనారోగ్యం.

కర్కాటకం: (పునర్వసు 4 వ పా. పుష్యమి, ఆశ్లేష)

గత వారం కన్నా ఈ వారం కొన్ని చిక్కులు ఎక్కువ అవుతవి. స్వజనంతో వివాదాలు, వ్యవహారాలు ఎక్కువ తీవ్ర రూపం పొందే అవకాశాలున్నవి. భూములు, ఇళ్ళు మొదలయిన స్థిరాస్తి కొనే ప్రయత్నాలకు ఆటంకాలు వస్తవి. డబ్బు ఇబ్బందులు లోగడకన్నా ఇంకా ఎక్కువ అవుతవి. కొన్ని ఖరారునామాలవంటి లేనాదేనాలలో నుంచి బయటపడలేరు; వాటిని నిరాటంకంగా ముందుకు సాగించడానికి కావలసిన సాధన సంపత్తి పూర్తిగా అమరదు; వాటిని వదలుకొందామంటే వీలుకాదు. ఈ సంధి పరిస్థితి చికాకు పెడుతుంది. ఆనారోగ్యపు ఉపద్రవాలుకూడా వస్తవి. ఉద్యోగ వ్యాపారాలలో కొంతకాలం తరువాత రానున్న అభివృద్ధిని గురించిన ఉత్సాహకరమైన వార్తలు వింటారు. శేష్ఠ మొదలయిన విషప్రాణుల వల్ల బాధలు కనబడతవి. వ్యాపారాలలో ఇతరులను భాగస్తులుగా చేర్చుకోరాదు 29, 30 తేదీలలో ప్రయాణాలు. పుణ్యకార్యాలకై ధనవ్యయం.

సింహం: (మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఈ వారం గ్రహబలం అంత తృప్తికరంగా లేదు. అశాంతి ఎక్కువ. అడుగడుగునా ఏవో పొరపాట్లు సంభవిస్తూ ఉండడం. వాటిని దిద్దుకొనడానికి అవస్థపడుతూ వుండడం జరుగుతూ ఉంటుంది. స్థిరాస్తి మూలంగా విలువగల నగలు మొదలయిన వాటి మూలంగాను, యంత్రాలవల్లను, దండగ ఖర్చులు వచ్చిపడుతవి. అనుకొనకుండా, దూరపు ప్రయాణాలు చేయవలసివస్తుంది. బంధు మిత్రుల రాకపోకల తాకిడికూడా ఈ వారం ఎక్కువగా ఉంటుంది. సంఘంలో గౌరవ పదవి వంటివి వస్తవి. ఇతరులకు అప్పులు ఇవ్వడంలోను, ఆస్తి తాకట్టుపెట్టిన సందర్భాలలోను వివాదాలు, వ్యవహారాలు రాగల అవకాశాలు ఉన్నవి. అయితే, ఈ వ్యవహారాలు కొద్దిలో అనుకూలంగా తేలిపోగల సూచనలుకూడా కనబడుతవి. ఉద్యోగంలో హోదా పెరుగుతుంది. 27,28 తేదీలలో ఉదర వ్యాధులు, నౌకర్లు మొదలయిన వారివల్ల నష్ట కష్టాలు. సాహసవు పనులలో దిగరాదు.

కన్య: (ఉత్తర 2, 3, 4 పా: హస్త, చిత్త 1, 2 పా)

ఈ వారం డబ్బు ఇబ్బందులు చాలా ఎక్కువగా చికాకు పెడుతవి. దూరంలో ఉన్న బంధువులకు ధన సహాయం చెయ్యవలసి వస్తుంది. విలువగల ఆస్తిని, వస్తువులను వాహనాలు మొదలయిన వాటిని పరాధీనం చెయ్యవలసి రావచ్చు. ఈ సమయంలో అధికారులతో సంబంధం గల వ్యవహారపు ఉపద్రవాలుకూడా కొన్ని తలయెత్తుతవి ఇవి తాత్కాలికంగా ఎక్కువగా చికాకుపెడుతవి. అయితే కొద్ది కాలం తరవాత ఉపద్రవాలు ఏమీ లేకుండానే తేలిపోతవి ఉద్యోగంలో మీకు సుఖవంతక, లాభకరమయిన మార్పులు కొన్ని ఈ సమయంలో వస్తవి. పిల్లల యోగక్షేమాలలో విద్యాభివృద్ధి మొదలయిన ముఖ్యాంశాలను గురించి కొంత కలవరం రేగుతుంది. వివాహాది శుభకార్యాలు మీ అంతకరంగానే ఉంటుంది. అప్పులు మూలంగా నాలు ప్రకారం అందుబాటులోకి రావడానికి ఇంకా కొంత ఆలస్యం జరుగుతుంది. 30, 31 తేదీలలో ఇరుగు పొరుగు వారితో తగాదాలు, చిన్న ప్రయాణాలు; దొంగలవల్ల బాధలు, నష్టాలు.

తుల: (చిత్త 3, 4 పా; స్వాతి, విశాఖ 1, 2, 3 పా.)

ఈ వారం డబ్బురాబడి గతవారం కన్నా చాలావరకు ఎక్కువగా ఉన్నట్టే కనబడుతుంది. అయితే, ఖర్చులు అంతకు మించి వచ్చిపడుతవి. స్థిరాస్తిమీద, విలువగల బట్టలమీద పెద్ద మొత్తాలుగా డబ్బు ఖర్చుపెడతారు. ఈ సమయంలో వ్యాపారాల మీద కూడా డబ్బు విశేషంగా వ్యయపర్చవలసినస్తుంది. ఇదేసమయంగదా అన్నట్టు పన్నులు మొదలయిన సర్కారు బదనామీ ఖర్చులు కూడా ఉత్తిడి పెడుతవి. దూరపు ప్రయాణాలు తప్పనిసరిగాచేసి తీరవలసినట్టుఏర్పడి, చివరి నిమిషంలో వాటికి విఘ్నాలు వస్తవి.

ప్రపంచ రాజకీయాలు

సమష్టి మార్కెట్ - బ్రిటన్‌కు స్థానం లభించదా?

ప్రెసిడెంట్ డిగోల్ జనవరి 14 వ తేదీన 'ఎలిసి' భవనంలో చరిత్రాత్మకమైన పత్రికాగోష్ఠి జరిపిన తర్వాత కూడా కామన్ మార్కెట్టులో తాను చేరడానికి విముఖంగా లేనను మాత్రం బ్రిటన్ చెప్పలేదు

యూరపియన్ కామన్ మార్కెట్టులో సభ్యత్వాన్ని సంపాదించడానికి బ్రిటన్ చేస్తున్న కృషి ప్రస్తుతానికి పూర్తిగా విఫలమైనట్టేనని వాస్తవాన్ని గుర్తించలేనివారు తప్ప మరెవరైనా సులభంగా గ్రహించగల రనడంలో సందేహంలేదు. అందుచేత శ్రీ ఎడ్వర్డ్ హీత్, దురదృష్టవంతులైన ఆయన అనుచరులు బ్రస్సెల్స్ సమావేశం నుంచి మూటముల్లె సర్దుకుని తిరుగుముఖం పట్టడం మంచిది.

కామన్ మార్కెట్‌లో బ్రిటన్ సభ్యత్వాన్ని సంపాదించడంలో విజయవంతం కాగలదని "డెయిలీ టెలిగ్రాఫ్" సంపాదకులు, విలేకరులు ఎంతగా ఆశాభావాన్ని ప్రకటించినప్పటికి, బ్రస్సెల్స్ సంప్రతింపులు 'ఆహ్లాదమైన విందు'తో తుల్యమైనట్టివి తప్ప ప్రత్యేకమైన విలువను ఆపాదించ దగినవిగా లేవని ప్రెసిడెంట్ డి గోల్ అభివర్ణించారు.

అయినప్పటికి ఎడ్వర్డ్ హీత్ మాత్రం గౌరవ ప్రతిష్ఠలకు భంగం వాటిల్లినదనే సంకోచాన్ని కూడా వీడి ప్రభుత్వాదేశానుసారం బ్రస్సెల్స్ సమావేశానికి హాజరయ్యే నిమిత్తం ప్రయాణంకట్టారు.

బ్రస్సెల్స్ సమావేశం కేవలం ఒక జూదంగా పరిణమించడానికి కారణ మేమిటి అనే ప్రశ్న ఉదయిస్తున్నది.

కామన్ మార్కెట్టులో బ్రిటన్ చేరిక సమస్యవల్ల యూరప్ దేశాల పరిస్థితి పట్ల బ్రిటిష్ నాయకులు అవలంబిస్తున్న వైఖరి ఇప్పటివరకూ అనుమానాస్పదమైనట్టిదిగా వుండడమే పాక్షికంగా ఇందుకు సమాధానమని చెప్పవచ్చును.

పారిస్‌లో జరిగిన స్వేచ్ఛావాణిజ్య ప్రాంతానికి సంబంధించిన చర్చల సందర్భంలో శ్రీ మాక్మిలన్ ప్రకటించిన విషయాలను ఇట్టి బ్రిటన్ సభ్యత్వానికి మాత్రమే దాఖాస్తు పెట్టుకుని, రోమ్ ఒడంబడిక సూత్రాలకు తన ఆమోదాన్ని నిర్ద్వంద్వంగా ప్రకటించవలసి వున్నది. ఈ విధంగా చేసిన పక్షంలో బ్రస్సెల్స్ సమావేశంలో పాల్గొన్న యూరపియన్ రాజ్యాలవారు బ్రిటన్‌ను ఎట్టి అరమరికలు లేకుండా ఆహ్వానించి వుండేవారు.

కాని బ్రస్సెల్స్ సమావేశంలో బ్రిటన్ అవలంబించిన పాత్రవల్ల, డాక్టర్ స్టాడాల్ కూడా బ్రిటిష్ నాయకుల ఏకాకితనాన్ని విమర్శించక తప్పలేదు.

పై విషయాలను ఇట్టి కామన్ మార్కెట్టులో బ్రిటన్ సభ్యత్వాన్ని సంపాదించగల అవకాశాలు చాలవరకు సన్నగిల్లినట్టేనని, దీనికి ప్రధాన కారణం కామన్ మార్కెట్టు దేశాలకు బ్రిటిష్ నాయకులపై గల అపనమ్మకమేనని నిర్ధారించవచ్చును. ఈ అపనమ్మక- భావానికితోడు బ్రిటన్ వైఖరిపై కామన్ మార్కెట్టు దేశాలు చేసిన అంచనా రెండు విధాలుగా వున్నట్టు చెప్పవచ్చును.

వాణిజ్యంలో తన శత్రువుగా భావిస్తున్న ఫ్రాన్సుకు కామన్ మార్కెట్‌లోని ఇతర సభ్య దేశాలకు మధ్యగల సంబంధాలను సమ్మె చేయాలని బ్రిటన్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. అంతేగాక కామన్ మార్కెట్టులో ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీల ఆధిపత్యం లేకుండాను, దానిపై వాటి ప్రభావం పడకుండాను వుండడానికి కృషి చేస్తున్నది.

కామన్ మార్కెట్టు విషయంలో బ్రిటిష్ నాయకులు అనుసరిస్తున్న ఈ విధానం యూరపియన్ వాణిజ్యంపై ప్రతికూల యుద్ధ ప్రభావాన్ని కలిగివున్నదని చెప్పవచ్చును. ఈ విధానం యూరపియన్ కామన్ మార్కెట్టును చిన్నాభిన్నం చేయలేకపోయినప్పటికి దానిని చాలవరకు బలహీనపరచగలదని చెప్పడం నిర్హేతుకం కాబోదు- ఇది మొదటి విషయం.

బ్రిటన్ వైఖరిపై కామన్ మార్కెట్టు దేశాల అంచనాలో కామన్ మార్కెట్టులో సభ్యత్వాన్ని స్వీకరించడానికి బ్రిటన్ అనేక ప్రత్యేక సౌకర్యాలు కోరడం రెండవ విషయం.

బ్రిటిష్ నాయకులు అనుసరిస్తున్న ఈ వైఖరిపై కామన్ మార్కెట్టు దేశాల అంచనాలు సత్యవిదూరమైనవిగా కొంతమంది పరిశీలకులు భావించవచ్చును.

కాని కామన్ మార్కెట్టులో బ్రిటన్ చేరిక విషయమై జనరల్ డిగోల్ తెలియజేసిన అభ్యంతరాలకు అనుగుణంగానే కామన్ మార్కెట్‌లో పశ్చిమ జర్మనీ వాణిజ్యానికి వుండవలసిన కొన్ని ప్రయోజనాలను పేర్కొనకుండానే ఇటలీ, బెల్జియం, హాలెండ్, లక్సెంబర్గ్ దేశాలు కూడా బ్రిటన్ పట్ల తమ వ్యతిరేకతను వెల్లడించినవన్న విషయం మాత్రం సత్యమే. ఈ పరిస్థితిని ఇట్టి యూరప్‌లో వున్న పెద్ద నాయకులు జనరల్ డిగోల్, కోనార్డ్ ఆడినోవర్‌లు కామన్ మార్కెట్టులో బ్రిటన్ సభ్యత్వాన్ని స్వీకరించడానికి అద్యతన భావిలోనైనా అంగీకరించగలరని చెప్పజాలము.

బ్రస్సెల్స్ చర్చలలో బ్రిటన్ వైఫల్యాన్ని పొందిన తర్వాత వాషింగ్టన్ వర్గాలు బ్రిటిష్ నాయకులపట్ల మరింత సానుభూతితో వున్నారని భావించడం కూడా వాస్తవికమైనదిగానే కనిపించవచ్చును.

అంతర్జాతీయ సమస్యలను చక్కగా అవగతం చేసుకొనగలమని ఉపన్యాసాలు చెప్పే బ్రిటిష్ నాయకులు ఈ తరుణంలో వాస్తవికదృక్పథంతో సరి అయిన విధానాన్ని అనుసరించలేకపోతున్నారు.

ఏమైనప్పటికి అంతర్జాతీయ సమస్యలపై తాను అనుసరిస్తున్న వైఖరిపట్ల వాషింగ్టన్ సానుభూతిని పొందాలని బ్రిటన్ తాపత్రయపడుతున్నది.

యూరపియన్ వాణిజ్యంలో అమెరికన్ల ప్రయోజనాలకు అవకాశాన్ని ఏదో విధంగా కలిగించడానికి బ్రిటన్ ప్రయత్నించాలని వాషింగ్టన్ వర్గాల ఆకాంక్ష. అమెరికా కోరికను సఫలీకృతం చేయడానికి బ్రిటన్ ప్రయత్నించడం మాట అటువుంచి, కామన్వెల్త్ దేశాలతో తన సంబంధాలు మరింతగా బలపరచుకొనడంలో లండన్ నాయకులు చేస్తున్న కృషికి అమెరికా వైఖరి ఆటంకంగా వుండడం వారికి చికాకు కలిగిస్తున్నది.

శ్రీ మాక్మిలన్, శ్రీ హీత్ ప్రభృతులు అమెరికాతో "ప్రత్యేక సంబంధాలను" ఏర్పరచుకొనడానికై ఇటీవల సల్పిన తీవ్రమైన కృషి వాషింగ్టన్, లండన్‌ల మధ్య గల సంబంధాలు పటిష్ఠం కావడానికి బదులు సన్నగిల్లిపోవడానికే ఎక్కువ అవకాశాలు కలవని భావించడంలో సందేహం లేదు. పై కారణంగానే జనరల్ డిగోల్ కూడా కామన్ మార్కెట్‌కు సంబంధించిన అన్ని విషయాలను బ్రిటిష్ నాయకులు బ్రస్సెల్స్‌లోనే తేల్చుకొనాలన్న భావాన్ని వ్యక్తం చేశారు.

బ్రిటన్ తనకు సంబంధించిన అంతర్జాతీయ సమస్య లన్నింటిలోను ఇప్పటివరకు అనుసరించిన దౌత్యనీతి పూర్తిగావిఫలమైనందువల్ల బ్రిటిష్ నాయకులు ఏమి చేయదలచుకున్నారు? అన్నదే ప్రస్తుత సమస్యగా పరిణమించింది.

అద్యతన భావిలో - అంటే రానున్న కొద్దివారాలలో-బ్రస్సెల్స్‌లో సంప్రతింపులు కొనసాగించాలనే వారుకోరుతున్నారు. అంటే బ్రిటిష్ నాయకులు ఫ్రాన్సు, లేదా జనరల్ డిగోల్‌తో కాక కామన్ మార్కెట్టులోని ఇతర ఆరు దేశాలతో సంప్రతింపులు జరపాలని కోరుతున్నారన్న మాట. ఈపాటి జరిగే బ్రస్సెల్స్ సమావేశంలో ఫ్రాన్సును వ్యతిరేకించే ఇతర యూరపియన్ దేశాల పలుకు బడిని కూడగట్టుకొనడానికి ప్రయత్నించాలని బ్రిటన్ తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నది. కాని ప్రెసిడెంట్ డిగోల్ బ్రిటన్ చేరికను పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు.

తాను కామన్‌మార్కెట్టులో లేనప్పుడు మాత్రమే బ్రిటన్ అందులో ప్రవేశించ గలుగుతుందని డిగోల్ అనేకసార్లు ఉద్ఘాటించడం జరిగింది. అంటే తాను శాశ్వతంగా కన్నుమూసిన తర్వాతనే బ్రిటన్‌కు ఆ అవకాశం లభించగలదన్నంత వరకు డిగోల్ పట్టుదల వెళ్ళినదని ద్యోతక మవుతున్నది.

డిగోల్ వైఖరిని మాక్మిలన్ గ్రహించినప్పటినుంచి కామన్ మార్కెట్‌లో తాము ఒకవేళ సభ్యత్వాన్ని సంపాదించలేక పోయిన పక్షంలో దాని పూర్తి వినాశనానికి దారితీసే విధంగానైనా ప్రయత్నించాలనే సంకల్పానికి వచ్చాడు.

కాని బ్రిటిష్ నాయకుల వైఖరి అసమంజసమైనదని చెప్పవలసి వుంటుంది. కాగా దీనికి ప్రత్యామ్నాయ మార్గ లేకపోలేదు.

బ్రిటిష్ నాయకులు ప్రధానంగా కామన్వెల్త్ సంబంధాలను పునరుద్ధరించుకొనడానికి కృషిచేయాలి. యూరపియన్ స్వేచ్ఛా వాణిజ్య సంస్థలోని సభ్య దేశాలతోనే గాక సోవియట్టు దేశాలతోను, ప్రపంచంలోని తటిస్థ దేశాలతోను అంతర్జాతీయ వాణిజ్యాన్ని విస్తృతం చేయడానికి మార్గాన్వేషణ జరిపే నిమిత్తం బ్రిటన్ తన సంబంధాలను మెరుగుపరచుకొనాలి.

కామన్ మార్కెట్‌లోని ఆరు దేశాలతో తాను జరిపే సంప్రతింపులు లాభదాయకమైనవిగా లేవని భావించిన పక్షంలో బ్రిటన్ వాణిజ్యాన్ని యూరప్‌లోని ఇతర దేశాలతో పాటు, ప్రపంచంలోని మిగతా దేశాలకు కూడా విస్తృతం చేయడానికి సంకల్పించినట్టు మాక్మిలన్ కూడా ఇటీవలనే వ్యక్తం చేశారు.

ఏమైనప్పటికి ఈ దశలో బ్రిటన్ తన వాణిజ్య విధానాన్ని మార్చుకొనడం మినహా మార్గాంతరం లేదు.

లవణం లేఖలు

(3 వ పేజీ తరువాయి)

వారు తమ దేశ జాతీయ గీతాన్ని నేర్చుకోవాలి. భారత జాతీయగీతం పాడినప్పుడు ప్రతినిధు లందరూ కలిసి పాడారు విదేశీ ప్రతినిధులకు భారతీయులం ముందుగానే మన జాతీయ గీతాన్ని నేర్పాము. పాకిస్తాన్ ప్రతినిధులు తమ జాతీయ గీతాన్ని పాడినప్పుడు భారతీయులలో కొందరం వారితో కలిసి ఆ జాతీయ గీతాన్ని పాడాము. ఇది చక్కని వాతావరణాన్ని ప్రతినిధుల మధ్య ఏర్పరచింది.

మరో ముఖ్య విషయం: సెమినారులో పాల్గొన్న దేశాల ప్రతినిధులు తమ తమ దేశాలను పరిచయంచేస్తూ ఉపన్యాసాలివ్వడం. క్లుప్తంగా దేశ చరిత్ర, ఆచార వ్యవహారాలు, సంస్కృతి, రాజకీయ పరిస్థితి మొదలైనవి తెలుసుకొనుటకు దీనివల్ల అవకాశం కలిగింది. ప్రతి దేశానికి 20 నిమిషాల సమయం ఇచ్చేవారు. వక్త చెప్పిన తర్వాత అదనపు సమాచారంకొరకు ప్రశ్నలు కూడా వేసేవారు. తమ దేశంగురించి అంతగా తెలియని ప్రతినిధులు ప్రశ్నలకు సమాధానాలు చెప్పుటకు ఇబ్బంది పడవలసి వచ్చేది. కొన్ని కొన్ని సందర్భాలలో తమకు తెలియదని చెప్పేవారు. అప్పుడు మరో దేశస్థులు సమాధానం చెప్పేవారు. ఇది మరీ తమాషాగా ఉండేది.

వివిధ దేశాలనుంచి వచ్చినవారికి భారత దేశ శిల్పం కొంతైనా చూపించాలని సెమినారు నిర్వాహకులు కాంచీపురం, మహాబలిపురం వినోద యాత్రకు అందరిని తీసుకొని వెళ్ళారు. కాంచీపురం గోపురం, మహాబలిపురం రాతి చెక్కడాలు విదేశీయులను చాలా ఆకర్షించాయి

వల్లికేషన్ కమిటీవారు వారాని కొకటి చొప్పున రెండు సైక్లోస్టయిల్ చేసిన ప్రచురణలు కూడా తీసుకువచ్చారు. వీటిలో కొన్ని ఉపన్యాసాల సారాంశం, ప్రతినిధుల వ్యాసాలు ఉన్నాయి.

చైనా - భారత సరిహద్దు సమస్య, కాశ్మీర్ సమస్య గురించి కొందరు భారతీయ విదేశీ ప్రతినిధుల మధ్య కత్తులు దూసుకున్నట్టు వాగ్యుద్ధం జరిగినా అందరూ ఎప్పుడూ నవ్వుతూ ఒక కుటుంబ సభ్యులుగా వ్యవహరించేవారు. 14 రోజుల తర్వాత ఒకరి నొకరు వదలి వెళ్ళాలంటే చిరకాలపు ఆత్మీయులు విడిపోయినట్లు బాధపడ్డారు.

ఇటువంటి సెమినార్లు అంతర్జాతీయ స్నేహ సౌభ్రాత్రాలు పెంచుటకు చాలా తోడ్పడతాయి. ప్రభుత్వాల మధ్య సంబంధాలు బెడిసినా ప్రజలను సన్నిహితంగా తీసుకువస్తాయి.

ఈ అనుభవంమీద నాకు ఒక అభి

[మిగతా-5 వ కాలంలో]

తాడేపల్లి గూడెంలో ఓవర్ బ్రిడ్జి నిర్మాణం

మునిసిపాలిటీ విజ్ఞప్తిని పరిశీలిస్తామని పౌర సన్మాన సభలో ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) తాడేపల్లిగూడెం, జనవరి 27—

ఇక్కడ రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి తక్షణ నిర్మాణం అత్యవసరమని భావిస్తూ, మునిసిపాలిటీ విజ్ఞప్తిని పరిశీలించడానికి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

ఈనెల 23న ఇక్కడ ఏర్పాటు చేసిన పౌరసన్మాన సభలో శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ పట్టణ ప్రాంతాలనుంచి పట్టణాలకు వాహనాలు ఎక్కువై పోయిందని, రద్దీ ఎక్కువకావడంతో ఒకేసారి ప్రజలకు సౌకర్యాలు కల్పించడానికి తగిన ఆదాయం లేదని అన్నారు.

అదనపు శిస్తు వల్ల వచ్చే ఆదాయం ఒక్క గోదావరి పైవంతెన నిర్మాణానికి మాత్రమే సరిపోతుందని అంటూ ఆదాయం అభివృద్ధికి యితర విధానాలను సూచించవలసిందిగా ఆయన అభ్యర్థించారు.

చైనా దురాక్రమణ నిరోధానికి తీసుకోవలసిన రక్షణ చర్యల విషయాన్ని ప్రస్తావించి సమైక్యంతో రక్షణ కృషిని పటుతరంగా నిర్వహించాలని ఆయన ప్రజలకు, వివిధ పార్టీలకు విజ్ఞప్తి చేశారు.

మద్యనిషేధ శాఖ మంత్రి శ్రీ ఎం.ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు.

మునిసిపల్ చైర్మన్ డాక్టర్ కోడే వెంకటరావు సన్మాన పత్రాన్ని సమర్పిస్తూ లెవెల్ క్రాసింగ్ వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అవసరమని నీటి సరఫరా పథకానికి గ్రాంటును మంజూరు చేయాలని, స్థానిక బాడ్ మార్కెట్‌ను మునిసిపాలిటీకి అప్పగించాలని, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి పరచాలని విజ్ఞప్తి చేశారు.

వర్తక సంఘం విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం వర్తకుల సంఘం, రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌ల సంయుక్త విజ్ఞప్తిలో ఎక్కువ వ్యాగన్లు సరఫరా చేయాలని ముఖ్యమంత్రిని అర్థించారు.

స్వచ్ఛందంగా బియ్యం సేకరణకు హామీనిస్తూ, ధరలను నిలకడగా వుంచగలమని వారు హామీనిచ్చారు.

అంతకుముందు అత్తిలి కాంగ్రెస్ సంఘం, వాణిజ్యమండలి ముఖ్యమంత్రిని పూలేగించి, 1116 రూపాయల రూపాయి నోట్ల దండను ఆయనకు వేశారు.

అత్తిలి సమితివారు సమితి ప్రాంతంలో 23 వ తేదీవరకు 1, 22, 210 రూపాయలు. 750 గ్రాముల బంగారం వసూలైనట్టు ప్రకటించారు. మారుపేరులో ఆయనకు నాలుగు వేలు రూపాయలు విరాళమిచ్చారు

తణుకులో ముఖ్యమంత్రి 15 వేల రూపాయల విరాళాన్ని స్వీకరించారు.విరాళమిచ్చిన వారిలో శ్రీమతి పెండ్యాల అచ్చాయమ్మ, శ్రీయుతులు ముళ్ళపూడి తిమ్మరాజు, చిట్టూరి ఇంద్రయ్య హైస్కూలు విద్యార్థులుకూడా వున్నారు.

పెంటపాడు సమితి భవనానికి శంకుస్థాపన

పెంటపాడు సమితి కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో సంపాయితీ రాజ్య వ్యవస్థ సఫలమైనదని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు.

భవన నిర్మాణం, ఇతర ఖర్చుల విషయంలో పొదుపుగా వుండాలని ఆయన సమితులకు సూచించారు.

సంపాయితీలు తమ పనిని సక్రమంగా నిర్వహిస్తూవుండే పక్షంలో గ్రామంలో శిస్తు వసూలు కూడా వాటికే అప్పగించే విషయం ఆలోచించబడగలదని ఆయన వెల్లడించారు

మంత్రి శ్రీ అప్పారావు అధ్యక్షత వహించారు, సమితి అధ్యక్షులు శ్రీ వసల నత్యనారాయణ స్వాగతం చెప్పారు.

మంత్రి శంకుస్థాపనకు ఉపయోగించిన వెండితాపీని రాచెర్లవారి శ్రీ కొండారెడ్డి వీర్రాజు 1116 రూపాయలకు పాడారు.

23 వ తేదీన నిడమర్రులో ముఖ్యమంత్రి పెంటపాడు నియోజకవర్గం జమీందారీ రైతుల సమావేశాన్ని ప్రారంభించారు.

కానన సభ్యులు శ్రీ మూర్తిరాజు జమీందారీ గ్రామాల రైతుల యిబ్బందులను వివరించారు.

మొన్నరాత్రి ఇక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ టిక్కెట్ల అమ్మకంలో కొంత వత్తిడి చేసిన విషయాన్ని అంగీకరించారు.

ఇటువంటి విషయాలలో అందుకు సంబంధించిన అధికారులు విషయాన్ని వివరంగా చెప్పి ప్రజలను సన్నింపజేయాలని ఆయన అన్నారు.

నిధికి ఉదారంగా విరాళాలివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ కె. కె. నంబియార్ ఈ సభకు అధ్యక్షత వహించారు.

శ్రీమతి ఎస్. లలిత (గాత్ర సంగీతం), కుమారి ఉమ, కుమారి మహేశ్వరి (భరత నాట్యం), బాపట్ల జాతీయ కళామందిరం (నాటకం) తమ ప్రదర్శనల నిచ్చారు.

శ్రీ వసల సూర్యచంద్రరావు స్వాగతం చెప్పారు.

కలెక్టర్ శ్రీ నాయర్ ఈ సందర్భంలో టిక్కెట్ల అమ్మగా వచ్చిన 1,18,122 రూపాయలను ముఖ్యమంత్రికి అందజేశారు.

డాక్టర్ రంగయ్యగారి కుటుంబ పరామర్శ

ఏలూరు, జనవరి 27—ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి 23 వ తేదీన ఇక్కడకు వచ్చి. స్వర్గీయ మూల్పూరి రంగయ్యగారింటికి వెళ్ళి కుటుంబాన్ని పరామర్శించారు.

శ్రీ సంజీవరెడ్డి వెంట మద్యనిషేధ శాఖా మంత్రి శ్రీ ఎం ఆర్. అప్పారావు, కానన మండలి ఉపాధ్యక్షులు శ్రీ జి యన్. రాజు ప్రభృతులు కూడా వున్నారు.

తర్వాత వారు ఇక్కడ నుంచి పిప్పర వెళ్ళారు.

(4 వకాలం తరువాయి)

ప్రాయం కలిగింది. భారతదేశంలోని వివిధ ప్రాంతాల ప్రజల మధ్యకూడా స్నేహ సంబంధాలు పెంచి జాతీయైక్యతను పటిష్ఠం చేయుటకు ఒక వారం, రెండు వారాలు ఇలాంటి సమావేశాలు వేరు వేరు స్థాయిలలో ఏర్పరిస్తే బాగుంటుంది. మనుషులు ఎంత ఎక్కువగా పరస్పరం కలుస్తూ ఉంటే అంతగా వైరుధ్యాలు తగ్గి సమానత్వం పెరుగుతుంది. మానవుల మధ్య వివిధ రంగాలలో సమానత్వం అహింసాయుత జీవిత విధానానికి పునాది.

ఆకాశవాణి

మంగళవారం, జనవరి 29

(శక 1884 మాఘ 9)

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ, 6-40 ప్రత్యేక వార్తా ప్రసారం, 6-45 భక్తిరంజని : నారాయణదాసు కృతులు వి. వి. రమణయ్యభాగవతర్, చల్లా కృష్ణమూర్తి, మంచిరాజు నత్యనారాయణమూర్తి. 6-55 సూక్తి ముక్తావళి. 7-00 తెలుగులో వార్తలు, 7-15 నేటి విశేషం, 7-20 సంగీత శకలం, 7-30 డుక్కిణీ సౌందరరాజన్, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-30 చదలవాడ నత్యనారాయణ : వయొలిన్. మ॥ 11-30 రాష్ట్రీ గానము : దేశభక్తి గేయాలు, 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుంచి రిలే). 12-10 గీతమంజరి, 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుంచి రిలే), 1-00 పేరంటం: స్త్రీల కార్యక్రమం ప్రబోధ గేయము తేడా; నాటిక-రచన : భమిడిపాటి రామగోపాలం, పాల్గొనువారు : సి. రామమోహనరావు, నండూరి సుబ్బారావు, నండూరి విఠల్, శ్యామసుందర 1-30 డుక్కిణీ సౌందరరాజన్, 1-50 తెలుగులో వార్తలు. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి. 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7 30 సాహిత్యనందిని-స్వీయకవిత : కె వి. ఎస్. శాస్త్రి, ఎస్. నిహెచ్. కృష్ణమాచార్యులు, ఆర్. నరసింహమూర్తి. 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాద్ నుంచి రిలే). 8-00 పాండవజయం: రూపకం, 8-30 ఫిల్మ్ సంగీతం. 8-55 నేటి విశేషాలు, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-30 కథా కాలక్షేపం : ప్రయాగ నరసింహశాస్త్రి, 10 30 ప్రత్యేక వార్తా ప్రసారం, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ, 6-40 ప్రత్యేక వార్తా ప్రసారం, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తి ముక్తావళి. 7-00 తెలుగులో వార్తలు, 7-15 నేటి విశేషం, 7-20 సంగీత శకలం 7-36 హసన్ మొహమ్మద్, 7-45 భక్తిసంగీత్ : భాగీరథీ శర్మ, బృందం, 8-00 ఆంగ్లమున వార్తలు. మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-30 కార్మికుల కార్యక్రమం. 1-00 పేరటం (విజయవాడనుంచి రిలే). 1-30 వాద్యగోష్ఠి, 1-50 తెలుగులో వార్తలు, 2-00 హైదరాబాద్ బి.వలె, సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 దేశభక్తి పాటలు, 6-30 నగరవాణి : చైనా దురాక్రమణను గూర్చిన వద్యపఠన-ఎమ్. రంగారావు; డాక్యుమెంటరీ చిత్ర సమీక్ష' దేశభక్తి గీతాలు, 7-00 తెలుగులో వార్తలు 7-45 రేడియో వార్తావాహిని. 8-00 జోలలు కోరిన పాటలు, 8-15 పరిచయపత్రం శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-30 పాకాల సావిత్రీదేవి, 8-55 నేటి విశేషాలు. 9-00 ఆంగ్లమున వార్తలు, 9-30 హైదరాబాద్ బి వలె, 10-30 ప్రత్యేక వార్తా ప్రసారం, 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

39.42 మీ (3855 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 6-40 ప్రత్యేక వార్తా ప్రసారం, 8-00 హైదరాబాద్ ఎ వలె. మ॥ 11-40 హైదరాబాద్ ఎవలె, 12-10 వేణువు: నిలయవిద్వాంసుడు, 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 పాకాల సావిత్రిదేవి. సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 సాహిత్యనందిని సాహిత్య కార్యక్రమం (విజయవాడ నుంచి రిలే), 7-45 హైదరాబాద్ ఎ వలె. 9-30 హరికథ, 10-30 ప్రత్యేక వార్తా ప్రసారం, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

మద్రాసు-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6-45 మంగళగానం, 7-05 వాద్య సంగీతం, 8-00 మధురగీతం. మ॥ 1-15 వాద్యగోష్ఠి. 1-30 గానమంజరి, 1-50 గీతమంజరి. సా॥ 5-30 మయూరం : కె. వి. వేణుగోపాల అయ్యర్. 7-30 చిత్రగానం, 8-00 సంగీతమాల, 9-55 వాద్య సంగీతం, 10-00 సంగీతామృతం, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-బి

211.3 మీ (1,420 కిలోసై)

ఉ॥ 6-45 సుప్రభాత్ ఎ వలె, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీతమాల, 8-00 ఆంగ్లమున వార్తలు. మ॥ 1-30 ఆంగ్లమున వార్తలు, 1-40 గీతమంజరి, 1-50 తెలుగులో వార్తలు, 2-00 మధుర గీతం. సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం, 6-00 ఆంగ్లమున: వార్తలు, 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6-35 సరస్వతీ రామమూర్తి, 7-00 తెలుగులో వార్తలు, 8-55 నేటి విశేషాలు, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-30 అప్పగింతలు రేడియో సంక్షిప్త శబ్ద చిత్రం (తెలుగు) 10-30 ప్రత్యేక వార్తా ప్రసారం, 10-35 ప్రసార సమాప్తి.

శభాష్ నిజామాబాద్

ఆంధ్రప్రదేశ్ రక్షణ నిధి సేకరణ లక్ష్యాన్ని సాధించడానికి జిల్లాలు ఒకదానితో ఒకటి పోటీపడి తీవ్రంగా కృషిచేస్తున్నాయి. నిర్ణీత లక్ష్యాన్ని యిది వరకే కొన్ని సాధించాయి కూడా. వరంగల్, మెదక్ వంటి జిల్లాలు తమతమ లక్ష్యాన్ని అధిగమించాయి. అయితే నిజామాబాదు జిల్లా ఇప్పటికే లక్ష్యాన్ని మించి రెట్టింపు మొత్తాన్ని సేకరించగలిగింది.

పది లక్షలకు కొద్దిగా మించిన జనాభాగల నిజామాబాదు జిల్లా, రిపబ్లిక్ దినోత్సవం నాటికి పది లక్షల రూపాయలు సేకరించాల్సి వుంది. అయితే ఈ జిల్లాలో ఇదివరకే విరాళాలు నగదు రు. 18 లక్షలు, బంగారం 2,395 గ్రాములు సేకరించబడ్డాయి.

ఈ విధంగా నిజామాబాదు ప్రజలు తలకు ఒక రూపాయి చొప్పున విరాళ మివ్వాలని ఏర్పరచుకొన్న లక్ష్యం అధిగమించి సగటున తలకు రెండు రూపాయలు విరాళంగా యిచ్చారు.

అయితే ఇదొకటే దీని ప్రత్యేకత కాదు. దేశంలో ఏ యితర చక్కెర ఫ్యాక్టరీ కూడా ఇవ్వనంత అధిక మొత్తాన్ని బోధన్‌లోని నిజాం చక్కెర ఫ్యాక్టరీ జాతీయ రక్షణ నిధికి విరాళంగా యిచ్చింది. ఈ చక్కెర ఫ్యాక్టరీలో పనిచేసే ప్రతి కార్మికుడూ అభినందనీయుడే.

నిజామాబాదు జిల్లా పౌరులారా శభాష్!
చక్కెరఫ్యాక్టరీ కార్మికులారా శభాష్!!
మీరు ఇతరులకు మార్గదర్శకులైనారు.

సమాచార పౌరసంబంధాల శాఖ
ఆంధ్రప్రదేశ్

రిపబ్లిక్ దినోత్సవ ప్రతిజ్ఞ

చైనా దురాక్రమణవల్ల దేశ సమగ్రతకు ప్రమాదం ఏర్పడిన ఈ తరుణంలో యీ రిపబ్లిక్ దినోత్సవంనాడు మన దేశాన్ని రక్షిస్తామని మనం ప్రతిజ్ఞ తీసుకుంటున్నాం ఇందుకై సర్వస్వం ధారపోస్తాం.

జాతీయ రక్షణ నిధికి మూడున్నర కోట్ల రూపాయలను సేకరించడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రజలమయిన మనం నిర్ణయించుకున్నాం.

ఇదిరాష్ట్రంలోనిప్రతివ్యక్తిఒకరూపాయి చొప్పున యిచ్చే మొత్తానికి సమానం.

వరంగల్లు, మెదకు వంటి జిల్లాలు యీ లక్ష్యాన్ని అధిగమించాయి.

నిజామాబాదు జిల్లా తన లక్ష్యానికి మించి రెట్టింపు సేకరించింది.

ఇతరులు మీ మార్గాన్ని అనుసరిస్తారు.

ఈ లక్ష్య సాధనకు మాతో సహకరించండి.

మీరూ మీకు చేతనైనంత విరాళం ఇవ్వండి.

స. పౌ. సం. శా. ఆం. ప్ర.

ఆంధ్రజ్యోతి

పాడిపంటలు

ప్యాకేజి పథకం - వ్యవసాయాభివృద్ధికి మూలం

దేశంలో అప్పటికే సంస్కృతి సౌందర్యంతో భాగ్య భోగ్యాదులతో తులతూగుతున్న ఏడు జిల్లాలను వ్యవసాయాభివృద్ధిని సాధించడానికి ఎన్నుకొని, భారత ప్రభుత్వం రెండు సంవత్సరాల క్రిందట మొదటి సారిగా కర్యలను తీసుకుంది. అప్పుడు అందరికీ అది అసాధారణమైన కర్యగా కనిపించింది.

దక్షిణాదిన తంజావూరు, పశ్చిమ గోదావరి బీహార్‌లో షహాబాద్, మధ్య ప్రదేశ్‌లో రాయపూర్ ఉత్తర్ ప్రదేశ్‌లో అలిఘర్, రాజస్థాన్‌లో పాలి, పంజాబ్‌లో లూధియానా ధాన్యాగారాలుగా ఖ్యాతి లో వున్నాయి. తమ రాష్ట్రాలు, ఇదుగు పొదుగు రాష్ట్రాల అవసరాలను కూడా అవి తీరుస్తున్నాయి

సాంద్ర వ్యవసాయ కార్యక్రమం, అమలుకు ఈ జిల్లాలను ప్రభుత్వం ఎన్నుకున్నది

అయితే యీత భాగ్యవంతమైన ఈ జిల్లాలను ఎందుకు ఎన్నుకున్నారు? అన్న ప్రశ్న ఉత్పన్న మౌతుంది. సమాధానం సులభం రైతులకు కావలసిన అవసరాలను, సప్లయిలను యితర సౌకర్యాలను సకాలంలో తగినంతగా అందజేసి వ్యవసాయోత్పత్తిని "గరిష్ట ప్రమాణానికి" తీసుకు రావడమే.

జిల్లా సాంద్ర వ్యవసాయ కార్యక్రమాన్నేస్వల్పంలో ప్యాకేజ్ కార్యక్రమం అంటారు. భూమిని సాగుచేసే కృషీవలులతో సంప్రతించి ఉత్పత్తిపథకాన్ని తయారుచేయడంతో ప్యాకేజి కార్యక్రమం అమలుకునాంది ప్రస్తావన వ్యక్తిగతంగా ఒక్కొక్క వ్యవసాయ దారుని భూమిలో ఎంతవరకు ఉత్పత్తిని అధికం చేయ వీలౌతుంది, అన్న విషయాన్ని రసాయనిక ఎరువుల మేలురకం విత్తనాలు వచ్చిఎరువు క్రిమి సంహారక మందులు మొదలైనవి అందుకు ఎంత కావలసి వుందన్న అంశాన్ని, ఎంతడబ్బు అప్పులక్రింద యివ్వవలసివుంటుంది అన్న విషయాలన్నిటినీ ఆ పథకం తయారు చేసేప్పుడు తర్పిస్తాడు ఈ స్థానిక పరిశీలన పూర్తయిన తర్వాత కేంద్రసహకారబ్యాంకు ఈ అప్పును కొంత వస్తుూపరంలోను, మరికొంత డబ్బు రూపంలోను యిస్తుంది.

వ్యక్తిగతంగా ప్రతి రైతు మంచి పొరవ తీసుకొని, తన భూమిలో ఎక్కువ పంటను పండించడానికి అవకాశం యివ్వబడుతుంది. అయినప్పటికీ, రైతులు తమ భూములలో ప్యాకేజ్ కార్యక్రమం అమలుకు సమ్మతించేలా చేయడానికి విస్తరణశాఖ సిబ్బంది సర్వవిధాల ప్రయత్నిస్తుంది. ఈ ఏడు జిల్లాలోను పెద్దఎత్తున సమన్విత ప్రదర్శనలు ఏర్పాటు చేయబడినాయి.

పోర్డు సంస్థ సహకారంతో అమలుపరచబడుతున్న ఈకార్యక్రమంవలన ఆ జిల్లాలలో తృతీయ ప్రణాళికాంతానికి ఉత్పత్తి 50 నుంచి 60 శాతం పెరుగుతుందని అంచనా. తృతీయ ప్రణాళికాంతానికి దేశమంతటా వ్యవసాయోత్పత్తి 31 5 శాతం మాత్రమే పెరుగుతుందని భావిస్తున్నారని ఈ సందర్భంలో గుర్తుంచుకోడం అవసరం. కొన్ని జిల్లాలలో ప్రదర్శన క్షేత్రాలలో వ్యవసాయోత్పత్తి అద్భుతంగా అధికమైంది షహాబాద్‌లో అభివృద్ధి శాతం 49 నుంచి 299 వరకు పెరగగా పశ్చిమగోదావరి జిల్లాలో అపరపు ఉత్పత్తి 83శాతం వుంది.

ఈ ఏడు జిల్లాలలోను 140 బ్లాకులలో ఈ కార్యక్రమాన్ని అమలు పరచాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు వీటిలో 116బ్లాకులలో ఈ కార్యక్రమం అప్పుడే అమలుపరచబడుతున్నది ఈ కార్యక్రమం ప్రకారం వ్యవసాయం కొనసాగింది బడుతున్న ప్రాంతం ఎడు రెట్లు పెరిగింది 1960-61లో మూడు లక్షల యకరాలుండే యిప్పుడు ఆ ప్రాంతం 22 లక్షల యకరాలకు పైగా వున్నది రసాయనిక ఎరువులు యితర ఎరువుల మూలంగా ఉత్పత్తి 30 నుంచి 50 శాతం పెరుగు తుందని, మేలురకం విత్తనాలు తల్లిన ఫలితంగా అది 5 నుంచి 16 శాతం అధిక మౌతుందని నివుణులు భావిస్తున్నారు ఈ ప్యాకేజి కార్యక్రమం అమలు పరచ బడుతున్న జిల్లాలలో రసాయనిక ఎరువులకు గిరాకీ పెరిగింది

ఈ విజయంలో ఉత్సాహం పొందినదై కేంద్ర ప్రభుత్వం 1962 భాద్ పంటకు, మాండ్య (మైసూరు,) పాలఘాట్, అల్లెపీ (కేరళ,) సంబల్పూర్ (ఒరిస్సా) సూరత్ గుజరాత్‌లలో ఈ ప్యాకేజ్ కార్యక్రమాన్ని అమలుపరచింది రాబీ పంటకాలంలో పశ్చిమ బెంగాల్‌లోని బర్ద్వాన్ జిల్లాలో ఈ కార్యక్రమం అమలు పరచబడింది మహారాష్ట్రలోని థందారా జిల్లాలోను, అస్సాంలోని కచార్ జిల్లాలోను, జమ్ము కాశ్మీర్‌లో ఆరు జిల్లాలలోను పథకం అమలు పరచబడినది. ఈ సంవత్సరం భాద్ పంటకాలంలో ఈ కార్యక్రమం నిర్వహణ దశలోకి వస్తుంది

తంజావూరు నుంచి లూధియానా వరకు 'నాగలి పట్టి పనిచేసే సామాన్యులు" ప్రతివారు ఈ కార్యక్రమంలో హృదయపూర్వకంగా సహకరించడమే యిది ఎంతవరకు విజయవంతమైందీ విశదీకరిస్తుంది. తంజావూరు జిల్లాలోని కివలూర్‌లో ఈ కార్యక్రమం అమలు పరచబడిన మొదటి సంవత్సరమే. ఆహార ధాన్యాల ఉత్పత్తి 10 శాతం పెరిగిందని పంచాయతీ సంఘ అధ్యక్షుడు శ్రీ షన్ముఖ సుందరం చెప్పాడు ఎకరానికి 8430 పౌన్లు ధాన్యాన్ని పండించి అతడురాష్ట్రపంటబోటీ బహుమతిపొందాడు

బీహార్ రాష్ట్రంలో షహాబాద్ జిల్లాలో బిహస్‌పురాకు చెందిన జైరామ్ తివారీకూడా యిట్టి విజయాన్నే సాధించాడు. అంతవరకు సంవత్సరానికి 10 మణుగులు పంట పండుతున్న చేనులో 26 మణుగులు ధాన్యాన్ని అధి వరకు 100 మణుగులు పండుతున్న దేశలో 300 మణుగుల బంగాళ దుంపలను పండించాడు.

అలీఘర్‌లో భీమా గ్రామానికి చెందిన భూప్ సింగ్ ఈ ప్యాకేజి కార్యక్రమాన్ని చాలా గొప్పగా ప్రశంసించాడు."అంతవరకు 17 మణుగులు మాత్రం మొక్కజొన్న పండుతున్న చేలో నేను 30 మణుగులు పండింత గలిగాను." అని అతడు చెప్పాడు. అతడు అమెరికా ప్రతినిధికూడా ఎక్కువగా పండింత గలిగాడు. "మొక్కజొన్న, ప్రతి మూలంగానే నాకు సంవత్సరానికి రు 4000 నికరాదాయం లభిస్తున్నది" అని అతడు చెప్పాడు.

అయితే అన్ని దశలలోను అన్నిపనులు ఎట్టి కష్టాలు యెదుర్కోకుండా సాఫీగా సాగిపోయాయని చెప్పడానికి వీలులేదు. విస్తరణ శాఖాధికారి సలహాలను పుచ్చుకొని భూమి మీద కొత్తరకపు పంటను పండించవద్దని తోటిరైతులు తనకు సలహా యిచ్చి తనను నిరుత్సాహపరచ ప్రయత్నించారని తంజావూరులో కట్టాబ్లాకుకు చెందిన రాజగోపాల్ చెప్పాడు ఆరంభంలో కొత్త పంట అంత మంచిదిగా కనిపించినపుడు "మేము ఆ విధంగా చెప్పామని" ఆ ప్రక్కవారు ఒప్పుకున్నారు ఈ కొత్తరకం పంట పూతపూసే కాలానికి ముందే త్వరగా పెరిగింది ఈ నూతన వడ్లగింజల తమకు కావాలని అతని తోటి రైతులు ఉత్సాహంతో ముందుకు వచ్చారు

ఈ ప్యాకేజి కార్యక్రమం అమలు పరచబడుతున్న ప్రాంతాలలో దేశంలో ఏర్పడిన ఈ అత్యవసర పరిస్థితి వలన కార్యకలాపాలు ఉధృతం చురుగ్గా సాగుతున్నాయి. అందుబాటులోవున్న భూమినంతా సాగుక్రిందకు తీసుకురావడానికి అక్కడి రైతులు "అదనంగా" కృషిచేస్తున్నారు. ఈ అత్యవసర పరిస్థితిలో అధిక కృషి అవసరమని వారు గ్రహించారు. "ఈ క్లిష్ట పరిస్థితిలో మన దేశంలో ఆహారంకొరత లేకుండా వుండాలంటే కష్టించి పనిచేసి, అదనంగా ఆహార ధాన్యాలను పండించడం మన విద్యుక్త ధర్మమై వుందని మనందరం గుర్తించాలి." అన్న మాటలే ఆ జిల్లాలలో తరచు వినవస్తాయి. ఈ భావమే మనకు అక్కడ ప్రతిధ్వనిస్తుంది.

ఈ జిల్లా సాంద్ర వ్యవసాయ కార్యక్రమం అనేక విధాల ఉపయోగ పడుతుందని చెప్పాలి. "విద్యావంతులు భూసేద్యాన్ని స్వీకరించాలి" అనే నినాదానికి యిది బలం చేకూరుస్తుంది. అంతేగాక యిది వ్యవసాయ వృత్తిని యితర వృత్తుల వలెనే ఆకర్షణీయమైంగా చేస్తుంది. పంజాబు రాష్ట్ర పంట పోటీలలో ప్రథమబహుమతి పొందిన కిషన్ సింగ్ కుమారులు ముగురిలోను ఇద్దరు ఇపుడు వ్యవసాయాన్ని చేబట్టారు. పంజాబు విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రులయిన వీరు తమ స్వగ్రామమైన జాందియాలోయిప్పుడు వ్యవసాయాన్ని ఆధునిక పద్ధతులలో ఎట్టాన శాస్త్ర పరిశోధనల ఫలితాలను అనుసరిస్తూ నిర్వహిస్తున్నారు.

అందుచేత 60 సంవత్సరాల వయసుగల కిషన్ సింగ్ తన యిద్దరి కుమారులనుచూచి జిల్లాలో తీవ్రసాగు కార్యక్రమాన్ని చూచి గర్విస్తున్నాడంటే అందులో ఆశ్చర్యమేముంది?

చెఱకు ఎక్కువ పండించే మార్గం

కారణాంతరాల వలన విత్తనం కొరకు నరికిన చెఱకు, నాటకుండా ఒకటి రెండు రోజులపాటు నిలవయుంచ వలసివచ్చి, ఆ తర్వాత నాటిన మొలక తక్కువగా పుడుతుంది. కాని చెఱకు విత్తనమును గనుక రెండు నుంచి నాలుగు గంటల పాటు నీటిలో నానబెట్టి నాటిన, కాబా విత్తనపు ముక్కలను నాటినప్పటికంటే ఎక్కువ శాతం మొలక పుడుతుందని ఉత్తర ప్రదేశ్‌లోని లక్నోయందు కల భారత చెఱకు పరిశోధనా సంస్థయందు జరిపిన పరిశోధనలను బట్టి తెలియవచ్చింది.

విత్తనపు చెఱకును నరికిన తర్వాత నాటకుండా ఎన్నిరోజులు నిలవయుంచితే అంత తక్కువ శాతం మొలకెత్తుటమేకాక, మొలకలు చాల మెల్లగా పుట్టుకొస్తాయి. అయితే పైన చెప్పిన ప్రకారం నీటిలో రెండు నుంచి నాలుగు గంటలసేపు విత్తనపు చెఱకును నానబెట్టి నాటిన ఎక్కువ శాతం మొలక పుట్టుటమేకాక, అట్టి విత్తనపు మొక్కనుంచి వచ్చిన పైరు చక్కగా పెరిగివస్తుంది.

గోరుచిక్కుడు గింజల పిండి: పశువులకు మంచి తిండి!

దక్షిణ భారతదేశంలో అంతగా లేదుకాని, ఉత్తర భారతదేశంలో గోరుచిక్కుడు గింజలను ఉలవలను మేపినట్లుగా పశువులకు మేపుతారు ఈ రోజున గోరుచిక్కుడు గింజలకు మరో రూపాన ఎంతో గిరాకీ వచ్చింది. ఇప్పుడు గోరుచిక్కుడు గింజలనుంచి ఒక విధమైన బంక పదార్థం తయారుచేస్తున్నారు. ఈ పరిశ్రమ మన దేశంలో బాగా విస్తరిస్తోంది గోరుచిక్కుడు గింజలనుంచి బంక పదార్థమును వడగట్టిన తర్వాత పిండిలాంటి (మీల్) పదార్థం మిగిలిపోతుంది. ఈ పిండి కూడా పశువులకు మంచి తిండి! అంతేకాకుండా గోరుచిక్కుడు గింజలకంటే ఈ పిండి చౌక.

విత్తనాలలో లభించే ఆహారపదార్థాలన్నీ పిండిలో లేకపోయినప్పటికీ, విత్తనాలు బదులు ఈ పిండిని పశువులకు మేపుటలో ఎట్టి ఆక్షేపణ లేదు. ఈ పిండిలో మాంసకృత్తులు దండిగా వున్నాయి. ఇతర ఆహారంతోపాటు ఈ పిండిని కలిపి పశువులకు మేపవచ్చును.

ప్రతి సంవత్సరం గోరుచిక్కుడు విత్తనాలనుంచి బంక పదార్థం తీసిన తర్వాత దాదాపు 17,500 టన్నుల పిండి లభిస్తోంది ఈపిండిని పశువులకు తిండిగా వాడితే ఎంతో మంచిది. ఈ విత్తనాలనుంచి తీసిన బంక పదార్థం నేడితర దేశాలకు ఎగుమతి చేయబడుతోంది, ఆ విధంగా మనకు విదేశీ మారక ద్రవ్యం లభిస్తున్నది. పశువులకు గోరుచిక్కుడు విత్తనాలనే మేపిన మనకిట్టి లాభం చేకూరదు.

నేడు మన దేశాన్నెదుర్కొన్న నిపక్కర పరిస్థితులనుబట్టి అలాగే విదేశీ మారక ద్రవ్యం మరింత ఎక్కువ సంపాదించడానికి గోరుచిక్కుడు విత్తనాలకు బదులు, బంక తీసినతర్వాత మిగిలిన పిండినే రైతులు తమ పశువులకు మేపమని మా సలహా.

ఏపుగా యెదిగిన ఎనిమిది నెలల చెఱకుతోట



"ఆంధ్రజ్యోతి"లో ప్రచురించిన చికిత్సా విధానాన్ని పాటించగా, ఎక్కువగా పాలయిచ్చి, పోటీలో ప్రథమ బహుమతిపొందిన ఆవు (విజయవాడ వాస్తవ్యులు శ్రీ డి. రామానుజయ్యగారిది)

పొగాకు, టొమాటోల పెంపకం: రైతులకు కొన్ని సలహాలు

ఎక్కువ దిగుబడి రావాలంటే అదనులో నాట్లు వేయాలి. సిగరెట్టు పొగాకు నాట్లు అక్టోబరు మాసపు వారం నుంచి నవంబరు మొదటి వారంలో వేయుట శ్రేష్ఠము. "హేరిజన్ స్పెషల్", "ఛాతము" అను రెండు మేలు రకములు ఇది వరకు సాగులో నున్నవి. ఈ మధ్య "డెల్ క్రెస్టు" అను కొత్తరకము వ్యాప్తిలోనికి వచ్చినది. ఇది నాణ్యమైన "గ్రేడు పొగాకు" పంటను ఎక్కువగా నిచ్చును; కనుక అధిక లాభము వచ్చును.

పొగాకు పంటకు తగినంత పశువుల ఎరువు, రసాయనికపు బెరువులు వేయాలి. చిన్న మొక్కలుగా ఉన్నప్పుడే నత్రజని అందుబాటులో ఉండాలి. ఎకరాకు 20 పౌన్లు నత్రజని, 20 పౌన్ల భాస్వరము, 20 పౌన్లు పొటాష్ నాట్లకు ముందు నాగటి చాళ్లలో వేయుట మంచిది. ఆరోగ్యముగా నుండి బాగా వేరు తొడిగిన నారు మొక్కను వేయుట చాలా అవసరము.

న్యూఢిల్లీ వ్యవసాయ పరిశోధన స్థానములో జరిగిన పరిశోధనల ఫలితంగా "బొరాన్" అనే పదార్థము టొమాటో మొక్కలకు అత్యవసరమని, అది లేనందువల్ల మొక్కలు బాగా ఎదుగక నేలకంటుకొని వుండటమే గాకుండ, వాటినుంచి వచ్చే టొమాటో పళ్ళు సరిగా కాపునకు రాక పళ్లు బద్దలయి యుంటాయని తేలింది. అదీగాక, ఈ టొమాటో పళ్ళకు సరియైన రంగు రానందువల్ల మార్కెటులో ధరకూడా తక్కువగా నుంటుంది.

సాధారణంగా ఇసుక నేలలు తల్కాభూములు, నున్నము పాలు ఎక్కువగాయున్న భూములలోను ఈ బొరాను పదార్థము తక్కువగా ఉంటుంది. కొన్ని సమయాలలో పొలాలకు ఎక్కువగా నున్నము వేసినందువలన, అది భూమిలో వున్న బొరాను పదార్థాన్ని మొక్కలకు అందకుండా జేస్తుంది.

కనుక ఇటువంటి నేలలకు వెలిగారాన్ని నీళ్ళలో కలిపి మూడు సార్లు పిచికారి చేయాలి. మొదటిసారి నారుమడిలోను, నాట్లు అయిన తర్వాత 3 లేక 4 వాలముల కొకసారి చొప్పున మరి మరి రెండు సార్లూనూ ఈ మందును పిచికారి చేయాలి 2 లేక 2½ ఔన్సుల వెలిగారాన్ని నాలుగు గ్యాలన్ల నీటిలో (అంటే ఒక కిరసనాయలు డబ్బా) కలిపి ఎకరాకు 50 లేక 60 గ్యాలన్ల ద్రావకం తల్లితే చాలు

వరి పొలాలలో వేరుశనగ, నీలి మిశ్రమ పంట

మన రాష్ట్రములో వచ్చియాకు ఎరువుకే నీలి పైరును విస్తారముగా సాగుచేస్తున్నారు దీనిని విడిగాలేక మిశ్రమ పంటగా వేస్తున్నారు పైర్లకు కావలసిన ముఖ్య పోషక పదార్థము నత్రజని ఇది వచ్చి నీలి పైరునందు 0 68 శాతమున్నది

మాగాణి భూములలో వరి కోసిన తరువాత ఒక యకరాలో వేరుశనగ, నీలి మిశ్రమ పంట వేసినట్లయితే వేరుశనగ తీయగానే నీలి ఏపుగా ఎదిగి రెండు ఎకరాల వరికరిబోయే వచ్చియాకును ఇస్తుంది. పరిపంట దిగుబడి గూడా అధికమగును. సహజ గోబర్ పరి జిల్లాలో సాంద్ర వ్యవసాయ పథకము అమలులో నున్న ప్రాంతములందు ఉత్సాహవంతులైన రైతులు ఈ పద్ధతి నవలంబించి ఎకరాకు 825 పౌన్ల నుంది 952 పౌన్ల వరి ధాన్యమును అధికంగా పండింత గలిగారు.

నాగటి చాలులో వేరుశనగలను నాటిన తర్వాత, వెంటనే ఎకరాకు ఎనిమిదిలేక పది పౌన్ల చొప్పున నీలి విత్తులను వెదజల్లి కంపతో గాని, గుంటకతోగాని కప్పవలెను.

వరిచేలలో వేరుశనగను పైరు చేయునప్పుడు నీలి పైరు కూడ కలిపి పెంచుట లాభము.

పొగాకు మాగుడు తెగులు

పొగాకు పండింపు అన్ని ప్రాంతములందు మాగుడు తెగులు సర్వసాధారణముగా కాన్పించు చున్నది.

నారు మడులందు పొగాకు మొక్కలు వాడిపోయి వ్రేలాడి పడిపోవును. సాధారణముగా, మొక్క కుదురువద్ద కాండము దెబ్బతిని పోవును. ఒక్కొక్కప్పుడీ తెగులు విపరీతముగా వ్యాపించి ఆరోగ్యముగా నున్న మొక్కలు కొద్ది గంటల్లో మాడిపోతాయి.

2–2–50 బోర్డో మిశ్రమమును గాని, లేక 10 గ్యాలన్ల నీటిలో 4 ఔన్సుల చొప్పున పెరినాక్సు మందును గాని మొక్కలపై పిచికారి చేసిన ఈ తెగులు నడుపులో వుంటవచ్చును.

నారు మడియందు నారుమొక్కలు మొదటి జత ఆకులు తొడగగానే ఈ మందులు చల్లుట ప్రారంభింపవలెను.

బాగా వర్షములు పడిన తరువాత, పొగాకు నారుమడిపై, ఈ మందులలో నేదో ఒక దానిని చల్లుటవలన ఎంతో మేలు కలుగును. విత్తిన మూడు వారములకు నారుమడిపై మొదటిసారిగా మందు చల్లవలెను. తెగులు లక్షణములేవైనా కన్పించిన, ఇంకా ముందుగనే మందు చల్లవలెను. తరువాత వారము రోజులకు రెండోదఫా,మరి వారము రోజులకు మూడోదఫా - మందు చల్లవలెను. వర్షములు విడవకుండా పడుచు, వాతావరణము మబ్బులతో వున్న వారము రోజులకు ఐదులు అయిదురోజుల కొకసారి మందు చల్లవలెను. వాతావరణము మబ్బులవట్టి రోజులకొలది తేమగా వున్నప్పుడు మాత్రమింకా కొన్ని సార్లు మందు కొట్టితవలెను.

పొగాకు లద్దెపురుగు

నారు మడులందు పొగాకు మొక్కలపై లద్దె పురుగు లప్పుడప్పు డమితముగా నాశనము చేయును నీటిలో కలసిపోవు 50 o/o డి. డి. టి మందును నారుమడి యందలి మొక్కలపై చల్లి ఈ పురుగులను తేలికగా మట్టుపెట్టి వచ్చును

25 గ్యాలన్ల నీటిలో ఒక పౌను డి.డి టి పొడిని కలిపిన సరిపోవును 600 తదరపు గణముల విస్తీర్ణము గల సారు మడికి పదిగ్యాలన్లు కొట్టిన సరిపోవును ఈ మందు చాల చౌకయే గాక, ఈ పురుగులపై బాగా పని చేయును

టొమాటో తోటకు కొన్ని మెళకువలు

రామములగ పైరుకు నీరుపెట్టుటలో చాల జాగ్రత్త వహించవలెను. తేమ, వాతావరణముగల ప్రాంతములందు రామములగకు నీరు పెట్టనవరంలేదు. కాగా బెట్ట ప్రాంతములందు మాత్రము నీరు పెట్టకుండా రామములగను పెంచలేము.

వాతావరణము వేడిగా నున్నపుడు రామములగ పైరుకు ప్రతి వారమునకు లేక ప్రతి పది రోజులకొకసారి నీరు పెట్టవలసి యున్నది. కాని శీత కాలమునందు మాత్రము తక్కువగా పెట్టవలసి యున్నది. ఈ కాలమునందు నీరెక్కువగా పెట్టిన పూత రాలిపోవుట జరుగును.

బాగా మంచు కురిసే కాలంలో నీరు పెట్టవలసి యుండును. తమ్మాలంగా నేలలో నున్న వేడిమి మరీ తగ్గిపోకుండా చేయుటకు నీరుపడును. అప్పుడు మంచు దెబ్బ తగలకుండా పైరును రక్షించుట జరుగును.

నేల బాగా ఎండిపోయిన తరువాత నీరదే పనిగా పెట్టిన రామములగ పండ్లు పగిలిపోవుట జరుగును. ఇక చివరి కాలంలో నీరదే పనిగా పెట్టినపుడు, రామములగ పండ్ల నిండ నీరు పట్టి, అంత మంచి రకమైన పండ్లు చేతికి రావు.

కాబట్టి రామములగ పైరుకు మరీ ఎక్కువ కాకుండా ఒక మోస్తరు తేమ ఎల్లప్పుడు ఉండేటట్టుగా నీరు పెట్టవలెనే సూత్రాన్ని గుర్తుంచుకో వలసి యున్నది.

కోత

రామములగ కాయలను గాని, పండ్లను గాని ఎప్పుడు కోయాలనేది అసలు వాటినే స్థితిలో వినియోగించదలచుకొంటిమో దానిని బట్టి వుంటుంది.

మార్కెట్టు చేయుటకుగాని, మరొక విధంగా డబ్బులలో విలువ వుంచుటకుగాని రామములగ పండ్లను కోయ దలచినపుడు "పిందుగా పండిన వాటినే" ఎన్నుకొనవలసి యుండును. కోసిన 24 గంటలలోపలనే యాని వినియోగించబడును గాబట్టి తక్కువగా పండిన వాటినే కోయవచ్చును. ఈ దశలో, పండుకు నిండుగా రంగువట్టి, చేతితో పట్టుకుంటే మెత్తువుగా నుండును.

మామూలుగా తినుటకైన, 'పండిన' వాటినే కోయవలెను. ఇటువంటపుడా పండు రంగు ఎరుపు గులాబి వర్ణమున నుండును. చేతితో పట్టుకున్నప్పుడు మెత్తగా నుండును.

కోసిన వాటిని అదే ప్రదేశంలోనే మార్కెట్టుకు వేయదలచిన అవి దోరగా పండినపుడు అంటే గులాబి రంగున నున్నపుడుగాని లేక ఆ రంగునకు మారుతున్నపుడుగాని కోయవలెను అంటే తొడిమదగ్గర కొద్దిగా గులాబి రంగు చాయన నుండును మిగతా భాగము తాగులోని రంగునకు మారుచుండును

దూర ప్రదేశములందున్న మార్కెట్టుకు మాత్రము బాగా ముదిరిన కాయలనే కోయవలసి యుండును ఈ దశలో లేత ఆకుపచ్చరంగుగనే వుండును బాగా పెరిగి ముగిరియు దును విత్తనముల నావరించియున్న గుజ్జు జిల్లికవలె నుండును మంచి పదునైన కత్తితో కోసినపుడీ విత్తులు తెగకుండా తప్పించుకపోవును ఈ దశలో కొన్ని రకాల రామములగ కాయల అడుగుభాగము లేత రంగునగాని, లేక తెలుపున గాని వుండును.

పశువైద్యం

"అభినవ సహదేవ" స్వర్గీయ యేజెళ్ల శ్రీరాములు చౌదరి

పార్శ్వశూల, పీనస, పరిశమము, వాతము, గళరోగము, కడుపు బ్బు జ్వర పారంభం, శ్వాసకాసలు వాత జ్వరముగల జంతువులకు, విరోచనములగు వాటికి చల్లని నీటిని త్రాగించరాదు. మందులను కూడ వేడి నీటితో అనుపానం కలిపి యివ్వాలి

మూర్ఛ, పైత్యము ఎండవలన కలిగిన దాహమునకు, విషప్రయోగాలు, అలసట మొదలగు వ్యాధులకు చల్లని నీటిని త్రాగించాలి. మూర్ఛ, స్మారకము తప్పడము కండ్లు చీకట్లుకమ్మిన జంతువులకు చల్లని నీళ్ళను ముఖముమీద కొట్టిన తెలివివచ్చును.

ప్రత్తి గింజలు పశువులకు కిలుగు వాత, పిత్త, శ్లేష్మమువలన కలిగిన రోగములలో వాడవచ్చు, మేహమును, కాకను అణచును ప్రత్తి గింజలను దానాలో కలిపి పశువులకు, పాడి పశువులకు పెట్ట వచ్చును.

వేడిపాలన్నము కుక్కలకు ఆహ్లాదకరముగా నుండును. వాతమును పోగొట్టును. బలము చేయును. విరోచనము కావించును. రక్త పుష్టి. వీర్యపుష్టి. ఆయువును వృద్ధి చేయును. ముసలి కుక్కలకు, చిన్న కుక్కలకు అనుకూలించి ఉండును. పాలలో మిరియాలపొడి కొద్దిగా జేర్చి కుక్కలకు యిచ్చిన సౌమ్యముగా పనిచేయును.

ముసలగ పువ్వు వగరుగా ఉండును. జంతువులకు తినిపించిన వీర్య పుష్టిని చేయును. తేజస్సు, రుచిని పుట్టించును. ముసలగ పువ్వు తేనె కలిపి యివ్వవలెను. ముసలగ పువ్వులు, మిరియపు గింజ, ఉప్పు కలిపి వలగ నూరి కొంచెం పశువులకు కలిగిన కంటి పువ్వులు. పొరలకు వెన్న పూసలో కలిపి పెట్టిన తగ్గి పోవును.

జముగల ప్రాంతములందు రామములగకు నీరు పెట్టనవరంలేదు. కాగా బెట్ట ప్రాంతములందు మాత్రము నీరు పెట్టకుండా రామములగను పెంచలేము.

వాతావరణము వేడిగా నున్నపుడు రామములగ పైరుకు ప్రతి వారమునకు లేక ప్రతి పది రోజులకొకసారి నీరు పెట్టవలసి యున్నది. కాని శీత కాలమునందు మాత్రము తక్కువగా పెట్టవలసి యున్నది. ఈ కాలమునందు నీరెక్కువగా పెట్టిన పూత రాలిపోవుట జరుగును.

బాగా మంచు కురిసే కాలంలో నీరు పెట్టవలసి యుండును. తమ్మాలంగా నేలలో నున్న వేడిమి మరీ తగ్గిపోకుండా చేయుటకు నీరుపడును. అప్పుడు మంచు దెబ్బ తగలకుండా పైరును రక్షించుట జరుగును.

నేల బాగా ఎండిపోయిన తరువాత నీరదే పనిగా పెట్టిన రామములగ పండ్లు పగిలిపోవుట జరుగును. ఇక చివరి కాలంలో నీరదే పనిగా పెట్టినపుడు, రామములగ పండ్ల నిండ నీరు పట్టి, అంత మంచి రకమైన పండ్లు చేతికి రావు.

కాబట్టి రామములగ పైరుకు మరీ ఎక్కువ కాకుండా ఒక మోస్తరు తేమ ఎల్లప్పుడు ఉండేటట్టుగా నీరు పెట్టవలెనే సూత్రాన్ని గుర్తుంచుకో వలసి యున్నది.

కోత

రామములగ కాయలను గాని, పండ్లను గాని ఎప్పుడు కోయాలనేది అసలు వాటినే స్థితిలో వినియోగించదలచుకొంటిమో దానిని బట్టి వుంటుంది.

మార్కెట్టు చేయుటకుగాని, మరొక విధంగా డబ్బులలో విలువ వుంచుటకుగాని రామములగ పండ్లను కోయ దలచినపుడు "పిందుగా పండిన వాటినే" ఎన్నుకొనవలసి యుండును. కోసిన 24 గంటలలోపలనే యాని వినియోగించబడును గాబట్టి తక్కువగా పండిన వాటినే కోయవచ్చును. ఈ దశలో, పండుకు నిండుగా రంగువట్టి, చేతితో పట్టుకుంటే మెత్తువుగా నుండును.

మామూలుగా తినుటకైన, 'పండిన' వాటినే కోయవలెను. ఇటువంటపుడా పండు రంగు ఎరుపు గులాబి వర్ణమున నుండును. చేతితో పట్టుకున్నప్పుడు మెత్తగా నుండును.

కోసిన వాటిని అదే ప్రదేశంలోనే మార్కెట్టుకు వేయదలచిన అవి దోరగా పండినపుడు అంటే గులాబి రంగున నున్నపుడుగాని లేక ఆ రంగునకు మారుతున్నపుడుగాని కోయవలెను అంటే తొడిమదగ్గర కొద్దిగా గులాబి రంగు చాయన నుండును మిగతా భాగము తాగులోని రంగునకు మారుచుండును

దూర ప్రదేశములందున్న మార్కెట్టుకు మాత్రము బాగా ముదిరిన కాయలనే కోయవలసి యుండును ఈ దశలో లేత ఆకుపచ్చరంగుగనే వుండును బాగా పెరిగి ముగిరియు దును విత్తనముల నావరించియున్న గుజ్జు జిల్లికవలె నుండును మంచి పదునైన కత్తితో కోసినపుడీ విత్తులు తెగకుండా తప్పించుకపోవును ఈ దశలో కొన్ని రకాల రామములగ కాయల అడుగుభాగము లేత రంగునగాని, లేక తెలుపున గాని వుండును.

బంధ వ్యాధులు మొదలైనవి మానవులకు జంతువుల ద్వారా వ్యాపించెడు రోగాలు. కావున జబ్బుగల పశువులపాలను వాడరాదు.

మీ జంతువులకు గాయములు తగిలి ఆ గాయములకు వైద్యము చేయని ఎడల ఈగలు వ్రాలి అందులో గ్రుడ్లను పెట్టుట వలన పురుగులు పడును. పురుగులు మాంసమును తినుటవలన పుండ్లు మానవు. కావున ఆ పుండ్లను గురించి జాగ్రత తీసుకొని మందులు వాడాలి.

కోళ్ళకు సరిపోయినంత ఆహారము, అన్ని వేళల లభ్యమయ్యే నీరు చాల అవసరము. ఆహారము, నీరు సరియైనంత లేకపోయినచో కోళ్ళలో మరణాలు, ముఖ్యంగా బలహీనమైనా మందలో సంభవించును. పరిశుభ్రమైన నీరు ఎల్లపుడు వాటికి అందుబాటులో ఉండేటట్లు చూడాలి.

ఒంగోలుజాతి పశువులు బిందాంతరములో ప్రఖ్యాతిచెందినవి. కావున ఎద్దులను మేపండి.

ఫలించిన చికిత్స

డాక్టర్ రామకృష్ణగారికి—

నా ఆవు మీ దయవల్ల సుఖంగా ఈనింది. ముర్రుపాలు 13 శేర్లు యిచ్చింది. నా ఆవు యింత అభివృద్ధి చెందడానికి కారణం మీరు "ఆంధ్రజ్యోతి"లో ప్రచురిస్తున్న సలహాలే. ఇందుకు మీకు నాకృతజ్ఞత ఎలాతెలపాలో తెలియడం లేదు పాల పోటీలో కూడా మా ఆవు ప్రథమ బహుమతి పొందినదని వ్రాయడానికి మిక్కిలి సంతోషిస్తున్నాను మీకు నా ధన్యవాదములు.

ఇట్లు,

డి. రామానుజయ్య,

విజయవాడ-2.

డాక్టర్ రామకృష్ణ సలహాలు

పాఠకులు పంపిన ప్రశ్నలకు తెనాలి ఆంధ్ర ఆయుర్వేద పశువైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యేజెళ్ళ రామకృష్ణ ఈ క్రింది సమాధానాలు పంపించారు:

ఎం. శేషగిరిరావు,

మచిలీపట్నం.

ప్రశ్న: మా గేదెదూడకు మూడునెలలు. ఇప్పటికి నెలరోజులనుంచి దూడకు "ఏనుగు గజ్జి" పట్టినది. ఎన్ని మందులు వాడినా నయం కాలేదు. దయవుంచి "ఏనుగ గజ్జి" నివారణోపాయం తెలియజేస్తారా?

సమాధానం: నువ్వుల నూనెలో మైనం కలిపి, కాచి దానిలో కొంచెం గంగనీరూ కలిపి రోజూ ఉదయాన రాయాలి.

కరప రామన్నదొర,

చామవరం.

ప్రశ్న: మాపోతురకు ఒక నెలనుంచి జబ్బుగావున్నది. మేతమానింది. చాలానీరసపడిపోయింది. జబ్బులో రెండుకండ్లలోను పువ్వులు వేసినవి. మేత తడుముకొని మేస్తు

పశువైద్యం పంపిన ప్రశ్నలకు సమాధానాలు

పశువులకు పాలిట కల్

కొలంబో సూచనల ఆమోదానికి నిర్ణయం

-లోకసభ సమర్థన

న్యూఢిల్లీ, జనవరి 27—

సరిహద్దు వివాదంపై ఇండియా, చైనాల మధ్య చర్చలు జరిగే నిమిత్తం కొలంబో ప్రతిపాదనలను, వివరణలను పూర్తిగా ఆమోదించాలన్న భారత ప్రభుత్వం నిర్ణయాన్ని లోకసభ మొన్న పరోక్షంగా బలపరిచింది.

లోకసభలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ ప్రధాని నెహ్రూ చేసిన ప్రసంగం వివరాలు ఇవి:

"సభ వారి ముందున్న సమస్య నుంచి దానిలో అంతర్భాగాలుగాను పరోక్షంగాను వున్న ఇప్పటి సమస్యలను వేరుచేయకూడదు. ప్రధాన సమస్యకు వెనుక నున్న పరిస్థితికి సంబంధించినంత వరకు చైనా దండయాత్ర, దురాక్రమణ సంఘటనల పట్ల సభలో భేదాభిప్రాయాలు లేవనేది మొదటి విషయం. ఈ సమైక్యమైన అభిప్రాయాన్ని గత నవంబర్‌లో జరిగిన పార్లమెంటు సమావేశం ఏకగ్రీవంగా వ్యక్తపరచింది. సమస్యకు పరోక్షంగా వున్న, ఈ భావం ఇకముందు కూడా వుండగలదని మనం ఆశించవచ్చును.

"ఇండియా భవిష్యత్తు మనకు చాలా బాధాకరమైనదిగా వుండవచ్చును. మనం శీఘ్రంగా మారిపోతున్న ప్రపంచంలో నివసిస్తున్నాము అందుచేత వాస్తవిక దృక్పథంతో సమస్యలను గురించి పరిశీలించాలి.

"మనం ఆలీన విధానాన్ని అనుసరిస్తున్నాము. నేను ఇప్పటికి దానినే విశ్వసిస్తున్నాను. ఈ విధానాన్నే మనం ఇక ముందు కూడా అనుసరించగలమనే నేను ఆశిస్తున్నాను.

"ఆలీన విధానాన్ని అన్వయించుకొనడం స్వల్పంగా మారుతున్నది. ఒక ప్రక్క రష్యా, చైనాలు దూరం కావడం ప్రారంభించాగా, మరొక ప్రక్క రష్యా, అమెరికాలు సన్నిహితమవుతున్నవి. ఈ మార్పులను గురించి అంతగా చెప్పుకొనే అవసరం లేకపోయినప్పటికీ, ఈ మార్పు ప్రపంచానికి కొంత ఆశాభావాన్ని కలుగజేస్తుందనడంలో సందేహం లేదు.

ఆలీన విధానాన్ని, ఆసియా-ఆఫ్రికాలలోని కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలేగాక, ఈ విధానాన్నే కొనసాగించాలని కోరుతున్న రష్యా, అమెరికాలు కూడా దీనిని అంగీకరిస్తున్నవి.

"అందుచేత మన ఆలీన విధానం విజయవంతమైన ఈ తరుణంలో దీని విలువను గురించి మనదేశంలో కొంతమంది పండితులు వెలిబుచ్చడం నాకు ఆశ్చర్యకరంగా వుంది. నేటి ప్రపంచ వాస్తవిక పరిస్థితిని గమనించాలనే నేను నొక్కిచెబుతున్నాను. మనం ఏ నిర్ణయం చేసినప్పటికీ సైనికయాన్ని దృష్టిలో పెట్టుకొనాలని కోరుతున్నాను."

ఇండియాపై చైనా మెల్లమెల్లగా దాడి చేసుకొని వచ్చి, తుదకు సెప్టెంబర్ 8వ తేదీ తర్వాత పెద్దయెత్తున జరిపిన దాడులను శ్రీ నెహ్రూ ప్రస్తావించి, ఇలా అన్నారు.

"చైనా దురాక్రమణ జరిపిందని అనేక దేశాలు అంగీకరించాయి. సామ్రాజ్య విస్తరణ కాంక్షతోనే ఈ చర్యకు తలపడినట్టుకూడా అనేక దేశాలవారు గ్రహించారు అంటే చైనా పెద్ద యెత్తున జరిగే యుద్ధాలనే విశ్వసిస్తున్నదన్నమాట. వివిధ దేశాలమధ్య వుండదగిన సహజీవన సూత్రాన్ని చైనావారు అంగీకరించడంలేదనేది సుస్పష్టమవుతున్నది. ఏడెనిమిది సంవత్సరాల క్రిందట ఇండియాతోపాటు చైనాకూడా రూపొందించిన పంచశీల సూత్రాలకు చైనా నాయకులు విఘాతం కలిగించారు

"దేశాలమధ్య శాంతియుత సహజీవనం ముఖ్యమని, వివాదాలను పరిష్కరించుకొనుటానికి యుద్ధం పనికిరాదనే నిర్ధయానికి అనేక దేశాలు వచ్చిన ఈ తరుణంలో చైనా నాయకులు విభిన్నమైన విధానాన్ని అవలంబిస్తున్నారన్న వాస్తవం ఇటీవల జరిగిన దురాక్రమణ సంఘటనవల్ల శేటతెల్లమవుతున్నది.

"చైనా ప్రపంచానికే ప్రమాదకారిగా పరిణమించింది"

"దురాక్రమణ విధానాన్ని అనుసరించడం ద్వారా చైనా ప్రపంచానికే ప్రమాదకారిగా పరిణమించింది. చైనానాయకుల ఈ విచిత్ర విధానానికి ఇండియా గురికావడం దురదృష్టకరం.

"ఈ దురాక్రమణ సంఘటన ప్రపంచంనే దెకుర్కొంటున్న సమస్య తీరుతెన్నులను గుర్తింపగలగడానికి తోడ్పడింది.

"చైనా తాను అనుసరిస్తున్న దురాక్రమణ విధానంవల్ల కలిగే ప్రమాదాన్ని పెకింగ్ ప్రభుత్వం గుర్తించినట్టుగా నాకు తోస్తున్నది. ఈ విధానంవల్ల ఇండియా పట్ల తాను పొరపాటు చేశానని కూడా గుర్తించినదనే నాకు గోచరిస్తున్నది

ఇండియాను లొంగదీయలేమని చైనా గుర్తించిందా?

"ఇండియాను లొంగదీయడం సాధ్యపడని విషయమని చైనా తప్పక గుర్తించివుండాలి ఏ దురాక్రమణకు, ఆగ్రహానికి ఇండియా తలవొగ్గదని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు

అక్టోబర్ 24వ తేదీన చైనా సూచించిన త్రిసూత్ర పథకం సెప్టెంబర్ 8వ తేదీకి పూర్వం వున్న పరిస్థితి ఏర్పడవలెనన్న ఇండియాకు అనుకూలంగా లేనందువల్ల తాటిని ఇండియా తిరస్కరించడాన్ని పాదనలపై రాజ్యసభలో జరిగిన చర్చకు గురించి ప్రధాని నెహ్రూ సభ దృష్టికి తీసుకొని వచ్చారు.

ఇండియా ప్రతిపాదన ఇండియాకు మాత్రమేగాక చైనాకు కూడా గౌరవప్రదమైనదని ఆయన అన్నారు.

ఈ రెండు దేశాలలో ఏదీ కూడా మరొక దేశాన్ని అవమానించడం ద్వారా విజయం సాధించలేవని ఆయన అన్నారు.

ప్రధాని నెహ్రూ ప్రసంగానికి సోషలిస్టు సభ్యుడు శ్రీ రామ్‌సేవక్ యాదవ్ అడ్డుతగిలి "మీకు జరిగిన అవమానాన్ని తొలగించుకొనండి" అని వ్యాఖ్యానించగా, కాంగ్రెసు సభ్యులు "కూర్చోండి" అని కేకలు వేశారు. దానికి శ్రీ యాదవ్ "నోరు మూయండి" అని బదులు చెప్పారు.

ప్రధాని నెహ్రూ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ తాను ఎట్టి వైషమ్యాలు, కోపం లేకుండా ప్రశాంతంగా మాట్లాడుతున్నానని అన్నారు. ఆయన ఏ ప్రతిపక్ష సభ్యుని గురించి ప్రస్తావించలేదు. ఈ అనవసరమైన ఆవేశానికి కారణం ఏమిటో తనకు తెలియడం లేదని శ్రీ నెహ్రూ అన్నారు.

"మీ ప్రసంగాన్ని కొనసాగించండి" అని శ్రీ హెచ్. వి. కామత్ అన్నారు.

"నా ప్రసంగాన్ని కొనసాగించడానికి అనుమతించినందుకు గౌరవనీయులైన సభ్యునికి నేను కృతజ్ఞుడను"అని శ్రీ నెహ్రూ అన్నారు.

భారత-చైనా సరిహద్దు వివాదంలో ప్రభుత్వ విధానాన్ని డిసెంబర్ 10వ తేదీన సభ ఆమోదించిన విషయాన్ని శ్రీ నెహ్రూ గుర్తు చేశారు. ఈ వివాదంపై సంప్రతింపులు ప్రారంభం కావడానికి ముందు చైనా వారు సెప్టెంబర్ ఎనిమిదవ తేదీకి ముందువున్న స్థావరాలను ఉపసంహరించుకొనవలెనన్న తీర్మానాన్ని సభవారు ఆమోదించారని ఆయన అన్నారు. శ్రీ వి. సి. శుక్లా సూచించిన సవరణను ఆమోదించడం ద్వారా ఈ తీర్మానాన్ని సభవారు ఆమోదించారు. ఆయన యింకా ఇలా అన్నారు:

ఆచార్య రంగా పై శ్రీ నెహ్రూ విమర్శ

శ్రీ శుక్లా సవరణను మొత్తం మీద ఓటింగ్ జరగకుండా అందరూ ఆమోదించారు. బహుశా ఒకరిద్దరు ఆ సవరణతో ఏకీభవించి వుండకపోవచ్చు. ఆచార్య రంగా దానితో ఏకీభవించలేదని నేను బహిరంగా చెప్పగలను. సాధారణంగా మంచితో అయినకు ఎవ్వడూ పొత్తు వుండదు. నేను ఎదేని సూచనచేస్తే దాని నుంచి శ్రీ రంగాను మినహాయించడానికే నేను సిద్ధమౌతుంటాను."

లోకసభ చర్చ వివరాలు

శ్రీ ప్రకాశ్ వీరభద్ర (ఇండిపెండెంట్-యు. పి.) మాట్లాడుతూ కొలంబో ప్రతిపాదనలను అంగీకరించడం ద్వారా గత నవంబర్‌లో పార్లమెంటుచేసిన తీర్మానంప్రకారం చైనావారు కనీసం సెప్టెంబర్ ఎనిమిదవ తేదీకి పూర్వపు స్థితిని పునరుద్ధరించాలన్న షరతును సాధించినట్టు కాగల దన్నారు

శ్రీ ఇందర్ జె. మల్‌హోత్రా (కాంగ్రెసు-జమ్ము కాశ్మీర్) కొలంబో సభ రాజ్యాలను విమర్శించడాన్ని తిరస్కరించారు.

శ్రీ బకీర్ అలీమీర్జా (కాంగ్రెసు ఆంధ్ర) కొలంబో ప్రతిపాదనలను బలపరిచారు.

శ్రీ బి. సి. శేఠ్ (హిందూ-మహాసభ మహారాష్ట్రీ) ఈ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ చైనావారు ఏకపక్షంగా చేసిన యుద్ధ విరమణ ప్రకటనను కూడా అంగీకరించరాదని చెప్పారు.

శ్రీ సి. కె. భట్టాచార్య (కాంగ్రెసు-పశ్చిమ బెంగాల్) మాట్లాడుతూ కొలంబో ప్రతిపాదనలకు బకులు, తర్కలలో ఒక భాగంగా ఉపకరించడానికి వీలుగా నేటి క్లిష్ట పరిస్థితిని ఏ విధంగా ఎదుర్కొనాలో వివరించే తీర్మానాన్ని తర్కకు ప్రవేశపెట్టి వుండవలసిందని అభిప్రాయపడుతున్నా నన్నారు.

కొలంబో ప్రతిపాదనలపై శ్రీమతి సిరిమావో వివరిస్తూ ఇండియా మెక్‌మాహాన్ శ్రేణి వరకు వెళ్ళవచ్చునని తెలిసినప్పటికీ ఆ ప్రతిపాదనలలో మాత్రం ఈ విషయం ఖచ్చితంగా పేర్కొనబడలేదని శ్రీ భట్టాచార్య అన్నారు.

శ్రీ ఎన్. ఎన్. ఆర్. సుబ్బారావు (కాంగ్రెసు - మద్రాసు) శ్రీ ఆర్ జి. దూబే (కాంగ్రెసు-మైసూరు)లు కొలంబో ప్రతిపాదనలను బలపరిచారు

శ్రీ భానుప్రకాశ్ సింగ్ (ఇండిపెండెంట్. మధ్యప్రదేశ్) శ్రీ రామసేవక యాదవ్ (సోషలిస్టు - ఉత్తర ప్రదేశ్)లు ప్రతిపాదనలను తిరస్కరించారు

శ్రీ విద్యాలంకార్ మాట్లాడిన తర్వాత సభ వాయిదా పడింది

రాజ్యసభలో శ్రీ సేన్ సమాధానం

న్యూఢిల్లీ, జనవరి 27—కొంబో ప్రతిపాదనలపై రాజ్యసభలో జరిగిన చర్చకు గల్గు కేంద్ర న్యాయశాఖ మంత్రి సమాధానమిస్తూ ఈ ప్రతిపాదనలను అంగీకరించడంవల్ల చైనా వారి ఆదీనంలో వున్న మనకు చెందిన ప్రతి అంగుళం భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకొనడంలో ఏ విధమైన సర్దుబాట్లకు తావిచ్చే ప్రశ్న వుండబోదని స్పష్టంచేశారు. అయితే, భారత భూభాగాన్ని తిరిగి స్వాధీనపరచుకొనడానికై మనం చేస్తున్న కృషిని ఒక్కక్షణం కూడా అపవేయవలసిన పని లేదని కూడా ఆయన ఉద్ఘాటించారు ఈ పవిత్రమైన లక్ష్యాన్ని సాధించడానికై మనం సమైక్యంతో ముందంజ వేయాలన్నారు.

ఈ విషయంలో అన్ని రాజకీయ పక్షాలు దుర్భేద్యమైన సమైక్య భావంతో వున్నవని శ్రీ సేన్ వాక్రుచ్చారు.

ఆయనింకా ఇలా చెప్పారు:

"భారత ప్రజల సంఘటిత, సమైక్యాన్ని ప్రధాని కోరిన విధంగానే సభవారుకూడా తమ ఏకగ్రీవమైన ఆమోదాన్ని ప్రకటించారు.

"భారతదేశ ప్రధాన ప్రయోజనాలు ప్రధాని నెహ్రూ చేతిలో భద్రంగా వున్నవి శ్రీ నెహ్రూలో జాజ్వల్యమానంగా ప్రకాశిస్తున్న దివ్య జ్యోతియే ఆయనను మన స్వాతంత్ర్య పోరాటంలో మహానాయకునిగా చేసింది".

కొలంబో ప్రతిపాదనలపై శ్రీయుతులు గంగాశరణ్‌సిన్హా (పి. యస్. పి.) ఎ బి వాజ్‌పాయ్ (జనసంఘ్) ఎ. డి. మణి (ఇండిపెండెంట్) లు చేసిన విమర్శకును శ్రీ సేన్ ప్రస్తావించి ఇలా అన్నారు:

"దురాక్రమణ ద్వారా చైనా వారి స్వాధీనంలో వున్న ప్రాంతాల నుంచి వారు తొలగిపోవడం వారికి ఇష్టం లేదు. కాగా బలప్రయోగ విధానమే వారి మనసులో వున్నది.

"దురాక్రమణను ఖాళీ చేయాలనే సూత్రాన్ని అంగీకరించిన పక్షంలో కొలంబో ప్రతిపాదనలు ఇండియా ప్రధాన వైఖరితో ఏకీభవించినట్టే కాగలదు ఈ విధానంపైననే భారత ప్రభుత్వం గట్టిగా నిలబడింది. ఇండియా కోరుతున్నట్టుగా దురాక్రమణను ముందు ఖాళీచేయని పక్షంలో చైనాతో సంప్రతింపులకు సిద్ధపడడం జరుగదేరోదు.

"ఇప్పటివరకు చైనాతో జరుపుతున్న సంప్రతింపులకు సంబంధించినంత వరకు ప్రతి దశలోను ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి చర్యను పార్లమెంటు దృష్టికి తేరుతున్నది. ఈ సమస్యను ఒక పార్టీకి చెందినదిగాను లేదా పార్లమెంటులో మెజారిటీ అభిప్రాయానికి సంబంధించినట్టిదిగాను గాక దేశ మంతటికి చెందిన సమస్యగానే భావించి ప్రభుత్వం తన విధానాన్ని రూపొందించగలదు."

డాక్టర్ కె.ఎల్.రావుకు "పద్మ భూషణ" బిరుదు ప్రదానం

న్యూఢిల్లీ, జనవరి 25— లోకసభ సభ్యుడు డాక్టర్ కె.ఎల్. రావుకు రాష్ట్రపతి "పద్మభూషణ్" బిరుదును ప్రదానం చేశారు.

జాకిర్ హుస్సేన్‌కు "భారత రత్న"

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్‌కు, డాక్టర్ పాండురంగ వామన్ కానేకు "భారత రత్న" బిరుదులను యిచ్చారు.

మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ హెచ్. వి. పటాస్కర్, మద్రాసు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్కాట్ లక్ష్మణస్వామి మొదలియార్, వళ్ళిమ బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సునీతికుమార్ చటర్జీగార్లకు "పద్మవిభూషణ్" లభించింది.

"పద్మశ్రీ" బిరుదు పొందినవారిలో ప్రముఖ క్రికెట్ అటగాడు ముస్తాక్ అలీ, ప్రముఖ తమిళ చిత్ర నిర్మాత మెహబూబ్ ఖాన్, ఆకాశవాణి వ్యాఖ్యాత మెల్విల్ డి మెల్లో ప్రభృతులు వున్నారు.

ఈ ఏడాది మొత్తం ఇద్దరుకు భారత రత్న, ముగ్గురుకు పద్మవిభూషణ, 12 మందికి పద్మభూషణ, 21 మందికి పద్మశ్రీ బిరుదులు లభించాయి.

'పద్మభూషణ' బిరుదు ఈ క్రిందివారికి కూడా లభించింది:

అలహాబాద్ యూనివర్సిటీ మాథమెటిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ ఖ్రిదిన్ ప్రసాద్, రాష్ట్రపతి సైనిక వ్యవహారాల కార్యదర్శి మేజర్ జనరల్ సర్దార్ హరనారాయణ్ సింగ్, దంత వైద్యులు డాక్టర్ ఎం. ఎల్. పోని, సుప్రసిద్ధ హిందీ రచయిత పండిత మఖన్‌లాల్ చతుర్వేది, దంత వైద్యులు డాక్టర్ ఎన్. ఎన్. బెరె, రొటేరియన్ శ్రీ పిటిక్ తంద్రలహరై. ఆస్ట్రాంతో చెందిన సాంఘిక కార్యకర్త శ్రీ ఐమెరుమార్‌దాస్, మహారాష్ట్ర ప్రభుత్వ రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షుడు శ్రీ ఆర్ జి

[మిగతా 4వ కాలంలో]

వివాదాస్పదమైన సరిహద్దు ప్రాంతాలు

ఇండియాదళాలు తిరిగి ప్రవేశించనిపక్షంలో చైనా పౌరగస్తీకేంద్రాలు నెలకొల్పబోదట

శ్రీమతి సిరిమావోకు చౌ ఎన్-లై లేఖ వివరాలు

పెకింగ్, జనవరి 27—

చైనా-భారత సరిహద్దులో వివాదాస్పదమైన కొన్ని ప్రాంతాలలో భారతీయ సైనికులుగాని, పౌరులుగాని తిరిగి ప్రవేశించకుండా వుండే పక్షంలో, ఆ ప్రాంతాలలో పౌర గస్తీకేంద్రాలను స్థాపించకుండా వుండడానికి చైనా ఇష్టపడుతున్నట్టు చౌ-ఎన్ లై, సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావోకు తెలియజేశారు.

శ్రీమతి సిరిమావో వ్రాసిన లేఖకు చౌఎన్-లై సమాధానమిస్తూ, అధికారుల మధ్య చర్చలు జరగడానికి ప్రాథమిక ప్రాతిపదికగా కొలంబో ప్రతిపాదనలను తాము సూత్రప్రాయంగా అంగీకరించామని చెప్పారు.

సరిహద్దు సమస్యపై సత్వరమే చర్చలను ప్రారంభించడం చైనా, ఇండియాలకు అతి ముఖ్యమైన విషయమని, పెకింగ్ యుద్ధ విరమణ ప్రకటన, ఉపసంహరణ, తర్వాత పరిణామంగా చర్చలకు అనువైన వాతావరణం ఏర్పడినదని ఆయన అన్నారు.

వళ్ళిమ రంగంలో భారతీయ సేనలు ప్రస్తుతంవున్న స్థానంలోనే వుండాలని కొలంబో ప్రతిపాదనలలో సూచించారని, అయితే ఈ సూచనను ఒక్క వళ్ళిమరంగానికేకాక మొత్తం చైనా - ఇండియా సరిహద్దు అంతకూ వర్తింప జేయాలని తమ ప్రభుత్వం భావిస్తున్నదని ఆయన చెప్పారు.

1959 నవంబర్ ఏడవ తేదీనాటి ప్రత్యక్ష అదీన రేఖకి దక్షిణంగావున్న ప్రాంతాలలో (అంటే చైనీయులు ఖాళీచేసిన ప్రాంతం) ఇండియా తన సేనలనుమాత్రం పంపకూడదని, ఆత్మ రక్షణార్థం ఆయుధాలు కలిగి వున్న పౌరసిబ్బందిని మాత్రం పంపవచ్చునని తాము అభిప్రాయ పడుతున్నామని ఆయన తెలియజేశారు.

చైనీస్ సరిహద్దు గస్తీ సైనికులు 1962 సెప్టెంబర్ ఎనిమిదవ తేదీకి పూర్వం వున్న స్థానాలకు అవలే వుండగలరని కూడా ఆయన పేర్కొన్నారు.

దీనివల్ల తూర్పు రంగంలోని లోంగో, లాంగ్జూ ప్రాంతాలలోను, ఒకప్పుడు ఇండియాకు 48 కీలక స్థావరాలున్న మధ్య, పశ్చిమ రంగాలలోను, చైనీస్ సరిహద్దు సైనికులు ఎవరూ వుండరని ఆయన అన్నారు.

తాము కొత్తగా చేస్తున్న ఈ సూచనకు ఇండియా సుముఖత్వాన్ని ఎకటింప గలదని తాను ఆశిస్తున్నానని ఆయన చెప్పారు

నాఖోలో పౌర పరిపాలన పునరుద్ధరణ

షిల్లాంగ్, జనవరి 27—సుబన్‌సిరి డివిజన్‌లోని నాఖోలో పౌర పరిపాలన పునరుద్ధరించబడినట్టు మొన్న ఇక్కడకు అందిన అధికార పూర్వకమైన వార్తలు తెలియజేస్తున్నవి.

నాఖో, తాక్సింగ్‌కు సమీపంలో వుంది. ఈ ప్రాంతంలోని ప్రజలకు పునరావాస సౌకర్యాన్ని కల్పించే నిమిత్తం నీపా పరిపాలనా వ్యవస్థ ఆరువేల రూపాయలను మంజూరు చేసింది.

[3వ కాలం తరువాయి]

సరియా, రచయిత, విద్యావేత్త శ్రీ రాహుల్ సంకృత్యాన్, హిందీ సారస్వత వేత్త డాక్టర్ రామకుమార్ వెర్మ, ఢిల్లీ యూనివర్సిటీ కెమిస్ట్రీ ప్రొఫెసర్ శ్రీ తిరువెంకట రాజేంద్ర శేషాద్రి ఇంతవరకు పద్మభూషణ బిరుదులు 141 మంది స్వీకరించారు.

'పద్మశ్రీ' బిరుదు ఈ క్రిందివారికి లభించింది.

కలకత్తాకు చెందిన డ్రామా నటుడు శ్రీ అహీంద్ర చౌదురి. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన వ్యవసాయదారుడు శ్రీ విషన్ మాన్‌సింగ్, భారత సేవక్ సమాజ్ ఢిల్లీ శాఖ కన్వీనర్ శ్రీ ఎల్ కృష్ణ చందివాలా, పూనా సాయుధ దళాల వైద్య కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ ఫ్లైలెనెట్ కర్నల్ జార్జి పీటర్సన్, గెగారిబర్డ్, బొమ్మిలాట ప్రభుత్వాధికారి శ్రీ కె. సి. జావారె, బిహార్ సాంఘిక కార్యకర్త జోన్‌లాహా, తేజపూర్ డిప్యూటీ కమిషనర్ రాణాకృష్ణదేవ్ నారాయణ సింగ్, మహారాష్ట్రకు చెందిన సాంఘిక కార్యకర్త శ్రీమతి నీలా సుమంత్ ముల్గోంకర్, కోన్యా జిల్లా విద్యుత్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ శ్రీ యన్. జి. మూర్తి, తేజపూర్ మానసిక చికిత్స ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలమణి దాస్‌లోయి నాగభూమిలోని టుయెన్‌సాంగ్ జిల్లా డిప్యూటీ కమిషనర్ శ్రీ నోనిర్ కెఫమోకోజి సంతూక్, మహారాష్ట్రలో హోంగార్డు, పౌరరక్షణ ఉద్యమ కార్యకర్త శ్రీమతి నిమ్మా ఎం. మేనెక్‌జీ, పెకింగ్‌లో రాయబారి శ్రీ పూర్జేదు కుమార్ బెర్లీ, ఉరుదు రచయిత ప్రొఫెసర్ అహమ్మద్ నిక్వీ బుటింగ్ అసిస్టెంట్ పొలిటికల్ ఆఫీసర్ శ్రీ ఎస్ ఎన్. యాదవ్, ఢిల్లీ లైట్‌హౌస్ డైరెక్టర్ జనరల్ శ్రీ సిసిర్ కుమార్‌లాహిరి ఢిల్లీలో కంటి వైద్యులు డాక్టర్ సోహ్రాబ్ షెర్జీమ్ షరూఫ్, ఉత్తర ప్రదేశ్ సివిల్ ఇంజనీర్ శ్రీ సుమన్ కిశోర్ జైన్.

మిగ్ విమానాల ఫ్యాక్టరీ నిర్మాణం

త్వరలో రష్యన్ నిపుణుల రాక

మాస్కో, జనవరి 27—ఇండియాలో మిగ్ జెట్ ఫైటర్ విమానాల నిర్మాణ కర్మాగారాన్ని స్థాపించే విషయంలో తోడ్పడడానికి సోవియెట్ నిపుణులు అద్యతన భారిలోనే న్యూఢిల్లీ వెళ్ళగలరని ఇండియా విదేశాంగ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె నెహ్రూ మొన్న ఇక్కడ చెప్పారు.

భారతదేశం పట్ల కంబోడియా సానుభూతి

ఢిల్లీ చేరగానే ప్రిన్స్ సిహనౌక్ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 27—ప్రస్తుతం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్న ఇండియాకు కంబోడియా ప్రజల సానుభూతి సహకారాలు పూర్తిగా వున్నవని, భారత నాయకులు తమ సరిహద్దు వివాదానికి సంతృప్తి కరమైన పరిష్కార మార్గాన్ని కనుగొనగలరని తాను ఆశిస్తున్నానని ప్రిన్స్ సిహనౌక్ మొన్న ఇక్కడ అన్నారు

మత కలహం కేసు

14 మందికి ఉరిశిక్ష: రాజ్‌ఘర్ జిల్లాజడ్జి తీర్పు

ఇదోర్, జనవరి 27 — కిందటి సంవత్సరం సెప్టెంబర్‌లో రాజ్‌ఘర్ జిల్లాలోని ఒక గ్రామంలో జరిగిన మత కలహానికి సంబంధించిన కేసులో జిల్లా, సెషన్స్ జడ్జి మొన్న 14 మందికి మరణ శిక్షను, మరి 21 మందికి యావజ్జీవ కారాగార శిక్షను విధిస్తూ తీర్పు చెప్పారు.

కిందటి సెప్టెంబర్ 4వ తేదీన జరిగిన ఈ దొమ్మీలో నలుగురు హరిజనులు మరణించారు.

మరి 18 మందికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

ధాన్యం, బియ్యం నిల్వలపై బ్యాంకు లిచ్చే అప్పులు

ఈ ఏడాదిలో మరికొన్ని తరగతులకు నిర్బంధాలను వర్తింపజేస్తూ ఉత్తరువు

షెడ్యూల్డు బ్యాంకులకు రిజర్వు బ్యాంకి కొత్త ఆదేశం

బొంబాయి, జనవరి 27 —

ధాన్యం, బియ్యం నిల్వలపై బ్యాంకు లిచ్చే అప్పులను పరిమితం చేస్తూ రిజర్వు బ్యాంకి మొన్న ఉత్తరువును జారీ చేసింది. ఈ ఉత్తరువువల్ల ధాన్యంగిడ్డంగుల అధికారుల రసీదులపై ధాన్యం, బియ్యం నిల్వల సందర్భంలో మంజూరుచేసే అప్పులకు పరపతి నిబంధనలు వర్తిస్తాయి.

షెడ్యూల్డు బ్యాంకులకు జారీచేసిన కొత్త ఉత్తరువులోని అంశాలు ఇవి:

"కో-ఆపరేటివ్ మార్కెటింగ్, ప్రాసెసింగ్ సొసైటీలు మినహాగా ఇతరులకు కేంద్ర, రాష్ట్ర సంస్థలు స్థాపించిన ధాన్యం గిడ్డంగులనుంచి పొందిన రసీదులను బట్టి ధాన్యం, బియ్యం నిల్వలపై మంజూరు చేసే అప్పులు పరిమితంగా ఇవ్వవలసి వుంటుంది.

"1962వ సంవత్సరంలో ధాన్యం, బియ్యం నిల్వలపై మంజూరుచేసిన అప్పుల మొత్తం పెరిగింది.

అందుకు గిడ్డంగి రసీదులపై ఇచ్చిన అప్పులలో పెరుగుదల ప్రధాన కారణం ఈ రకం అప్పులు ఇంతవరకు పరపతి నిబంధనలనుంచి మినహాయించబడ్డాయి.

"గిడ్డంగి రసీదులపై ఇచ్చే అప్పుల విషయంలో మినహాయించబడిన తరగతులు తప్ప మిగిలిన వాటితో సహా ధాన్యం, బియ్యం నిల్వలపై మంజూరు చేసే అప్పులు పరిమితం చేయబడ్డాయి.

"ఈ సంవత్సరం జనవరి, ఫిబ్రవరి మాసాలలో ప్రారంభం కానున్న ప్రతి రెండు మాసాలకు కిందటి సంవత్సరంలో అదే కాలంలో మంజూరు చేసిన అప్పు, తరగతుల ఎరవతి మొత్తానికి సమానమైన స్థాయిలలో అప్పులను మంజూరు చేయవలసి వుంటుంది.

"1961-63వ సంవత్సరంలో బియ్యం ఉత్పత్తి 1960-61లో కంటె చాల కొద్దిగా మాత్రమే తగ్గినప్పటికి 1962లో ధరలు మొత్తం మీద హెచ్చుగానే వున్నవి.

ధాన్యం, బియ్యం నిల్వలపై షెడ్యూల్డు బ్యాంకులు ఇచ్చిన అప్పులు నూటికి 25 వంతులనుంచి 30 వంతుల వరకు పెరిగాయి. ధాన్యం, బియ్యం నిల్వలపై మంజూరు చేసిన అప్పులలో పెరుగుదలకు గిడ్డంగి రసీదులపై ఇచ్చిన అప్పులలో పెరుగుదల ప్రధాన కారణం.

"ఈ పరిస్థితి దృష్ట్యా కో-ఆపరేటివ్ మార్కెటింగ్, ప్రాసెసింగ్ సొసైటీలు మినహాగా ఇతరులకు ధాన్యం, బియ్యం నిల్వల విషయంలో గిడ్డంగి రసీదులపై యిచ్చే అప్పులకు నూటికి 25 వంతుల కనీస పరిమితిని వర్తింపజేయవలసిందిగా బ్యాంకులు కోరబడ్డాయి.

"ధరలను పెంచితే, తీవ్ర చర్యలు"

అలాంటి అవసరం రాకుండా వర్తకులు దేశ భక్తితో మెలగాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి హెచ్చరిక

విజయవాడలో జాతీయ రక్షణ నిధికి లక్ష 30 వేలు సమర్పణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, జనవరి 27—

చైనా దాడిపేరు చెప్పి, ధరలను పెంచడంద్వారా దేశ రక్షణ చట్టంలోని అధికారాలను ప్రభుత్వం వినియోగించవలసిన అవసరం కల్పించవలదని రాష్ట్రంలోని వర్తకులకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి మొన్న ఇక్కడ గట్టిగా హెచ్చరించారు.

గాంధీజీ మునిసిపల్ హైస్కూలు ఆవరణలో జరిగిన ఒక పెద్ద బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో వర్తకులు కొంత నిగ్రహంతోనే వున్నారని, అయితే కొందరు మాత్రం ధరలను పెంచారని చెప్పారు

పట్టణ కేంద్ర ప్రజా రక్షణ మండలివారు ఈ సభలో ముఖ్యమంత్రికి లక్ష 30 వేల రూపాయలను జాతీయ రక్షణ నిధికి సమర్పించారు.

సభకు మద్య నిషేధశాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు.

పట్టణకేంద్ర ప్రజారక్షణ మండలి అధ్యక్షుడు ఈ సభ జరిగింది.

మునిసిపల్ చెయిర్మన్, మండలి అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎమ్. ఏ. ఖుద్దుస్ స్వాగతం చెప్పారు.

ముఖ్యమంత్రి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఈ నెలాఖరులోగా ఒక పెద్ద మొత్తాన్ని జాతీయ రక్షణనిధికింద సేకరించి, ఢిల్లీకి పంపాలని తలపెట్టామని, రాష్ట్రంలోని జనాభాకు తగినట్టు తలకు రూపాయ చొప్పున మూడున్నర కోట్ల రూపాయలు నిధి సేకరించాలని తలపెట్టామని. కాని ఇప్పటి వరకు రెండు కోట్లన్నరకు తక్కువగానే నిధి వచ్చిందని చెప్పారు.

రాష్ట్రంలోని అభివృద్ధి చెందిన జిల్లాల కంటె వెనుకబడిన జిల్లాలే నిధి సేకరణలో ముందంజ వేస్తున్నవని ఆయన అంటూ, అభివృద్ధి చెందిన జిల్లాలు ఈ విషయంలో వెనుకబడిపోరాదని అన్నారు.

గుంటూరు జిల్లావారు 27, 28 లక్షలు సేకరించారని, కృష్ణాజిల్లావారికి ఇప్పటికైనా మించిపోయిందిలేదని, జిల్లా గౌరవం నిలుపుకొనడానికి ఇంకా అవకాశం వున్నదని ఆయన ఘాటుగా చెప్పారు.

రాష్ట్రం మొత్తంమీద మూడున్నరకోట్లు పూర్తి చేయడానికి ప్రజలు గట్టిగా కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో ధనికులు రక్షణనిధికి బాగా డబ్బు యివ్వలేదని, వారు ముందుకు వచ్చి, హెచ్చు మొత్తాలను విరాళాలుగా యివ్వాలని ముఖ్యమంత్రి కోరారు.

ముఖ్యమంత్రి తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"యుద్ధం ఎక్కడో జరుగుతున్నదని, మనకేమి సంబంధమని కొందరు అనుకోవచ్చు. ఈ ప్రమాదం హిమాలయాలకు మాత్రమేకాదు — మొత్తం దేశానికి హిమాలయాలు పోతే, ఆ తర్వాత బెంగాల్‌కు, ఆ పిమ్మట ఆంధ్రప్రదేశ్‌క

"మాతృదేశ సేవయే మన నూతన మతం"

రక్షణ బలాన్ని శీఘ్రంగా పటిష్ఠం చేయడానికి తోడ్పడాలని ప్రధాని నెహ్రూ ఉద్బోధ

ఏ సవాలునైనా ఎదుర్కొనగలగడానికి యువకులు సిద్ధంగా వుండాలని ఢిల్లీ ఎన్. సి. సి. సభలో ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 27—

"మన దేశంపై ఎవ్వరు మరొకసారి దురాక్రమణకు తలపడ డానికై సాహసించకుండా, రక్షణ బలాన్ని శీఘ్రతరగా పటిష్ఠం చేయడంలో అందరు తోడ్పడాలి" అని ప్రధాని నెహ్రూ నే డిక్కడ విజ్ఞప్తి చేశారు.

ఎన్. సి. సి; ఎ. సి. సి. దళాల సమావేశంలో శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ పైవిధంగా చెప్పారు.

ఆయన ఈ సందర్భంలో ఇంకా ఇలా అన్నారు:

"ఈ తరానికి చెందినవారు దేశ గౌరవ ప్రతిష్ఠలను, సమైక్యాన్ని, కాపాడవలసిన బాధ్యతను స్వీకరించవలసి వున్నది. మన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొనడానికి, ఏ దురాక్రమణనుగాని త్రిప్పికొట్టగలగడానికి మనమిప్పుడు సర్వసన్నద్ధంగా వుండాలి.

"ప్రజలందరూ నేడు ఎంతో అప్రమత్తంగా వుండడం అవసరం. సాధు స్వభావంతోను, విశ్వసించాలనే ధోరణితోను వుండే దేశాలు తమ స్వాతంత్ర్యాన్ని కోల్పోతే ప్రమాదం వున్నది.

"ఎన్. సి. సి దళాల ప్రదర్శనకు ప్రతిమేటా నేను హాజరవుతున్నాను. కాని, చైనా దురాక్రమణ ఫలితంగా ఈ మేడాదిలో జరిగిన ఎన్. సి. సి. దళాల ప్రదర్శనకు ప్రత్యేక ప్రాధాన్యమున్నది. దేశంలో వున్న ప్రతిబాలుడు, బాలిక ఎన్. సి. సి., ఎ. సి. సి. దళాలలో చేరాలి. వారు తమ సంస్థలలో ఉత్తమ పౌరులు కాగల్గడానికి శిక్షణ పొందాలి.

"చైనా దాడి దేశాన్ని కదిలించింది. జీవిత సత్యాలను ముఖాముఖి అవగతం చేసుకొనగల్గడానికి వీలుగా ఈ దాడి బహిర్గతం చేసింది.

"ఆధునిక ప్రపంచంలో ఒక స్వేచ్ఛా దేశం గౌరవ ప్రతిష్ఠతో మనగల్గాలంటే ఆ దేశ ప్రజలు సర్వదా సర్వవిధాలా సంసిద్ధులై వుండాలనే గుణపాఠాన్ని గుర్తిం చాలి.

"ఏ సవాలునైనా ఎదుర్కొనడానికి, యువకులు శారీరకంగాను, మానసికంగాను సర్వసిద్ధంగా వుండాలి.

శారీరకంగా దృఢత్వాన్ని పొందడంకంటే మానసికమైన బలాన్ని, చిత్తస్థైర్యాన్ని పెంపొందించుకొనడం ఉత్తమమైన మార్గం.

"భారతదేశం అనేక మతాలకు పుట్టిల్లు. కాని నేడు మనందరం ఒకే మతాన్ని అనుసరిస్తున్నాము. "అదే మాతృదేశ సేవ" అని గుర్తించాలి.

యావద్భారత పౌరులు ఒకే కుటుంబానికి చెందినవారన్న భావనతో, దేశ సమైక్యానికి చిహ్నం."

శ్రీ నెహ్రూను విమర్శించే చైనీస్ గ్రంథం

ప్రాగ్‌లో విడుదలకు ఇండియా అసమ్మతి

ప్రాగ్, జనవరి 27 — ఇటీవల చైనా వారు చెకొస్లొవేకియాలో విడుదల చేసిన పుస్తకం "చైనా - ఇండియా సరిహద్దు వివాదంలో నెహ్రూ సిద్ధాంతం" గురించి చెకొస్లొవేకియాలోని ఇండియా రాయబారి శ్రీ ఎం. పి. మాథుర్ ఆ ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చారు.

చెకొస్లొవేకియా ఉప విదేశాంగ మంత్రి ఈ విషయంలో అవసరమైన జర్యలు తీసుకుంటానని చెప్పారని ఇండియా రాయబార కార్యాలయ ప్రతినిధి ఒకరు ఎ యఫ్. పి విలేకరికి చెప్పారు.

ఇండియా రాయబారికి, చెకొస్లొవేకియా మంత్రికి జరిగిన చర్చలలో ఉభయ దేశాల మైత్రిని గురించి ముక్తాయించుకున్నారు.

ఆ పుస్తకంలో శ్రీ నెహ్రూపై దుష్ప్రచారం జరిగిందని ఆ ప్రతినిధి చెప్పారు.

శ్రీ కృశ్చెవ్ శాంతియుత విధానం

రష్యాలో భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ ప్రశంస

మాస్కో, జనవరి 27— భారత, రష్యాల మైత్రి అనేక శతాబ్దాలుగా సుదృఢమై వున్నదని మాస్కోలో భారత రాయబారి శ్రీ టి ఎన్. కౌల్ నిన్న ఇక్కడ రెడియో లో ప్రసంగిస్తూ అన్నారు.

ఉభయదేశాల ప్రజలు శాంతిసాధనకోసం కృషిచేయడమే ఈ మైత్రికి కారణమని ఆయన వ్యాఖ్యానించారు.

ప్రధాని కృశ్చెవ్ అనుసరిస్తున్న శాంతియుత విధానాన్ని భారత ప్రజలు అభినందిస్తున్నారని, ఆయన శాంతియుత సైఖరి క్యూబా సంక్షోభ పరిస్థితిలో ప్రస్ఫుటమైనదని శ్రీ కౌల్ పేర్కొన్నారు.

భారతదేశం అనుసరిస్తున్న శాంతియుత సహజీవనం, అలీన విధానాలవల్ల రష్యా తదితర సోషలిస్టు దేశాలు గౌరవాన్ని చూపుతున్నందుకు ఆయన తన సంతృప్తిని ప్రకటించారు.

ఇండియా అలీన విధానాన్ని తటస్థ విధానంగా భావించరాదని, శాంతికి ప్రమాదం సంభవించినప్పుడు తాము తటస్థంగా వుండజాలమని శ్రీ కౌల్ స్పష్టీకరించారు.

ఇండో - పాక్ మంత్రుల చర్చలు

ఫిబ్రవరి 6 నుంచి తిరిగి ప్రారంభంకాగల సూచన

న్యూఢిల్లీ, జనవరి 27—కాశ్మీర్ తదితర సమస్యలపై ఇండో-పాక్ మంత్రుల సమావేశం ఈసారి ఫిబ్రవరి ఆరవతేదీ నుంచి రెండు రోజుల పాటు కరాచీలో జరుగగలదని తెలుస్తున్నది.

అయితే తేదీ విషయంలో తుది నిర్ణయం ఇంకా జరగలేదని విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.



డిస్ట్రిబ్యూటర్లు:
మెస్సర్స్ శ్రీ రామదాస్ మోటార్ ట్రాన్స్‌పోర్టు ప్రయివేట్ లిమిటెడ్, సుభాష్ రోడ్, కాకినాడ. (ఆంధ్రప్రదేశ్.)

కృష్ణా, గోదావరి నదీజలాల సమస్య

మైసూరు మంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మైసూరు, జనవరి 27— ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రుల ప్రకటనలకు మైసూరు రెవిన్యూ మంత్రి శ్రీ కృష్ణప్ప ఏవారం ప్రకటించారు.

నదీజలాల సమస్య విషయంలో వారి ప్రకటనలు మైసూరు రాష్ట్ర ప్రయోజనాలకు పెడకు నెట్టకానికి ప్రయత్నించే విధంగా వున్నాయని ఆయన అన్నారు.

హోస్పేటలో పత్రికావిలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ కృష్ణప్ప ఈ సమస్యా పరిష్కారానికి 1961 ఒప్పందం మాత్రమే ప్రాతిపదికగా వుండాలని చెప్పవలసింది కాదని అన్నారు.

ఆసియాలో వాణిజ్యం అభివృద్ధి చేసే 25 ప్రతిపాదనలను, 13 ఆసియా, దూర ప్రాచ్య రాజ్యాల ఆర్థిక ప్రతినిధి సంఘం మొన్న ఇక్కడ రూపొందించినట్లు బాంగ్ కాక్ వార్త.

అమెరికా పన్నుల వ్యవస్థలో మార్పులు

పార్లమెంట్‌కు కెనెడీ సూచన

వాషింగ్టన్, జనవరి 27—పన్నుల చట్టంలో తాను చేయదలచిన సంస్కరణలను ప్రెసిడెంట్ కెనెడీ మొన్న అమెరికన్ కాంగ్రెసుకు తెలియజేశారు.

ఈ సంస్కరణలవల్ల వివాహితులై ఇద్దరు పిల్లలు కలిగి ఏడాదికి 75 వందల డాలర్లు సంపాదిస్తున్న వ్యక్తికి 124 డాలర్ల పన్ను తగ్గుతుంది.

చిన్న వ్యాపారులకు, రచయితలకు, నటులకు, విద్యలకు కూడా పన్నులు తగ్గుతాయి.

ఈ సంస్కరణలవల్ల పన్ను చెల్లించడానికి అవసరమైన వేతనాలు పొందని కోటిమంది అమెరికన్‌ల విషయంలో ఎట్టిమార్పు వుండబోదు.

కెనెడీ సంస్కరణలు 1963 ఆర్థిక సంవత్సరం రెండవ భాగం నుంచి అమలులోకి వస్తాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలన్న లక్ష్యంతో ఈ సంస్కరణలను ప్రవేశపెట్టడం జరుగుతున్నదని కెనెడీ అన్నారు.

ఈ సంస్కరణలవల్ల రానున్న మూడు సంవత్సరాలలోను అమెరికాలో వ్యక్తిగతంగా ఆదాయం పన్ను చెల్లిస్తున్నవారి సంఖ్య అయిదు కోట్లకు తగ్గుతుంది.

పశ్చిమ ఇరియన్ బదిలీ సమస్య

ఇండొనీసియా సూచనకు ఉథాంట్ తిరస్కృతి

న్యూయార్క్, జనవరి 27— పశ్చిమ ఇరియన్ పరిపాలనాధికారాన్ని ఇండొనీసియాకు బదిలీ చేయడానికిగల తేదీని మార్చి, మరింత ముందుగా అట్టి మార్పు జరపడానికి తగ్గ యను తీసికోవాలన్న ఇండొనీసియా ప్రభుత్వం అభ్యర్థనను ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నిరాకరించినట్టు ఇక్కడ అభిజ్ఞ వర్గాలు తెలియజేశాయి.

ఇండొనీసియా, నెదర్‌లాండ్స్ మధ్య జరిగిన ఒప్పందానికి కట్టుబడి వుండాలని ఉథాంట్ భావిస్తున్నారని ఈ వర్గాలు సూచించాయి.

ఈ ఒప్పందం ప్రకారం పశ్చిమ ఇరియన్ సమితి ప్రత్యక్షదీనంలోనే 1963 మే ఒకటవ తేదీ వరకు వుంటుంది.

భారత రిపబ్లిక్ దినోత్సవం

(10 వ పేజీ తరువాయి)

హెచ్చరించారు. సర్వతోముఖాభివృద్ధి నుంచి ప్రజలను భాషా వైమనస్యాల వైపుకు మళ్ళించడాన్ని నిరోధించక పోతే దేశంలోని ఐక్యత దెబ్బతినగలదని ఆయన హెచ్చరించారు.

గోవాలో శాసనసభను ఏర్పాటు చేయడానికి వీలుగా పార్లమెంటులో త్వరలో బిల్లును ప్రవేశపెట్టగలరని చెప్పారు.

బొంబాయిలో

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో ఇక్కడి జహూ బీచ్‌లో పన్ను ఎగ్గొటు చేయబడిన పెద్ద బహిర్గతగతలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎమ్ ఎస్. కిన్నమ్‌వార్, శ్రీ వి. కె. కృష్ణమీనన్‌లు ప్రసంగిస్తూ చైనా దురాక్రమణను ప్రతిఘటించడానికై సర్వ త్యాగాలు చేయడానికి సిద్ధపడాలని ప్రజలకు ఉద్బోధించారు.

శ్రీ కృష్ణమీనన్ ప్రసంగిస్తూ, భారత జాతీయ పోరాటాన్ని వివరించారు.

మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత జాతీయ ఆదాయం మాటికి 50 వంతులకు పెరిగిందని చెప్పారు. జాతీయ సంపదలు ప్రజలకు మరింతగా పంపిణీ చేయడానికి తగిన తర్యలను దైకొనాలని, ఆయన అన్నారు.

అంతర్జాతీయంగా చూచినప్పటికి, భారత దేశం తన అలీన విధానం ద్వారా ప్రపంచ దేశాలలో గౌరవ స్థానాన్ని పొందగలిగిందని ఆయన వివరించారు. ఈ అలీన విధానాన్ని మార్చుకొనే అగత్యం లేదని శ్రీ మీనన్ ఉద్ఘాటించారు.

బహిరంగ సభకు ముఖ్యమంత్రి సతీమణి శ్రీమతి తాయ్ కన్నమ్‌వార్ అధ్యక్షత వహించారు.

సుమారు రెండు లక్షలమంది బాలలు శివాజీ పార్కులో సమావేశమై సైనిక గీతాలను పాడుతూ, నృత్య ప్రదర్శనలు చేశారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ బాలల వందనాన్ని స్వీకరించారు.

దేశాన్ని సైనికంగాను, తదితర విధాలుగాను బలపరచడానికి తీవ్ర కృషి చేయగలమని శపథం పూనాలని శ్రీమతి విజయలక్ష్మి ఉద్ఘాటించారు.

దాదర్ పార్కులో సుమారు అయిదు లక్షలమంది పౌరులు రిపబ్లిక్ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు.

శివాజీ పార్కులో సమావేశమైన రెండు లక్షల మంది బాలబాలికలు పెద్దపెట్టున చేసిన "భారత స్వాతంత్ర్యం వర్ధిల్లాలి" "భారత సేన వర్ధిల్లాలి" అనే నినాదాలతో ఆ ప్రదేశమంతా మార్మోగింది.

చండీఘర్‌లో

చండీఘర్, జనవరి 27—చైనా దురాక్రమణ నుంచి భారత దేశానికి చెందిన ప్రతి అంగుళం భూభాగాన్ని విముక్తి చేసి, దేశ స్వాతంత్ర్యాన్ని, సమైక్యాన్ని పరిరక్షించడానికి కృషి చేయాలని నిన్న రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో నగర పౌరులు శపథం చేశారు.

పంజాబ్ గవర్నర్ శ్రీ పట్టంథానుపిళ్ళై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సైనిక వందనాన్ని స్వీకరించారు.

ప్రముఖ సేవచేసిన 13 మంది పోలీసు శాఖ ఉద్యోగులకు గవర్నర్, పతకాలను బహూకరించారు.

రాజస్థాన్‌లో

జైపూర్, జనవరి 27—నిన్న ఇక్కడ జరిగిన రిపబ్లిక్ దినోత్సవంలో రాష్ట్ర గవర్నర్ డాక్టర్ సంపూర్ణానంద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ఆర్. సి. ఎ. రాజస్థాన్ పోలీసు శాఖ, ఎన్. సి. సి. జాతీయ క్రమశిక్షణ పతకం క్రింద శిక్షణ పొందిన వారు సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు.

అహమ్మదాబాద్‌లో

అహమ్మదాబాద్, జనవరి 27—నిన్న జరిగిన రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంలో గుజరాత్ గవర్నర్ శ్రీ మెహిదీనవాజ్ జంగ్ జాతీయ పతాకను ఆవిష్కరించి, పోలీసు దళ వందనాన్ని స్వీకరించారు.

చైనా దురాక్రమణను ప్రతిఘటించడానికై ప్రజలు సదా అప్రమత్తులై వుండాలని గవర్నర్ హెచ్చరించారు.

యువకులు అధిక సంఖ్యలో ఎన్.సి.సి. హోంగార్డులు, ఎ. సి. సి. లలో చేరాలని ఆయన కోరారు.

నగరంలోని వివిధ విద్యా సంస్థలలో రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరిగినవి.

బీహారులో

పాట్నా, జనవరి 27—రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో ఇక్కడి గాంధి మైదాన్‌లో ఏర్పాటు చేయబడిన పతాకావిష్కరణోత్సవాన్ని, సైనిక వందనాన్ని తిలకించడానికి సుమారు 50 వేలమందికిపైగా వచ్చారు.

బీహార్ గవర్నర్ శ్రీ ఆనంద శయనం అయ్యంగార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ ఉత్సవానికి రాష్ట్ర మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు, శాసన సభ్యులు ఇతర ఉన్నతోద్యోగులు కూడా హాజరైనారు

సదాఖత్ ఆశ్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు పండిట్ రాజేంద్రమిశ్రా జాతీయ పతాకను ఆవిష్కరించారు

మధ్యప్రదేశ్‌లో

భోపాల్, జనవరి 27—దేశసమైక్యాన్ని పరిరక్షించడానికి ప్రజలు తీవ్రకృషి చేయాలని మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ హెచ్. వి. పటాస్కర్ నిన్న ఇక్కడ జరిగిన రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

పశ్చిమ బెంగాల్

కలకత్తా, జనవరి 27—నిన్న ఇక్కడ రెడ్‌రోడ్‌వద్ద జరిగిన రిపబ్లిక్ దినోత్సవంలో రాష్ట్ర గవర్నరు మిస్ పద్మజా నాయుడు జాతీయపతాకాన్ని ఆవిష్కరించి, హోంగార్డులు, పోలీసుదళాల వందనం స్వీకరించారు.

రాష్ట్రంలోని అన్ని పట్టణాలు గ్రామాలలోను రిపబ్లిక్ దినోత్సవం వేడుకలు శోభయమానంగా జరిగినవి.

రక్షణ నిధిపట్ల నైజాం వైఖరి

తమ "ఆగ్రహాన్ని" తెలిపినట్టుగా హోమ్ మంత్రి శ్రీ శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 27—జాతీయ రక్షణ నిధికి తమ భరణంలో నూటికి పది వంతులు విరాళంగా యివ్వాలన్న సూచనవల్ల నైజాం తమ అసహాయ స్థితి తెలిపారని, దానిపై కేంద్ర ప్రభుత్వం అభిప్రాయాలను ఆయనకు తెలిపామని కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి మొన్న రాజ్యసభలో చెప్పారు.

నైజాంకు తమ "ఆగ్రహాన్ని" కూడా ఆయనకు తెలియజేశామని శ్రీ శాస్త్రి చెప్పారు.

ఈ విషయమై వచ్చిన అనేక ప్రశ్నలకు శ్రీ శాస్త్రి బదులు చెబుతూ, జాతీయ రక్షణ నిధికి నైజాం రెండు లక్షల రూపాయలను మాత్రమే విరాళంగా యిచ్చారని అన్నారు.

"అతి బీదవాడి"నని నైజాం కేంద్ర ప్రభుత్వాని తెలిపారని ఒక సభ్యుడు ప్రశ్నింగా, శ్రీ శాస్త్రి నైజాం అలాంటి వదాన్ని ఉపయోగించలేదని. ఐతే తమ కార్యదర్శి ద్వారా వారు వ్రాయించిన సుదీర్ఘమైన లేఖలో ఆయన అనేక పెద్దపెద్ద మొత్తాలను పెట్టుబడి పెట్టానని నైజాంవద్ద నిధులు ఆంతగా లేవని తెలిపారని అన్నారు.

ఈ విషయమై ప్రభుత్వం ప్రత్యేకంగా ఏమీ అభిప్రాయపడడం లేదని అయితే ఆయనపట్ల మా కెంతో సానుభూతి వున్నదని ఆయన అన్నారు.

మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు ఆడుసమాధానం చెబుతూ, దీనిపై వివరమైన వాదనలు అవసరమని విరాళాలు యివ్వడమనే విషయం పూర్తిగా స్వచ్ఛందమైన నిర్ణయమని అన్నారు.

మాజీ సంస్థానాధీశులనుంచి సంతృప్తికరమైన ఆదరణలభించిందని ఆయన అన్నారు

ఈ విషయమై నిర్ణయం గైకొనే బాధ్యత నైజాంను, ఆయన సలహాదారులకు విడిచి పుచ్చుతున్నామని ఆయన అన్నారు.

ప్రస్తుత పరిస్థితి వారు పూర్తిగా అవగాహన చేసుకోవాలని, ఇందుకు నైజాంకంటే ఆయన సలహాదారులదే అధిక బాధ్యతై వుండవచ్చుననికూడా శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

నైజాంకు సహాయం చేసే నిమిత్తం కొంత నిధిని ఏర్పాటు చేయడానికి ప్రజలు ప్రయత్నాలు చేస్తున్న విషయం నిజమేనా అని శ్రీ దయాభాయి పటేల్ ప్రశ్నించగా శ్రీ శాస్త్రి జవాబు చెబుతూ ఇది మన ప్రజల దాతృత్వానికి నిదర్శన మని అన్నారు.

నైజాం అవలంబించిన విధానంపట్ల కేంద్రం తన అసంతృప్తిని తెలుపుతూ లేఖ వ్రాసిన విషయం నిజమేనా అని శ్రీ భూపేష్ గుప్తా ప్రశ్నించారు.

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఈ ప్రశ్నకు జవాబు చెబుతూ ఈ విషయమై మా ఆగ్రహాన్ని తెలియజేశామని, మీ అభిప్రాయాలను కూడా ఆయనకు తెలిపామని అన్నారు.

లండన్‌లోని మత సంస్థకు నైజాం పెద్ద మొత్తంలో నిధులను యిచ్చారనే విషయంపై ప్రశ్నించగా శ్రీ శాస్త్రి పత్రికలలో ప్రకటించిన ఈ వార్తలు నిరాధారమని తమకు రెండురోజుల క్రితమే ఒక లేఖ అందినట్టుగా చెప్పారు.

శ్రీ ఆర్. కె. నెహ్రూ

న్యూఢిల్లీ, జనవరి 27 — విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ మాస్కో నుంచి నిన్న తిరిగి ఇక్కడికి వచ్చారు.

రాష్ట్రాల గృహనిర్మాణ శాఖల మంత్రుల సమావేశం ఫిబ్రవరి 4, 5 తేదీలలో బొంబాయిలో జరుగుతుందని మహారాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి నాగపూర్‌లో చెప్పారు.

చినముత్తేవి

చినముత్తేవి సెంటర్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఒక రోజు వేతనం వసూలు చేసి, తద్వారా వచ్చిన 116 రూపాయలు ఆరోగ్య శాఖామంత్రి శ్రీ శివరామప్రసాదుకు శ్రీ కాట్రగడ్డ శివరామకృష్ణ ద్వారా అందజేశారు.



రేఖా చిత్రాల విశిష్టత

బాపూ చిత్రకళా ప్రదర్శన సందర్భంలో శ్రీ అక్కినేని నాగేశ్వరరావు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 27 — రేఖా చిత్రాల విశిష్టత ఆంధ్రులకు బాగా తెలియదని శ్రీ "బాపు" గీసిన రేఖా చిత్రాలను తాను ఎంతగానో అభిమానిస్తానని ప్రసిద్ధ నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు నిన్న ఇక్కడ బాపూ చిత్ర కళా ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తూ పేర్కొన్నారు.

ఆంధ్ర ఫిలిం వాణిజ్య మండలి కార్యాలయంలో జరిగిన ఈ సభకు శ్రీ నీలంరాజు వెంకట శేషయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ "బాపూ" అసలు పేరు సత్తిరాజు వెంకట లక్ష్మీ నారాయణ.

ఆహ్వాన సంఘం తరపున శ్రీ కాట్రగడ్డ నరసయ్య స్వాగతం చెప్పారు.

శ్రీ నాగేశ్వరరావు ప్రసంగిస్తూ ఆంధ్ర దేశ మంతటా ప్రఖ్యాతిగన్న శ్రీ బాపూ రేఖా చిత్రాల ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తున్నందుకు తాను చాలా సంతోషిస్తున్నానని చెప్పారు.

కళాకారుల చిత్రాలను ప్రదర్శించడం మన రాష్ట్రంలో చాలా అరుదని, శ్రీ బాపూ చిత్రాలను విజయవాడ పౌరులు చూడగలిగే అవకాశం కల్పించిన శ్రీ కాట్రగడ్డ నరసయ్య, శ్రీ పి. జి. బెర్టీ ప్రభృతులను అభినందిస్తున్నానని ఆయన అన్నారు.

కళలు జీవితానికి ప్రతిబింబాలని, ఆత్మాను భూతిని కలిగించే కళకు శాశ్వతత్వం కలదని, మన కళలు విదేశాల వారిని కూడా ఆకర్షించినవని, వాటిలో రేఖా చిత్ర లేఖనం ఒకటని శ్రీ నాగేశ్వరరావు అన్నారు.

బాపు చిత్రాలు భావగర్భితంగాను, జీవద్విలసితంగాను వుంటాయని, దేశంలోని పదిమంది ప్రముఖ రేఖా చిత్రకారులలో ఆయన ఒకరని శ్రీ నాగేశ్వరరావు ప్రశంసించారు.

ఏ సంపదపోయినా, కళా సంపద జాతికి శాశ్వతంగా వుంటుందని ఆయన చెబుతూ, పొట్టివాడైనా, శ్రీ బాపూ గట్టివాడని, అచిర కాలంలోనే ఆయన చిత్రాలు అందరి ప్రశంసను పొందినవని అన్నారు. ఒక్క రేఖలో భావాన్ని వ్యక్తీకరించగల సమర్థత ఆయనకు వున్నదని చెప్పారు

ప్రసిద్ధ కవి శ్రీ దాశరథి ప్రసంగిస్తూ కవిత్వం, సంగీతం, చిత్రలేఖనాలలో చిత్రలేఖనం సార్వజనీనమైనదని చెప్పాడు. శ్రీ బాపూ ఆంధ్రులకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకురాగలరని చెప్పారు.

శ్రీ బుచ్చిబాబు మాట్లాడుతూ చిత్రలేఖనంలోని వివిధ రీతులను వివరించారు.

శ్రీ పిళ్ళా సుబ్బారావు కార్యదర్శి నివేదిక సమర్పించారు.

శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య ఉపన్యసిస్తూ ఆనందాన్ని చేకూర్చడమే కళా పరమావధి అని, శ్రీ బాపూ చిత్రాలు ఈ ప్రమాణంలో విజయాన్ని సాధించినవని ప్రశంసించారు.

చీరాల నూలుమిల్లు

ఫిబ్రవరి 13 న ముఖ్యమంత్రిచే ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, జనవరి 27 — చీరాల సహకార నూలుమిల్లుకు ఫిబ్రవరి 13 వ తేదీన ముఖ్యమంత్రి డాక్టర్ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ సందర్భంలో జరిగే సభకు పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీ నరసయ్య అధ్యక్షత వహిస్తారు. మిల్లు అధ్యక్షులు శ్రీ ప్రగడ కోటయ్య ఇందుకవసరమయ్యే అన్ని ఏర్పాట్లు చురుకుగా చేయిస్తున్నారు.

ఈ మిల్లుకు 1959 అక్టోబరు 13వ తేదీన ప్రధాని నెహ్రూ శంకుస్థాపన చేశారు.

నెల్లూరు జిల్లా రెడ్‌క్రాస్ సంఘం సమావేశం

నెల్లూరు, జనవరి 27—నెల్లూరు జిల్లా రెడ్‌క్రాస్ సంఘం సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది శ్రీమతి ఆర్. దమయంతీదేవి, శ్రీయుతులు సంపత్, జి. వి. సుబ్బారెడ్డి, గడ్డం వెంకటసుబ్బారెడ్డి, మహమ్మద్ బషీరుద్దీన్ అహమ్మద్, మహమ్మద్ హైదర్ బుద్దున్, వి. వెంకటప్పయ్య, హెచ్. సుబ్బరామరెడ్డిగారలను ప్రథమ చికిత్సలో శిక్షణకు పంపడానికి తీర్మానించారు. డాక్టర్ కె. అరుంధతి అధ్యక్షత వహించారు.

నైవేద్యులకు బహూకరుకులు సేకరించడానికి శ్రీయుతులు జి. వి. సుబ్బారెడ్డి వి. ఆనంద రామయ్య, డాక్టర్ ఎం. వి. కృష్ణారెడ్డి, డాక్టర్ కె. అరుంధతి, శ్రీమతి ఆర్. దమయంతీదేవిగారలతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు.

అక్కడి కక్కడ 315 రూపాయలు సేకరించారు.

రక్తదాత శ్రీ ఎన్. వి. నరసింహారావు మృతికి సమావేశంలో విచారం వెలిబుచ్చారు.

దేశాభ్యుదయానికి పరిశ్రమల స్థాపన

మహబూబ్ నగర్ సభలో రెవిన్యూమంత్రి ఉద్బోధ

మహబూబ్ నగర్, జనవరి 27—అధికోత్పత్తి ద్వారాను, పరిశ్రమలను స్థాపించి దేశాభ్యుదయానికి కృషి చేయవలసిందని రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఇటీవల ఇక్కడ పురపాలక సంఘం ఏర్పాటుచేసిన సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

మునిసిపల్ చైర్మన్ శ్రీ సత్తూరు రంగయ్య మండల కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ యస్. చంద్రయ్య మంత్రిని పుష్పమాలాంకృతుని చేశారు.

మంత్రికి చేసిన ఒక పూలబండను వేలంవేయగా శ్రీ మదన్‌లాల్ ఆరువందల రూపాయలకు పాడారు.

జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ యస్. రంగయ్యకూడా ప్రసంగించారు. సభకు జిల్లా కలెక్టర్ శ్రీ జి. డి. బ్యురేసి, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. సిద్దిలింగప్పకూడా హాజరయ్యారు.

శ్రీ బాపు కృతజ్ఞత తెలిపారు.

శ్రీ కాట్రగడ్డ నరసయ్య అభివందనాలతో సభ ముగిసింది.

ఈ ప్రదర్శనం నాలుగు రోజులపాటు వుంటుంది. సభకు పెక్కుమంది కళాకారులు, రచయితలు, పురప్రముఖులు హాజరైనారు.

ఢిల్లీలో ఆకాశవాణిచే కవి సమ్మేళనం ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 27 — ఆకాశవాణి వారు ఇక్కడ మొన్న సాయంత్రం జాతీయ కవి సమ్మేళనను ఏర్పాటు చేశారు.

ఇది ఎనిమిదవ కవి సమ్మేళనం.

ప్రసిద్ధ తెలుగు కవి శ్రీ విశ్వనాథ సత్యనారాయణ దీనికి అధ్యక్షత వహించారు.

మహాకవి భారతి (సంస్కృతం), హేమ్‌బాడువా (అస్సామీ), నిత్యానంద మహాపాత్రో (ఒరియా), అన్వార్‌సబ్రీ (ఉర్దూ) జి. ఎస్. శివరుద్రప్ప (కన్నడ), దీనానాథ్ దీమ్ (కాశ్మీర్), భానుశంకరవ్యాస్ (గుజరాత్), కొత్త మంగళంనుబ్బు (తమిళం) శ్రీమతి అమృతప్రియతమ్ (పంజాబీ), శ్రీమతి కవితాసిన్హా (బెంగాలీ), వసంత్ బాపట్ (మరాఠీ), రామ్‌ధారిసిన్హా ప్రభృతులు దీనిలో పాల్గొన్నారు.

పాక్ విదేశాంగ మంత్రిత్వ శాఖ

తాత్కాలికంగా శ్రీ భుట్టోకు అప్పగింత

కరాచీ, జనవరి 27— పాకిస్తాన్ పరిశ్రమల మంత్రి శ్రీ భుట్టో తాత్కాలికంగా విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖను తీసుకున్నారు.

శ్రీ మహమ్మద్ అలీ మరణించిన కారణంగా ఈ ఏర్పాటు అవసరమైనది.

విదేశాంగ వ్యవహారాల మంత్రి పదవిని శాశ్వతంగా ఎవరికి యివ్వాలన్న విషయంలో మరికొన్ని రోజుల తర్వాత నిర్ణయం జరుగగలదని తెలుస్తున్నది.

రష్యాతో ఇండియా వాణిజ్యం ఒప్పందం

మాస్కోలో తాను జరిపిన చర్చలు సంతృప్తికరమని శ్రీ ఆర్. కె. నెహ్రూ ప్రకటన

మాస్కో, జనవరి 27—

ఇండియా-రష్యాల మ